# లోకల్ గైడ్

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

LGTV

తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,193 | పేజీలు -12 సోమవారం -11 - మే - 2026 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094


## "ఖజానా ఖాళీ" అని అప్పుడే సాకులు చెప్పొద్దు...

# విజయ్‌కు స్టాలిన్ చురకలు!




తమిళనాడు నూతన సీఎం విజయ్‌కు మాజీ సీఎం స్టాలిన్ అభినందనలు

రూ.10 లక్షల కోట్ల అప్పు ఆరోపణలను ఖండించిన స్టాలిన్

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసే విజయ్ హామీలు ఇచ్చారని విమర్శ

## బెంగాల్‌లో తృణమూల్ 'మెల్ట్‌డౌన్'..

## మమత, అభిషేక్‌లపై సొంత పార్టీ నేతల తిరుగుబాటు!




కోల్‌కతా,: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన పరాజయం తృణమూల్ కాంగ్రెస్ (ుటీజ)లో అగ్గి రాజేసింది. పదేళ్లు తిరుగులేని అధికారంలో ఉన్న పార్టీ, ఓటమి చవిచూడగానే అంతర్గత కుమ్ములాటలు బహిర్గతమయ్యాయి. ముఖ్యమంత్రి పీఠాన్ని కోల్పోయిన మమతా బెనర్జీతో పాటు, పార్టీ సెకండ్-ఇన్-కమాండ్ అభిషేక్ బెనర్జీ లక్ష్యంగా సీనియర్ నేతలు, ప్రతినిధులు విమర్శలు గుప్పిస్తున్నారు.

## విజయ్ ప్రభుత్వం ఎన్నాళ్లు ఉంటుందో చెప్పేసిన మంత్రి కీర్తన




చెన్నై: తమిళనాడు అతి పిన్న వయస్కురాలైన ఎమ్మెల్యేగా నిలిచిన టీవీకే నాయకురాలు ఎస్.కీర్తన (29) ఆదివారం కొత్త ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ క్యాబినెట్‌లో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన తొమ్మిది మంది మంత్రుల్లో ఆమె ఒకరిగా నిలిచారు. ?కీర్తన తెలుగు యువతి. 1996లో విరుదునగర్‌లో జన్మించారు. విజయ్ క్యాబినెట్‌లో ఏకైక మహిళా మంత్రి ఆమె. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కీర్తన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..

# ప్రధాని మోదీకి టీపీసీసీ చీఫ్ బహిరంగ లేఖ

హైదరాబాద్, : ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని బహిరంగ లేఖలో 10 అంశాలను ప్రస్తావించారు. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణకు ఆమోదం, మూసీ పునరుజ్జీవనానికి అనుమతులు, రీజినల్ రింగ్ రోడ్ దక్షిణ భాగం నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని లేఖలో పేర్కొన్నారు. లేఖకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే...

1. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ

హైదరాబాద్ నగరం వేగంగా విస్తరిస్తోంది. ట్రాఫిక్ ఒత్తిడి, ప్రజా రవాణా అవసరాలు పెరుగుతున్నాయి. అందుకే తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో విస్తరణను అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టుగా ఎంచుకుంది. ఇప్పటికే మెట్రో ఫేజ్--1ను రాష్ట్ర ప్రభుత్వం ఎల్? అండ్? నుంచి 100 శాతం వాటా కొనుగోలు చేసింది. విస్తరణకు




అడ్డంకులు తొలగిపోవటంతో ఫేజ్--2 విస్తరణకు కేంద్రం తక్షణం ఆమోదం ఇవ్వాలని రాష్ట్రం కోరుతోంది. మొత్తం 122.9 కి.మీ. విస్తరణకు సుమారు రూ.38,595 కోట్ల ప్రాజెక్టుకు జాయింట్ వెంచర్‌లో చేపట్టేందుకు కేంద్రం వెంటనే ఆమోదం తెలపాలి.

# మోదీ పెద్ద మనసు కలవారని వాళ్లు చెబుతుంటారు...

# ఆ పెద్ద మనసుతో సహకరించండి: మోదీకి రేవంత్ విజ్ఞప్తి

- తెలంగాణ అభివృద్ధికి ప్రధాని మోదీ సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి వినతి
- గుజరాత్ మోడల్ నిర్మాణంలో మన్మోహన్ సింగ్ సహకరించినట్టే తనకు మద్దతివ్వాలని విజ్ఞప్తి
- 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతామని హామీ
- రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రాజెక్టులపై ప్రత్యేకంగా సమీక్షించాలని మనవి




హైదరాబాద్: తెలంగాణ అభివృద్ధికి, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా హెచ్ఐసీసీలో జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి హిందీలో ప్రసంగించి అందరి దృష్టిని ఆకర్షించారు. దేశాభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేస్తామని స్పష్టం చేస్తూనే, తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలను ప్రధాని ముందుంచారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడూ మోదీ చాలా పెద్ద మనసున్న వారని చెబుతుంటారు, ఆ పెద్ద మనసుతో తెలంగాణ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని మోదీని రేవంత్ కోరారు. దేశ ప్రగతికి సంబంధించిన విషయాల్లో రాజకీయాలు చేయబోమని, వికసిత్ భారత్ నిర్మాణంలో తెలంగాణను భాగస్వామిని చేస్తామని ఆయన ప్రధానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం కేవలం కేంద్ర ప్రభుత్వానిది కాదని, ఇది తెలంగాణ అభివృద్ధి ఉత్సవమని రేవంత్ రెడ్డి అన్నారు. "ప్రధాని మోదీ వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని ప్రకటించిన రోజే, దానికి అనుగుణంగా మేం 'తెలంగాణ రైజింగ్ 2047' పాలసీ డాక్యుమెంట్‌ను విడుదల చేశాం. దేశాన్ని 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్న మీ కలను సాకారం చేయడంలో తెలంగాణ 10% వాటాను అందిస్తుంది.

## తమిళనాడులో మిత్రుడికి కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచింది: ప్రధాని మోదీ

దశాబ్దాల పాటు మిత్రపక్షంగా ఉన్న డీఎంకేను వదిలేసిందని వ్యాఖ్య

డీఎంకేతో పొత్తు వల్ల కాంగ్రెస్ ఎన్నోసార్లు సంక్షోభాల నుంచి బయటపడిందని వ్యాఖ్య

రాజకీయ ఉనికి కోసం కాంగ్రెస్ ఎంతటి నీచ రాజకీయానికైనా దిగజారుతుందని ఆగ్రహం




## "రాజకీయాలు మాట్లాడబోనని రేవంత్ అన్నారు.. నేను కూడా.."




## రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ప్రవేశాలు ఈ ఏడాది యథావిధిగా చేపట్టాలి




హైదరాబాద్: రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ప్రవేశాలు ఈ ఏడాది యథావిధిగా చేపట్టాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. అడ్మిషన్లకు సమయం తక్కువగా ఉండడం, ఇంటర్మీడియట్‌ను పాఠశాల విద్యలో విలీనం చేసే ప్రక్రియకు పలు సాంకేతిక సమస్యలు అడ్డుగా ఉండడంతో విద్యార్థుల ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా వెంటనే ప్రవేశాల ప్రక్రియను చేపట్టాలని సూచించారు. ఇంటర్మీడియట్ ను రద్దు చేసి సీబీఎస్ఈ తరహాలో 11, 12 తరగతులు నిర్వహించాలని, ఫలితంగా డ్రాపౌట్స్ సంఖ్య గణనీయంగా తగ్గుతుందని తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. సీబీఎస్ఈతో పాటు మెజారిటీ రాష్ట్రాలు 11, 12 తరగతుల విధానాన్ని అనుసరిస్తున్నాయి.

## గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ఏపీకి జాతీయ గుర్తింపు.. పవన్ కల్యాణ్ ప్రశంసలు




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జాతీయ స్థాయిలో మరో కీలక గుర్తింపు

ఈ విజయంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు

# సీఎం చంద్రబాబు ఇంటికి ప్రధాని మోదీ..

# పలు కీలక అంశాలపై చర్చ

హైదరాబాదులో మోదీ పర్యటన

జూబ్లీహిల్స్ లో చంద్రబాబు నివాసానికి వెళ్లిన మోదీ

ప్రధానికి సాదర స్వాగతం పలికిన చంద్రబాబు, లోకేష్



హైదరాబాద్,: ప్రధానమంత్రి నరేంద్రమోదీ హైదరాబాద్‌లో పర్యటిస్తున్నారు. తన పర్యటనలో భాగంగా జూబ్లీహిల్స్‌లోని ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు నివాసానికి మోదీ వెళ్లారు. ప్రధాని స్వయంగా తమ ఇంటికి రావడాన్ని చంద్రబాబు కుటుంబం ప్రత్యేక సందర్భంగా భావిస్తోంది. ఈ సందర్భంగా ప్రధానికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రధాని రాకను గురించి చంద్రబాబు ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. మోదీ పర్యటన రాజకీయంగా, వ్యక్తిగతంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటికే అనేక సందర్భాల్లో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ప్రధాని మోదీతో సమావేశమైనప్పటికీ.. ఇరువురూ దీనిని ఓ గొప్ప సందర్భంగా చూస్తున్నట్లు పార్టీవర్గాలు చెబుతున్నాయి. ప్రధాని రాకను పురస్కరించుకుని ఇంటి వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ప్రధాని మోదీకి స్వాగతం పలకడం నుంచి ఆతిథ్యం వరకు అన్ని విషయాలను మంత్రి లోకేశ్ స్వయంగా దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ప్రధానికి అందించే విందులో తెలుగు సంప్రదాయం ప్రతిబింబించేలా ప్రత్యేక వంటకాలను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాల ఆతిథ్య సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా మెనూ ఎంపిక చేసినట్లు పార్టీవర్గాలు చెబుతున్నాయి. ప్రధానికి అందించే విందులో ఏపీ, తెలంగాణ ప్రాంతీయ రుచులకు ప్రాధాన్యం ఇచ్చినట్లు సమాచారం. రాజకీయాలకు అతీతంగా ప్రధాని మోదీకి నారా లోకేశ్‌తో ప్రత్యేక అనుబంధం ఉందనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. గతంలో ఢిల్లీలో లోకేశ్‌ను స్వయంగా తన నివాసానికి ఆహ్వానించి ప్రధాని మోదీ సుమారు రెండున్నర గంటల పాటు సమావేశమైన విషయం అప్పట్లో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఏపీ అభివృద్ధి, కేంద్ర-రాష్ట్ర సంబంధాలు, పెట్టుబడులు, అభివృద్ధి ప్రాజెక్టులపై కూడా చర్చ జరిగే అవకాశముంది. ప్రధాని మోదీ రాకపై సీఎం చంద్రబాబు చేసిన ట్వీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు ఈ సమావేశాన్ని చరిత్రాత్మకంగా అభివర్ణిస్తున్నారు. ప్రధాని మోదీకి తెలుగు సంప్రదాయ ఆతిథ్యం ఇవ్వడానికి నారా కుటుంబం చేస్తున్న ఏర్పాట్లు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారాయి.

## నాడు పీకలు కోసి.. నేడు నీతులు మాట్లాడటమా?

## వైసీపీ నేతలపై కొల్లు రవీంద్ర ఫైర్




★ వైసీపీ నేతలపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర విమర్శలు

★ నాడు అరాచకాలు చేసి నేడు నీతులు చెబుతున్నారని ఎద్దేవా

అమరావతి: వైసీపీ నేతలు నాడు ప్రజల పీకలు కోసి, అరాచకాలకు పాల్పడి.. నేడు నీతులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వారి ఉత్తర కుమార ప్రగల్భాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఆదివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను, ప్రస్తుత కూటమి ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు.

వైద్య రంగంలో వాస్తవాలు ఇవి

ఓ స్వయం ప్రకటిత మేధావి రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు తామే కట్టామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆర్ అని, ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు 22 మెడికల్ కాలేజీలు నిర్మించారని గుర్తు చేశారు. ప్రతిష్టాత్మక ఎయిమ్స్‌ను ఏపీకి తీసుకొచ్చింది చంద్రబాబే అయితే, దానికి ఐదేళ్ల పాటు కనీసం తాగునీరు కూడా ఇవ్వని నీచ చరిత్ర జగన్ రెడ్డిదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎయిమ్స్‌కు కృష్ణా జలాలను అందించిన ఘనత

## మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత: వంగలపూడి అనిత




ప్రతి ఒక్కరూ కూడా మహిళలను గౌరవించాలి

వాసవి మహిళా మండలి నడుపుతున్న తీరు తనకు చాలా స్ఫూర్తిని ఇచ్చింది

కృష్ణా జిల్లా, : మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. తల్లుల త్యాగాలను మరవొద్దని పేర్కొన్నారు. అందరికీ మాతృదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం కృష్ణా జిల్లా పెనమలూరు మండలం గోశాల వృద్ధ మహిళల ఆశ్రమంలో మదర్స్ డే వేడుకల్లో అనిత, ఎమ్మెల్యే బోడేప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడారు. ఆ ఆశ్రమంలో ఎంతమందోకి ఆశ్రయం కల్పిస్తున్నారని చెప్పుకొచ్చారు. చాలామంది మాతృమూర్తులు వారి పిల్లలకు దూరంగా ఉన్నారని తెలిపారు. వాళ్లకు ఒక చిన్న ఆనందాన్ని ఇవ్వాలని,

## సమగ్ర గణాంకాల కోసం జనగణనలో
## ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: కలెక్టర్ కె. హైమావతి






సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మే 10:ఆదివారం ఉదయం సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం నుంచి మాడ్రన్ బస్టాండ్ వరకు నిర్వహించిన మొదటి దశ జనగణన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమగ్ర, ఖచ్చితమైన గణాంకాల రూపకల్పనలో జనగణన కీలక పాత్ర పోషిస్తుందని, దేశవ్యాప్తంగా చేపట్టనున్న జనగణన ప్రక్రియలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కోవిడ్ కారణంగా 2021లో జరగాల్సిన జనగణన వాయిదా పడిందని, స్వాతంత్ర్యం తర్వాత ఇది దేశంలో నిర్వహిస్తున్న 16వ జనగణన అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అనంతరం జరుగుతున్న తొలి జనగణన ఇదేనని పేర్కొన్నారు. ఈసారి తొలిసారిగా డిజిటల్ విధానంలో జనగణన నిర్వహిస్తున్నట్లు వెల్...

# అమ్మ ప్రేమకు సాటి లేదు..
# మాతృమూర్తుల త్యాగాలు చిరస్మరణీయం

-బిడ్డల భవిష్యత్తే అమ్మల కల..వారి ఆనందమే తల్లుల నిజమైన సంతోషం

-మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు, యూత్ ఐకాన్ మిర్యాల ప్రీతం







శేరిలింగంపల్లి, మే 10 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అమ్మ..ఒక పదం కాదు, ఒక ప్రపంచం. మన జీవితంలో తొలి గురువు, తొలి స్నేహితురాలు, తొలి దేవత కూడా అమ్మే. ఆమె ప్రేమలో స్వార్థం ఉండదు, ఆమె చూపులో మమకారం తప్ప మరొకటి ఉండదు. బిడ్డల సంతోషం కోసం తన సుఖాలను త్యాగం చేస్తూ, వారి భవిష్యత్తు బాగుండాలని ప్రతి క్షణం ఆరాటపడేది తల్లే. అమ్మ ప్రేమే మన మొదటి ఆశ్రయం కాగా, ఆమె ఆశీర్వాదమే మన జీవితానికి నిజమైన బలం. దేవుడు ప్రతి చోట ఉండలేక తన ప్రతినిధిగా తల్లిని ఈ భూమిపై పంపాడని పెద్దలు చెప్పిన మాట అక్షరాలా నిజం. బిడ్డల ఎదుగుదల కోసం ఎన్నో కష్టాలు భరిస్తూ, వ...

# అమ్మ ప్రేమకు సాటి లేదు.
# .మాతృమూర్తుల త్యాగాలు చిరస్మరణీయం

-బిడ్డల భవిష్యత్తే అమ్మల కల..వారి ఆనందమే తల్లుల నిజమైన సంతోషం

-మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మాజీ చైర్మన్ తుమ్మల పాడురంగా రెడ్డి





సైబరాబాద్, మే 10 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): అమ్మ..ఒక పదం కాదు, ఒక ప్రపంచం. మన జీవితంలో తొలి గురువు, తొలి స్నేహితురాలు, తొలి దేవత కూడా అమ్మే. ఆమె ప్రేమలో స్వార్థం ఉండదు, ఆమె చూపులో మమకారం తప్ప మరొకటి ఉండదు. బిడ్డల సంతోషం కోసం తన సుఖాలను త్యాగం చేస్తూ, వారి భవిష్యత్తు బాగుండాలని ప్రతి క్షణం ఆరాటపడేది తల్లే. అమ్మ ప్రేమే మన మొదటి ఆశ్రయం కాగా, ఆమె ఆశీర్వాదమే మన జీవితానికి నిజమైన బలం. దేవుడు ప్రతి చోట ఉండలేక తన ప్రతినిధిగా తల్లిని ఈ భూమిపై పంపాడని పెద్దలు చెప్పిన మాట అక్షరాలా నిజం. బిడ్డల ఎదుగుదల కోసం ఎన్నో కష్టాలు భరిస్తూ, వారి విజయాల్లోనే తమ ఆనందాన్ని చూసుకునే తల్లుల సేవలు ఎప్పటికీ మరువలేనివి. మాతృదినోత్సవాన్ని పురస్కరించుకుని అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తల్లులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సమాజ నిర్మాణంలో తల్లుల పాత్ర అత్యంత కీలకమని, మంచి విలువలు కలిగిన తరాలను తీర్చిదిద్దేది అమ్మ ప్రేమ, సంస్కారాలేనని ఆయన పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తూ, ఎలాంటి పరిస్థితులలోనైనా బిడ్డల కోసం అహర్నిశలు శ్రమించే తల్లులు నిజమైన మహానుభావులని అన్నారు. తల్లుల త్యాగాలు, ప్రేమ, ఆప్యాయతలకు ప్రతిఫలం ఇవ్వడం సాధ్యం కాదని, వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అంతులేని మమకారాన్ని పంచే ప్రతి తల్లికి, కుటుంబ బంధాలను ప్రేమతో కాపాడే ప్రతి మాతృమూర్తికి మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, తల్లుల ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## బీసీల హక్కుల సాధనకు కులగణన అవసరం..మిరియాల ప్రీతమ్
## -హనుమంతరావు నిరాహార దీక్షకు కాంగ్రెస్ నాయకుల సంఘీభావం





శేరిలింగంపల్లి, మే 10 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): హైదరాబాద్‌లో బీసీ హక్కుల పరిరక్షణ కోసం బీసీ ఉద్యమ నాయకుడు హనుమంతరావు చేపట్టిన నిరాహార దీక్షకు యువ నాయకుడు మిరియాల ప్రీతమ్ మద్దతు తెలిపారు. దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జనాభా లెక్కలలో కులగణన చేపట్టి, ఓబీసీ కులాలకు రాజకీయ, విద్యా, ఉద్యోగ అవకాశాలలో తగిన ప్రాధాన్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతమ్ మాట్లాడుతూ..బీసీ వర్గాలకు సముచిత న్యాయం జరగాలంటే కులగణన అత్యంత అవసరమని పేర్కొన్నారు. సమాజంలో బీసీలకు తగిన గుర్తింపు, హక్కులు, అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. హనుమంతరావు చేపట్టిన ఈ నిరాహార దీక్ష బీసీల ఆత్మగౌరవ పోరాటానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మిరియాల రాఘవరావు, త్రిలోచన్, చందానగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు, పలువురు బీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొని హనుమంతరావు దీక్షకు సంఘీభావం తెలిపారు. బీసీ హక్కుల సాధన కోసం జరుగుతున్న ప్రతి ఉద్యమానికి తాము అండగా ఉంటామని నాయకులు స్పష్టం చేశారు.

## కమ్మ కార్పొరేషన్ చైర్మన్
## బండి రమేష్‌కు కాంగ్రెస్ నేతల అభినందనలు

-సమాజ అభివృద్ధికి కట్టుబడి పనిచేయాలని ఆకాంక్ష






శేరిలింగంపల్లి, మే 10 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బండి రమేష్ ని కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీబీఎస్ చైర్మన్ మిర్యాల రాఘవరావు, శ్రీరామ్ మూర్తి, దాసరి రంగారావు, లక్ష్మణ్, తూము పటేల్, తిలోచన్, చరణ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిరియాల రాఘవరావు, నాయకులు మాట్లాడుతూ.. బండి రమేష్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ ద్వారా సమాజ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా అమలు కావాలని ఆకాంక్షించారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా కార్పొరేషన్ సేవలు విస్తరించాలని, ఆయనకు తమ పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.

# రైతు గర్జన ఇల్లందు
# మహాసభలను జయప్రదం చేయండి

కొత్త కావడిగుండ్లలో వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

అశ్వారావుపేట, లోకల్ గైడ్ : భద్రాద్రి మన్యం గడ్డ, పోరాటాల నిలయం ఇల్లందు పట్టణంలో ఈ నెల 11, 12, 13 తేదీలలో జరగనున్న అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జాతీయ మహాసభలను అధిక సంఖ్యలో ప్రజలు హాజరై జయప్రదం చేయాలని ఏఐయుకేఎస్ నాయకులు కోరారు. శనివారం కొత్త కావడిగుండ్ల గ్రామంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ అనుబంధ సంఘమైన ఏఐయుకేఎస్ ఆధ్వర్యంలో మహాసభల గోడ పోస్టర్లను నాయకులు ఘనంగా ఆవిష్కరించారు. ?రైతు సమస్యలపై సమరభేరి?దేశవ్యాప్తంగా అన్నదాతలు ఎదుర్కొంటున్న సంక్షోభాలు, గిట్టుబాటు ధర, వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులపై చర్చించి, భవిష్యత్ కార్యాచరణను రూపొందించడమే లక్ష్యంగా ఈ మూడు రోజుల సభలు జరగనున్నాయి. ఈ సందర్భంగా వార్డు మెంబర్ వాసం పోతురాజు, పార్టీ గ్రామ కార్యదర్శి కంగాల వెంకటేష్ మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో రైతాంగం ఎదుర్కొంటున్న సవాళ్లకు ఇల్లందు మహాసభలు ఒక దిక్సూచిలా నిలుస్తాయి. పాలకుల రైతు వ్యతిరేక విధానాలపై గళమెత్తడానికి, మన హక్కులను కాపాడుకోవడానికి ప్రతి రైతు ఈ మహాసభల్లో భాగస్వాములు కావాలని, మహాసభల ప్రాముఖ్యతను వివరిస్తూ నాయకులు గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన, రైతు సంఘాల నాయకులు సోడెం పాల్ రాజు, కంగాల చిన్న, వంగరావు, కొవ్వాసి రాజశేఖర్, సోడెం ముత్యాలు, కొవ్వాసి పొట్టి, తొండ రాముడు, జెడ్డి రాయుడు, జెడ్డి రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.?రైతు శ్రేయస్సు కోరే ప్రతి ఒక్కరూ, గ్రామాల్లోని సాగుదారులు ఈ మహాసభలకు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

# కోయ రంగాపురంలో
# అరుణోదయ సాంస్కృతిక శిక్షణ శిబిరం

ప్రజా చైతన్యంలో కళాకారుల పాత్ర కీలకం

.....సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నేత ప్రభాకర్

అశ్వారావుపేట, లోకల్ గైడ్ :సమాజంలో మార్పు కోసం, ప్రజా సమస్యలపై పోరాటాలను ఉధృతం చేసేందుకు కళలు శక్తివంతమైన ఆయుధాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం కోయ రంగాపురం గ్రామంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణ శిబిరాన్ని శనివారం ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ, మే 11, 12, 13 తేదీల్లో ఇల్లందు పట్టణంలో జరగనున్న అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో భాగంగా దేశం నలుమూలల నుండి వచ్చే రైతులకు, సామాన్య ప్రజలకు తమ ప్రదర్శనల ద్వారా చైతన్యాన్ని కల్పించేందుకు ఈ ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. విప్లవ గీతాలు, నృత్యాలు మరియు నాటకాలు ప్రజల గుండెల్లో స్ఫూర్తిని రగిలిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ రాష్ట్ర నాయకులు గడ్డం ముత్యాలరావు, కారం భాస్కర్, వాసం బుచ్చిరాజు, రవ్వ వెంకటేష్‌లతో పాటు స్థానిక కళాకారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. రెండు రోజుల పాటు సాగే ఈ క్యాంపులో విప్లవ పోరాట పటిమను చాటేలా నృత్యాలు, పాటలపై కళాకారులకు తర్ఫీదు ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో మండల కళాకారులు కారం ఎర్రయ్య, తులసి, కంగాల చిన్న వంగరావు, సోడెం గంగరాజు, గౌస్, గీత, మధురి, అరుణ, సందీప్, సిరి, చేరిష్మ, అనుశ్రీ, కవిత, కుమారి, అంజి తదితరులు పాల్గొన్నారు. అలాగే పార్టీ నాయకులు కంగాల కల్లయ్య, బాడిశ లక్ష్మణరావు, గొంది లక్ష్మణరావు, కంగాల భూలక్ష్మి, వెంకటేష్, ముత్యాలు, శంకర్, సురేష్, పిట్ట వెంకయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం
## పూర్తిగా విఫలం: మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మే 10: రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ఆరోపించారు.ఆదివారం ఇల్లంతకుంట మండల కేంద్రంతో పాటు ముస్కాన్‌పేట, గాలిపెల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ, ప్రభుత్వం సరైన సమయంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం, తూకాలు వేయడంలో జాప్యం, లారీలు అందుబాటులో లేకపోవడం వల్ల రైతులు ప్రైవేట్ వ్యాపారులకు ధాన్యం విక్రయించి నష్టపోతున్నారని అన్నారు.మార్చి చివరి వారంలోనే వరి కోతలు ప్రారంభమవుతాయని తెలిసినా అధికారులు ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. పండించిన పంట కొనుగోలు చేసే పరిస్థితి లేక రైతులు ధాన్యం కుప్పల వద్దనే ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కరోనా సమయంలో కూడా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసిందని గుర్తుచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం దళారులపాలు కావాలని చూస్తోందని ఆరోపించారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతుల పంటను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.రైస్ మిల్లర్లు వడ్లు తీసుకోవడం లేదని, కొనుగోలు కేంద్రాల్లో తరుగు పేరుతో రైతులను నష్టపరుస్తున్నారని తెలిపారు. బీ-గ్రేడ్ పేరుతో ఎకరాకు రూ.700 వరకు నష్టం జరుగుతోందని అన్నారు. బస్తాకు కిలో తరుగు, మిల్లుల్లో కటింగ్స్ విధిస్తూ రైతులను రెండు విధాలుగా దోచుకుంటున్నారని విమర్శించారు.సన్న వడ్లకు బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు యాసంగి పంటకు బోనస్ లేదని ప్రభుత్వం వెనక్కి తగ్గిందని ఆరోపించారు. రైతులు పంట అమ్ముకోవడానికి తేమ పరీక్ష, సంచులు, కాంటా, లారీలు, మిల్లుల్లో అన్‌లోడింగ్ వంటి ప్రతి దశలో వారం రోజుల చొప్పున ఆలస్యం అవుతోందని అన్నారు.వ్యవసాయంపై ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని విడనాడాలని, యూరియాపై ఉన్న ఆంక్షలను తొలగించి రైతులకు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. వడ్లతో పాటు సన్‌ఫ్లవర్, జొన్నలు, మక్కలు, శనగలను కూడా యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర కల్పించాలని కోరారు. లేదంటే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన కొనుగోలు కేంద్రాల వద్ద ధర్నాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి, ఇల్లంతకుంట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళితుల ఆత్మీయ బంధువు సీఎం రేవంత్ రెడ్డి.
# డిసిసి ప్రెసిడెంట్ పున్న కైలాష్ నేత.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మే 10. (లోకల్ గైడ్)దళితుల ఆత్మీయ బంధువు సీఎం రేవంత్ రెడ్డి అని డిసిసి అధ్యక్షులు పున్న కైలాస నేత వెల్లడించారు.ఆదివారం నల్గొండ పట్టణంలోని యాదవ సంఘ భవనంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణకై సమీక్ష సమావేశం నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లా ఎస్ .సి.సెల్ సంస్థాగత నిర్మాణ ఇంచార్జీ మందుల సూర్యకిరణ్ హాజరైనారు.ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో 5 పదవులు దళితులకు దక్కాయని, ఎస్. సి. వర్గీకరణతో అణగారిన వర్గాలకు న్యాయం చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి దక్కిందని అన్నారు.దళితుల ఆత్మీయ బంధువుగా సీఎం రేవంత్ రెడ్డి చరిత్రలో నిలుస్తారని కొనియాడారు.దళితులను వంచించిన కేసీఆర్ ను బిఆర్ఎస్ ను ప్రజలు నమ్మబోరని 2029లో తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మందుల సూర్య కుమార్ మాట్లాడుతూ సంస్థాగతంగా దళిత విభాగం బలంగా ఉందని కాంగ్రెస్ కు అండగా నిలిచేది దళితులేనని అన్నారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ తో సాధ్యమని అన్నారు.త్వరలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా మండల గ్రామ స్థాయిలో నూతన కమిటీలు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆశవాహుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్. సి. సెల్ జిల్లా అధ్యక్షులు బోడ స్వామి, బీసీ సేల్ చైర్మన్ జిల్లా పల్లి పరమేష్,కుర్పటి గణేష్,పేరిక అంజయ్య, పుల్లెంల సందీప్, చింతపల్లి బాలకృష్ణ,సంజయ్,వినోద్, చిరుమర్తి ఉపేందర్, పెరిక హరిప్రసాద్, పగిళ్ల రాజు, చర్లపల్లి గౌతమ్,శ్రీను తదితరులు పాల్గొన్నారు .

## ప్రధాని సభకు భారీగా తరలిన బిజెపి శ్రేణులు




నారాయణపేట మే 10(లోకల్ గైడ్)సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో ఆదివారం జరిగిన ప్రధాని నరేంద్ర మోడీ సభకు నారాయణపేట నుంచి బిజెపి నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.సభకు వెళ్లిన వారిలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్,కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది నందు నామాజీ,మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్, వైస్ చైర్ పర్సన్ మంజుల జి ఆర్ రెడ్డి,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్, కౌన్సిలరులు ఉన్నారు.

## ఎత్తిపోతల పనులను పరిశీలించిన మంత్రి శ్రీహరి



నారాయణపేట మే 10:(లోకల్ గైడ్)మక్తల్ మండలం కాట్రేవు పల్లి గ్రామంలో జరుగుతున్న మక్తల్ - నారాయణపేట -కొడంగల్ ఎత్తిపోతల పనులను ఆదివారం రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పరిశీలించారు. అక్కడ జరుగుతున్న కెనాల్ పనులను పరిశీలించి అధికా రులకు తగు సూచనలు చేశారు.

## పండుగలను శాంతియు తంగా నిర్వహించుకోవాలి
# మాగనూరు ఎస్సై అశోక్ బాబు



నారాయణపేట మే 10:(లోకల్ గైడ్)రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా మాగనూరు పోలీస్ స్టేషన్‌లో మాగనూరు మండలానికి చెందిన హిందూ, ముస్లిం మత పెద్దలతో ఎస్సై అశోక్ బాబు ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. పండుగల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణ, పరస్పర సామరస్యం, అక్రమ కార్యకలాపాల నియంత్రణపై సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా ఎస్సై అశోక్ బాబు మాట్లాడుతూ పండుగలను ప్రతి ఒక్కరూ ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. మత సామరస్యాన్ని దెబ్బతీసే విధంగా ఎవరూ ప్రవర్తించరాదని, పరస్పర గౌరవ భావంతో వ్యవహరించాలని కోరారు.బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువుల అక్రమ రవాణా నివారించేందుకు ఉజ్జల్లి బోర్డర్ చెక్పోస్ట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చెక్పోస్ట్ వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ అక్రమ పశువుల రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచుతున్నామని చెప్పారు. అనుమానాస్పద వాహనాలు లేదా వ్యక్తుల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.సోషల్ మీడియాలో వచ్చే పుకార్లు, అసత్య ప్రచారాలను నమ్మవద్దని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పండుగల సందర్భంగా నిర్వహించే ఊరేగింపులు, ప్రార్థనలు, ఇతర కార్యక్రమాలు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని తెలిపారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరించి పండుగలను విజయవంతంగా నిర్వహించుకోవాలని కోరారు.ఈ సమావేశంలో పోలీసు సిబ్బంది, హిందూ మరియు ముస్లిం మత పెద్దలు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## కులాలకు, ప్రాంతాలకు
## అతీతంగా హిందువులు ఏకమవ్వాలి: వీరధర్మజ స్వామి



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి:భారతదేశంలో ప్రత్యేకంగా హిందూ సమ్మేళనాలు చేసుకోవాల్సిన పరిస్థితికి హిందువులు చేరుకోవడం బాధాకరమని వీరధర్మజ స్వామి ఆవేదన వ్యక్తం చేశారు. గోపినగర్ లోని బీసీ హాస్టల్ ప్రాంగణంలో హిందూ మహా సమ్మేళనం వైభవంగా జరిగింది. గోపినగర్, బాపూనగర్, నెహ్రూనగర్, ప్రశాంత్ నగర్, ఆదర్శ్ నగర్, డోయన్స్ కాలనీ, సుదర్శన్ నగర్, భాగ్యలక్ష్మి నగర్, ఆలిండ్ సొసైటీ లకు చెందిన దాదాపు 3,000 మంది హిందువులు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి దాతలుగా వ్యవహరించిన స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు కర్చర్ల ఎల్లేష్, మారబోయిన రవి యాదవ్, బిఆర్ఎస్ నాయకుడు పొట్ట నరేందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు చింతకింది రవీందర్ గౌడ్, ఆస్ట్రేలియాలో ఎంపీగా పోటీ చేసిన ప్రముఖ బిల్డర్ నిఖిల్ రెడ్డి, సాయి జ్యోతి కన్స్ట్రక్షన్స్ అధినేత రమణమూర్తి, ప్రచార రథం సమకూర్చిన దొంతి సత్యనారాయణ గౌడ్ లను హిందూ సమ్మేళనం కార్యచరణ కమిటీ ఘనంగా సత్కరించింది. అనంతరం ముఖ్యఅతిథి, సిద్దిపేట జిల్లా వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు విశ్వబ్రహ్మ శ్రీ వీరధర్మజ స్వామి వారు మాట్లాడుతూ కులాలకు, ప్రాంతాలకు అతీతంగా హిందువులు ఏకమవ్వాలని పిలుపునిచ్చారు. కుల ప్రాంత వర్గ వర్ణ రాజకీయాల కారణంగా హిందువుల్లో ఐక్యత దెబ్బతింటున్నదని అన్నారు. సమస్య తన వరకు వస్తే తప్ప హిందువుల్లో చైతన్యం రాని పరిస్థితిలు నెలకొన్నాయని అన్నారు. మనదేశంలో ఎన్నో పార్టీలు ఉన్నాయి, హిందువుల కోసం ప్రత్యేకంగా ఒక పార్టీ అంటూ లేదని, అన్ని పార్టీలు కూడా ప్రత్యేక వర్గాల కోసం మోర్చాలు నడిపిస్తున్నాయని చురకలంటించారు. లవ్ జిహాద్ నుండి మన హిందూ యువతులను రక్షించుకోవాల్సిన బాధ్యత కుటుంబ సభ్యులపైనే ఉందని సూచించారు. గోపినగర్ లోని గోవర్ధనగిరి పై శ్రీరాముని భవ్య మందిర నిర్మాణాన్ని చేపట్టాలని, తన వంతు బాధ్యతగా కోటి రూపాయల విరాళాలను సేకరిస్తానని బస్తీ వాసులకు వారు అభయమిచ్చారు. అనంతరం ముఖ్యవక్త, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధిపతి, టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ పూర్వ కార్యదర్శి ఆచార్య కసిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. హిందుత్వం ఉంటేనే దేశం నిలబడుతుందని అన్నారు. నిరాశ, నిస్పృహలకు లోను కాకుండా అఖండ భారత దిశగా అడుగులు వేయాలని, ఓపికతో పోరాడితే ఏదైనా సాధ్యమని అన్నారు. మహిళా వక్త సీనియర్ జర్నలిస్టు, సీత స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు దేవికా రెడ్డి మాట్లాడుతూ.. పసిప్రాయం నుంచే పిల్లలకు సద్బుద్ధులు నేర్పాలని, ఆడపిల్లలకు మన హిందూ సాంప్రదాయం ప్రకారం కట్టు బొట్టు ఉండేటట్టు చూడాలన్నారు. పుట్టినరోజు వేడుకల్లో కేక్ కటింగ్ సంప్రదాయాన్ని నిరోధించాలని సూచించారు. సమ్మేళనంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నాట్య కుసుమ డాన్స్ అకాడమీ గురువు లక్కాకుల సుమలత శిష్య బృందం కూచిపూడి నృత్యంతో.. కేఎల్ఎన్ స్వామి బృందం భగవద్గీత పఠనంతో.. శివ బృందం హనుమాన్ చాలీసా పారాయణంతో సభీకులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సమ్మేళనం కార్యాచరణ కమిటీ గౌరవాధ్యక్షులు గోపీనాథన్ పిళ్లై, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కాట నరసింహ గౌడ్, బెజగం కేశవులు, సలహాదారులు పూజల ప్రభాకర్, చింతకింది గోవర్ధన్ గౌడ్, రమణీయమ్మ, రాజేశ్వరమ్మ, ప్రతినిధులు రవీందర్ రెడ్డి, రంగా గౌడ్, పుట్ట వినయ్ కుమార్ గౌడ్, నాగేశ్వరరావు, లచ్చుమొల్ల పాండు గౌడ్, గోపాల్ యాదవ్, పవన్ గౌడ్, ప్రభాకర్, జగదీష్, అశోక్, సత్యనారాయణ, నరసింహ, రాజు, నిర్మల్ కుమార్, సుధాకర్, జయశంకర్, పంచాక్షరి, మధుకర్, సుమన్, అంబ చారి, అనిల్ వివిధ పార్టీల నాయకులు బస్తివాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణలో సి.ఎస్., డి.ఓ. లదే ముఖ్య పాత్ర... నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు...

సి.సి. కెమరా నీడలో పరీక్షలు

జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవికుమార్



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), మే 10 : 2025-26 విద్యా సంవత్సరం అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులదే ప్రముఖ పాత్ర అని, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఇంటర్ బోర్డు కఠిన చర్యలు తీసుకుంటుందని నిజామాబాదు జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవికుమార్ స్పష్టం చేశారు. ఆదివారం నిజామాబాద్ బాలుర( ఖిల్లా) జూనియర్ కళాశాలలో ఉదయం చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టడియన్ లు, అసిస్టెంట్ చీఫ్ సూపరింటెండెంట్ ల సమావేశము జరిగింది.జిల్లాలో 39 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని ఇంటర్ విద్యా అధికారి రవికుమార్ మాట్లాడుతూ అన్నారు. ఇంటర్ బోర్డు కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 13 నుండి 19 వరకు నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని అన్నారు. చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు పరీక్షల నిర్వహణ లో ఏ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇంటర్ బోర్డు కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. సి.ఎస్., డి.ఓ.లు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాల్లో వెంటనే సీ. సీ. కెమెరాలు పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రశ్న పత్రాల బండిలను సి.సి. కెమరా ల ముందే ఓపెన్ చేయాలని ఆదేశించారు. అందరూ సమయ పాలన చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులు వెంటనే సమకూర్చాలని ఆదేశించారు. సెల్ ఫోన్ లను ఎట్టి పరిస్థితిలో పరీక్ష కేంద్రంలో అనుమతించే ప్రసక్తే లేదని, సి.ఎస్., డి. ఓ. లు కూడా పరీక్ష జరుగుతున్న సమయంలో పోలీస్ కస్టడీలోనే ఉంచాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు ముందే ఇన్విజిలేటర్ ల సమావేశం నిర్వహించి తగిన నియమ నిబంధనలు వివరించాలని సి.ఎస్., డి. ఓ. లను ఆదేశించారు.ప్రతి రోజు ఫ్లయింగ్, సిట్టింగ్, ఇంటర్ బోర్డు స్క్వాడ్ లతో పాటు జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు అన్ని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తారని అన్నారు. సి. ఎస్. , డి. ఓ. లు సప్లిమెంటరీ పరీక్షలు ఉదయం మొదటి సంవత్సరం, మధ్యాహ్నం రెండవ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు ఉంటాయని విస్తృత ప్రచారం చేయాలని ఆదేశించారు. పరీక్ష ప్రారంభం అయ్యాక అయిదు నిమిషాల వరకు విద్యార్థులను కేంద్రంలోకి అనుమతించవచ్చని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు. విద్యార్థిని, విద్యార్థులను పరీక్షా హాలు లోకి పంపే ముందే క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపించే బాధ్యత సీ.ఎస్., డి.ఓ. లదేనని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రెవెన్యూ, విద్య శాఖ, విద్యుత్, ఆర్టీసీ, హెల్త్, పోస్టల్, పోలీస్ అధికారులతో ఇదివరకే సమన్వయ సమావేశం జరిగిందని, పరీక్ష కేంద్రాల వారీగా సి.ఎస్., డి.ఓ. లు సంబంధిత స్థానిక అధికారులకు తగిన ఏర్పాట్ల కోసం లెటర్ లు రాయాలని ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు ముందు, పరీక్ష జరుగుతున్న సమయంలో, పరీక్ష పూర్తయిన తరువాత తీసుకోవలసిన చర్యలను పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు శ్రీమతి నుస్రత్ జహాన్, శ్రీమతి రజియా సుల్తానా, ఖిల్లా బాలుర కళాశాల ప్రిన్సిపల్ ఖాలిక్, బల్క్ అధికారి చిన్నయ్య లు తెలియజేశారు. సమావేశంలో పరీక్షల నిర్వహణ కమిటీ అధికారులు, బల్క్ అధికారి చిన్నయ్య, బాలుర (ఖిల్లా) జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఖాలిక్ లు సి.ఎస్., డి. ఓ. లకు పరీక్షల నిర్వహణ బాధ్యతలను వివరించారు.

## జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన



ఖమ్మం :లోకల్ గైడ్ :ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. మధిర నుంచి కూసుమంచి వరకు జరిగిన పలు శుభకార్యక్రమాల్లో పాల్గొని జనంతో మమేకమయ్యారు. తొలుత మధిర పట్టణం జిలుగుమాడులో బోయిన శ్రీనివాసరావు - చిలక పున్నయ్యల పిల్లల వివాహ వేడుకకు హాజరైన మంత్రి, అనంతరం ఖమ్మం నగరంలోని శ్రీనివాసనగర్‌లో వేప అంజయ్య, సామల సత్యం కుమారుల వివాహాలకు, మామిళ్లగూడెంలో తూము అనిల్ కుమార్తె వివాహ వేడుకకు హాజరయ్యారు. దానవాయిగూడెంలో కొలిచలం గురునాథం కుమారుడి శుభకార్యానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. కైకొండాయిగూడెంలోని శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ పునఃప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఖమ్మం ఎస్ ఆర్ హోమ్స్ లో దేవరపల్లి శ్రీనివాస రెడ్డి, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సాయి ప్రభాత్ నగర్ లో నాగేంద్రప్రసాద్ నివాసాల్లో జరిగిన ఉప్పలమ్మ, మైసమ్మ తల్లి వేడుకల్లో పాల్గొన్నారు. ఖమ్మం రూరల్ మండలం తీర్థాలలో బానోత్ తేజా కుమార్తె వివాహానికి, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని రెడ్డిపల్లిలో పిట్టల గణపయ్య కుమారుడి పెళ్లికి, కేబీఆర్ నగర్‌లో షేక్ మోసిన్ ఖాన్ కుమారుడి రిసెప్షన్ వేడుకకు హాజరై పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. చివరగా కూసుమంచి మండలం పెరికసింగారంలో సంద్ర ఉపేందర్ కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయా ప్రాంతాల్లో మంత్రి పొంగులేటికి ప్రజలు, నాయకులు ఘనస్వాగతం పలికారు.



## సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పర్యటన వివరాలు



కల్లూరు:లోకల్ గైడ్ :కల్లూరు మండలం, చెన్నూరు వద్ద కల్లూరు చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి నూతన ఏసీ కోళ్ల ఫారమ్ ను ప్రారంభించి, శుభాకాంక్షలు తెలియజేసిన .రాగమయి దయానంద్ కల్లూరు మండలం తాళ్లూరు వెంకటాపురం గ్రామం లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్న రాగమయి దయానంద్ కల్లూరు మండలం, తాళ్లూరు వెంకటాపురం గ్రామం లో ఓనిల అలంకరణ వేడుక కార్యక్రమం లో మరియు పలు వివాహ వేడుక కార్యక్రమం లో పాల్గొన్నారు అనంతరం తాళ్లూరు వెంకటాపురం గ్రామ గుడిలో జాతర సందర్భంగా భక్తులు తో కలిసి పూజా కార్యక్రమం లో పాల్గొన్న . రాగమయి దయానంద్ .ఈ కార్యక్రమం లో కల్లూరు చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,సత్తుపల్లి చైర్మన్ దోమ ఆనంద్,కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్‌య నాయక్, వైస్ చైర్మన్ కోటేశ్వరి, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రోహన బేగం, వైస్ చైర్మన్ బొంతు సుమలత, కల్లూరు వైస్ చైర్మన్ కోటేశ్వరి,సీనియర్ నాయకులు పసుమర్తి చందర్ రావు,కల్లూరు మున్సిపల్ కౌన్సిలర్స్,కల్లూరు పట్టణం, కల్లూరు మండలం, చెన్నూరు, తాళ్లూరు వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు ...

## ఘనంగా శ్రీనివాసులు-వీరమణి దంపతుల పెళ్లిరోజు వేడుకలు

### -బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషుల నుంచి శుభాకాంక్షల వెల్లువ



శేరిలింగంపల్లి, మే 10 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): గచ్చిబౌలి డివిజన్ గుల్మొహర్ పార్క్ కు చెందిన శ్రీనివాస్ - వీరమణిల పెళ్లిరోజు వేడుకలు ఘనంగా జరిగయి. ప్రేమ, పరస్పర విశ్వాసం, ఆప్యాయతలతో సాగుతున్న బి శ్రీనివాసులు - వీరమణి ల దాంపత్య జీవితం మరింత ఆనందమయం కావాలని బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు హృదయపూర్వకంగా ఆకాంక్షించారు. వారి పెళ్లిరోజు సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలియజేస్తూ దంపతులు ఎల్లప్పుడూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో కళకళలాడాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా బంధువులు మాట్లాడుతూ..ప్రేమతో ప్రారంభమైన మీ దాంపత్య ప్రయాణం ఆనందాలతో, ఆశీర్వాదాలతో ఎల్లప్పుడూ నిండిపోవాలి. ఒకరికి ఒకరు బలంగా నిలుస్తూ జీవితాంతం చిరునవ్వులతో ముందుకు సాగాలి అని ఆకాంక్షించారు. అలాగే అనురాగం, ఆప్యాయత, పరస్పర గౌరవమే విజయవంతమైన దాంపత్యానికి అసలైన బలం. ఆ బంధాన్ని మీరు ఇలాగే చిరకాలం ఆదర్శంగా కొనసాగించాలని కోరుకుంటున్నాం అని పేర్కొన్నారు. బి శ్రీనివాసులు-- వీరమణి ల దాంపత్య జీవితం మరింత సుఖసంతోషాలతో నిండిపోవాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బంధువులు, మిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున హృదయపూర్వక పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పార్‌నంది శ్రీకాంత్ జన్మదిన వేడుకలు

### -రాబోయే సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కార్పొరేటర్ అభ్యర్థిగా బరిలోకి..పార్‌నంది శ్రీకాంత్




శేరిలింగంపల్లి, మే 10 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పార్‌నంది శ్రీకాంత్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై శ్రీకాంత్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. రాబోయే సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కార్పొరేటర్ అభ్యర్థిగా పార్‌నంది శ్రీకాంత్ బరిలో నిలవనున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే నాయకుడిగా ఆయనకు స్థానిక ప్రజలలో మంచి ఆదరణ ఉందన్నారు. యువత, మహిళలు, కార్మిక వర్గాలకు అండగా నిలుస్తూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్నారని పేర్కొన్నారు. జన్మదిన వేడుకలను పురస్కరించుకుని పార్‌నంది శ్రీకాంత్ శానిటేషన్ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. సమాజ శుభ్రత కోసం నిరంతరం కష్టపడుతున్న కార్మికుల సేవలు అమూల్యమని కొనియాడారు. కార్మికులకు అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకులు, యువజన విభాగం సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, కాలనీ వాసులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకాంత్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఓటర్లు అందరూ ఎస్ఐఆర్ మ్యాపింగ్ చేయించుకోవాలి

నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), మే 10 : నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలోని ప్రతి ఓటరు ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) మ్యాపింగ్ చేసుకోవాలని కమిషనర్ దిలీప్ కుమార్ కోరారు. ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్ ప్రక్రియపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని ఆయన సూచించారు. ఓటరు జాబితాను సమగ్రంగా పరిశీలించడమే ఈ ప్రక్రియ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. 2002 ఓటరు జాబితా ఆధారంగా ఇప్పుడు ఎస్ఐఆర్ మ్యాపింగ్ చేస్తున్నారని అన్నారు. 2002 ఓటర్ జాబితాలో పేరు ఉంటే, ప్రస్తుతం 2025 ఓటరు జాబితాలోని పేరుతో సెల్ఫ్ మ్యాపింగ్ చేసుకోవచ్చని సూచించారు. బూత్ లెవెల్ ఆఫీసర్ (మునిసిపల్ లో వార్డ్ ఆఫీసర్లు, కొన్ని చోట్ల అంగన్వాడీ టీచర్లు, ఆర్.పీలు బి ఎల్ ఓ గా ఉన్నారు). వారి ద్వారా మ్యాపింగ్ చేయించుకోవచ్చని అన్నారు. మన ప్రస్తుత ఓటర్ కార్డ్ ని 2002 జాబితాలో ఉన్న వాళ్ళ ఓటర్ కార్డును లింకు చేసుకోవడం లేదా మనకు 2002లో ఓటు ఉంటే దాంతో మనం మనల్ని లింక్ చేసుకోవడం ద్వారా మ్యాపింగ్ చేసుకోవాలని కోరారు. బి ఎల్ ఓ ని కలిసి 2002లో ఓటర్ జాబితాలో తల్లితండ్రి ఎవరి పేరు ఉందో వాళ్ళ ఓటర్ సీరియల్ నెంబర్, పార్ట్ నెంబర్ నియోజకవర్గ పేర్లు వివరాలన్నీ అందజేస్తే, ప్రస్తుతం మీరు నివాసం ఉండే ప్రాంతం లో ఓటును మీ పేరుతో మ్యాపింగ్ చేస్తారని తెలిపారు. ప్రస్తుత ఓటు ఎక్కడుందో అక్కడి బి ఎల్ ఓ తోనే మ్యాపింగ్ చేయించుకోవాల్సి ఉంటుందని కమిషనర్ సూచించారు. ఎస్ ఐ ఆర్ అనేది అందరికీ వర్తిస్తుందని, ఎవరు కూడా నిర్లక్ష్యం చేయకుండా మ్యాపింగ్ చేసుకోవాలని హితవు పలికారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో ఎస్ ఐ ఆర్ పూర్తయిందని గుర్తు చేశారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో ప్రీ మ్యాపింగ్ కొనసాగుతోందని, త్వరలో ఎస్ ఐ ఆర్ ప్రారంభమవుతుందని తెలిపారు. మ్యాపింగ్ ఎన్యూమరేషన్ ఫామ్ తో పాటు ఈసీ పేర్కొన్న డాక్యుమెంట్లు సమర్పించాల్సి ఉంటుందని కమిషనర్ తెలిపారు. మ్యాపింగ్ పూర్తయిన వాళ్లు ఎటువంటి డాక్యుమెంట్స్ సమర్పించాల్సిన అవసరం ఉండదని అన్నారు. 2002 ఓటర్ జాబితాలోని వివరాలకు ప్రస్తుత జాబితాలోని వివరాలకు స్వల్ప తేడాలున్నా మ్యాపింగ్ పూర్తవుతుందని అన్నారు. ఎస్ ఐ ఆర్ ఆవశ్యకతను గుర్తిస్తూ, అందరూ మ్యాపింగ్ చేయించుకోవాలని కోరారు.

## మాదిగల బోనాలను గుడి వద్ద అడ్డుకోవడం దారుణం -- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి: మాదిగ జాగృతి సంఘం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్ తెలంగాణ)మే 10: సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం అనంతసాగర్ గ్రామంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రజలను దుర్గమ్మ దేవాలయంలోకి బోనాలను తీసుకురావద్దంటూ అడ్డుకోవడంపై మాదిగ జాగృతి సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ ఘటన మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యగా పేర్కొంటూ, బాధ్యులపై వెంటనే కేసులు నమోదు చేసి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంఘం డిమాండ్ చేసింది.ఈ సందర్భంగా మాదిగ జాగృతి సంఘం ప్రతినిధుల బృందం అనంతసాగర్ గ్రామాన్ని సందర్శించి బాధితులు, యువకులు, గ్రామ పెద్దలతో సమావేశమై ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకుంది. రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులను కాలరాసే విధంగా ఈ వివక్షాత్మక ఘటన జరిగిందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జిల్లా ఉన్నతాధికారులు, పోలీసు శాఖ వెంటనే గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించి మాదిగ సమాజానికి న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని వారు కోరారు.మాదిగల హక్కులు, ఆత్మగౌరవ పరిరక్షణ కోసం మాదిగ జాగృతి సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని సంఘ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వీజీ నాయకులు రాజన్ మహారాజ్, మల్లికార్జున్ మహారాజ్, దేవయ్య మహారాజ్, మహేష్ మహారాజ్, వెంకటేశ్ మహారాజ్, ప్రభాకర్ మహారాజ్, మల్లేష్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు నిలబడుతున్నా... సాధారణ జీవితం కరువే!

పెరుగుతున్న 'రికవరీ' సంక్షోభంపై చర్చించేందుకు హైదరాబాద్‌లో 'రికవరీ వన్ 2026' సదస్సు

ఒకే వేదికపైకి ప్రభుత్వం, వైద్యరంగ నిపుణులు, విధాన నిర్ణేతలు




కుత్బుల్లాపూర్ మే 10 (లోకల్ గైడ్ ప్రతినిధి)భారతీయ వైద్య రంగం ఎమర్జెన్సీ మెడిసిన్, ఐసీయూ సేవలు, గాయాలకు చికిత్స అందించడం, పక్షవాతం నిర్వహణ, అత్యాధునిక శస్త్రచికిత్సల్లో అద్భుతమైన ప్రగతి సాధించింది. ఒకప్పుడు ప్రాణాంతకమైన వ్యాధుల నుంచి సైతం రోగులు సురక్షితంగా బయటపడుతున్నారు. అయితే, ప్రాణాలు నిలబడుతున్నా ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యాక చాలామందిసాధారణజీవితానికితిరిగిరాలేకపోతున్నారు. నడక కోల్పోవడం, మాట పడిపోవడం, ఆలోచనా శక్తి తగ్గడం, మానసిక క్షోభ, ఇతరులపై ఆధారపడటం వంటి సమస్యలతో జీవితాంతం కుంగుబాటుకు గురవుతున్నారు. మన వైద్య వ్యవస్థ కేవలం ప్రాణాపాయం నుంచి రక్షించడంపైనే దృష్టి సారించిందని, రోగి పూర్తిగా కోలుకునేలా చేయడంలో వెనుకబడిందని వైద్యనిపుణులు అభిప్రాయపడుతున్నారు.ఈ లోటును పూడ్చే దిశగా, 'హెచ్‌సీఏహెచ్ రిహాబ్ అండ్ రికవరీ హాస్పిటల్స్' ఆధ్వర్యంలో బేగంపేట్‌లోని ఐటీసీ కాకతీయలో 'రికవరీ వన్ కాన్ఫరెన్స్ 2026' పేరిట ఒక ప్రత్యేక సదస్సు జరిగింది. రోగుల కోలుకునే విధానం, పునరావాసం, మరియు నివారించదగిన వైకల్యాన్ని తగ్గించడం అనే అంశాలపై దేశంలో జరిగిన తొలి ప్రత్యేక సదస్సు ఇదే.ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ వైద్యులు, పునరావాస నిపుణులు, ఆసుపత్రుల అధిపతులు, విధాన నిర్ణేతలు, బీమా సంస్థల ప్రతినిధులు, విద్యావేత్తలు, సాంకేతిక నిపుణులు హాజరయ్యారు. చికిత్స పూర్తయిన తర్వాత కాకుండా, కోలుకునే ప్రక్రియను వైద్యంలో ఒక అంతర్భాగంగా ఎలా మార్చాలనే దానిపై వీరు లోతుగా చర్చించారు.వేగవంతమైన రికవరీ - నివారించదగిన వైకల్యం తగ్గింపు" అనే ఇతివృత్తంతో ఈ సదస్సు జరిగింది. మన దేశంలో పునరావాస చికిత్స చాలా ఆలస్యంగా మొదలవుతోందని, దాన్ని కేవలం 'ఫిజియోథెరపీ'గా మాత్రమే చూస్తున్నారని నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు .న్యూరాలజిస్టులు, సైకాలజిస్టులు, స్పీచ్ థెరపిస్టులు, నర్సులు, పోషకాహార నిపుణులు తదితరులందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే సంపూర్ణ ఆరోగ్య పునరుద్ధరణ సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. పక్షవాతం, ప్రమాదాలు, మెదడుకు గాయాలు అయినప్పుడు తొలి దశలోనే అందించే పునరావాస చికిత్స అత్యంత కీలకమని, కానీ చాలా మందికి ఇది అందడం లేదని పేర్కొన్నారు.భారతదేశంలో ఏటా 12.5 లక్షల కొత్త పక్షవాతం కేసులు నమోదవుతున్నాయని, ఇది ప్రపంచ సగటులో 10 శాతమని వివరించారు.హెచ్‌సీఏహెచ్ ప్రెసిడెంట్, కో-ఫౌండర్ డాక్టర్ గౌరవ్ తుక్రాల్ మాట్లాడుతూ.. "గతంలో కంటేఇప్పుడుమనంఎక్కువప్రాణాలనుకాపాడుతున్నాంకానీ, ఒక రోగి తిరిగి నడవగలగడం, మాట్లాడగలగడం, పనులకు వెళ్లగలగడంలోనే వైద్యం యొక్క నిజమైన విజయం దాగి ఉంది. ఆసుపత్రులు, పునరావాస కేంద్రాలు, ఇంటి వద్ద సంరక్షణ మధ్య ఉన్న అంతరాన్ని చెరిపేసేందుకే ఈ 'రికవరీ వన్' వేదికను ఏర్పాటు చేశాం" అని అన్నారు.సంస్థ మరో ప్రెసిడెంట్, కో-ఫౌండర్ శ్రీ అంకిత్ గోయెల్ మాట్లాడుతూ.. "వచ్చే దశాబ్దంలో 'రికవరీ' అనేది వైద్యరంగంలో అత్యంత కీలక ప్రాధాన్యతగా మారనుంది. కృత్రిమ మేధ, రోబోటిక్స్-ఆధారిత థెరపీ, టెలీ-రిహాబిలిటేషన్, ధరించగలిగే మానిటరింగ్ పరికరాల ద్వారా కోలుకునే ప్రక్రియను మరింత వేగవంతం చేయవచ్చు" అని వివరించారు.హెచ్‌సీఏహెచ్ మెడికల్ ఆపరేషన్స్ అండ్ క్వాలిటీ డైరెక్టర్ డాక్టర్ విజయ్ జనగామ మాట్లాడుతూ.. "వైకల్యాన్ని భారీ స్థాయిలో తగ్గించాలంటే, పునరావాసం అనేది రోగికి చికిత్స మొదలుపెట్టిన తొలి దశ నుంచే ప్రారంభం కావాలి" అని స్పష్టం చేశారు. ఇది కేవలం ఒక సదస్సు మాత్రమే కాదని, భారతీయ వైద్య విధానంలో రికవరీని ప్రధాన అంశంగా మార్చే ఒక జాతీయ ఉద్యమానికి ఇది నాంది అని నిర్వాహకులు పేర్కొన్నారు.

## మక్కలు కొనుగోలు చేయడం చేతగాక
## మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పై విమర్శలు చేయడం సిగ్గు చేటు



మిడ్జిల్ మే 10(లోకల్ గైడ్ ):లియాసంగిలో రైతులు పండించిన మొక్కజొన్న పంటను కొనుగోలు చేయడం చేతగాక మాజీ మంత్రి లక్ష్మారెడ్డి పైన నోరు పారెసుకోవడం ఎమ్మెల్యేఅనిరుద్ రెడ్డి చేతగానితనానికి అసమర్ధత పాలనకు నిదర్శనంఅని మిడ్జిల్ మండల బి ఆర్ ఎస్ నాయకులు అన్నారుఆదివారం మిడ్జిల్ మండల కేంద్రంలో జిల్లానాయకులు సుధా బాల్ రెడ్డి నివాసం లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నిన్న జడ్చర్ల పత్తి మార్కెట్ యార్డ్ దగ్గర మొక్క జొన్న రైతులు దాదాపు 30 రోజుల నుండి పడిగాపులు కాస్తున్న పట్టించుకునే వారు లేకపోవడం విసుగు చెందిన రైతులు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది అటుగా వెళుతున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సమస్యను తెలుసుకునేందుకు రైతుల దగ్గరకు వెళ్లి ధర్నా కార్యక్రమంలో పాల్గొని సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకుపోవడం. అక్కడ ఉన్న రైతులకు నచ్చజెప్పి ధర్నా విరమింపజేయడం జరిగిందిఇది ఓర్చుకోలేని ఎమ్మెల్యే మాజీ మంత్రి పైన అడ్డగోలుగా విమర్శలు చేయడంఅవివేకనికినిదర్శనం. ఎమ్మెల్యే కి నిజంగా రైతుల పైన ప్రేమ ఉంటే కొనుగోలు కేంద్రాలను ఎందుకు పరిశీలించడం లేదు,3 నియోజకవర్గ ల మక్కలు జడ్చర్ల లో కొనుగోలు మికు తెలవకుండా జరిగింది అనడం మి అసమర్ధతకు నిదర్శనం అక్కడ ఉన్న సీఈఓ లక్ష్మారెడ్డి మనిషి అని మాట్లాడుతున్న మీరు ఎమ్మెల్యేగా ఎన్నికై దాదాపు 3 ఏళ్లు కావొస్తున్న ఇంకా మాజీ మంత్రి పైన ఆరోపణలు చేయడం ప్రజలు నవ్వుకుంటున్నారుఇంతకు జడ్చర్ల ఎమ్మెల్యే మీరా మాజీ మంత్ర అని ప్రజలు ఆలోచిస్తున్నారు మికు ప్రజలు అవకాశం ఇచ్చారు పని చేయండి ప్రతిపక్షం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు పైన ప్రతి నిత్యం అడుగుతూనే ఉంటాం అది మాబాధ్యత అన్నారు.ఒక బాధ్యత గల ఎమ్మెల్యే రైతుల సమస్య ను పట్టించుకోకుండా దిగజారుడు మాటలు మాట్లాడటం సిగ్గుచేటు అని ఇందుకోసమేనా జడ్చర్ల ప్రజలు మికు ఓట్లు వేసి గెలిపించింది అని అన్నారు ఇంకోసారి ఇలాగే మాట్లాడితే రానున్న రోజుల్లో ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్తారని అన్నారు 3 ఏళ్లుగా అవినీతి భూకబ్జాలు అని మాట్లడుతున్న మీరు ఇప్పటి వరకు ఒక్కటి నిరూపించలేని అసమర్ధత ఎమ్మెల్యేవు అనిఅన్నారుఎమ్మెల్యే ఇప్పటికైనా ఆత్మ విమర్శ చేసుకొని ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయించేందుకు ప్రయత్నం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుధా బాల్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు పాండు యాదవ్,మాజీ ఎంపీపీ సుదర్శన్ బరిగెల సర్పంచ్ ల సంఘం మాజీ మండల అధ్యక్షులు జంగారెడ్డి, సర్పంచ్ లు శ్రీనివాస్ గౌడ్,గోపాల్ ముదిరాజ్ మండల నాయకులు కాడయ్య,గంజి కృష్ణ,భీమ్ రాజ్,నామాని శ్రీనివాసులు,కరుణాకర్ రెడ్డి,సుకుమార్,ఆచారి, నవీన్ చారి,మావిల్ల వెంకటయ్య, బుచ్చయ్య, రాఘవేందర్,భాస్కర్ చారి, శ్రీనివాసులు, రవీంద్ర,రామకృష్ణ,నాగయ్య, నరేష్ ముదిరాజ్,సురేష్ కుమార్, వెంకటయ్య, మంగళి నర్సింహా, టౌన్ అధ్యక్షులు జగన్ గౌడ్, వార్డు సభ్యులు బత్తుల రమేష్,గుళ్ల శ్రీశైలం, తిరుపతి నాయక్, విజయ్ నాయక్,నరేష్ ముదిరాజ్, భాస్కర్ నాయక్, శ్రీనివాసులు,రమేష్ తదితరులు పాల్గొన్నారు

## "తాలు" పేరుతో ఎలాంటి
## కోతలు విధించొద్దు... అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

రైస్ మిల్లర్లు ధాన్యం స్వీకరణలో సహకరించాలి

కొనుగోళ్ల వేగం పెంచేందుకు హమాలీల సంఖ్యను పెంచాలి

నాణ్యతపై సందేహాలుంటే ముందుగా డీఎస్‌వోకు సమాచారం ఇవ్వాలి

ధాన్యం కొనుగోళ్లపై సమీక్షించిన అదనపు కలెక్టర్



ఖమ్మం, మే 10:లోకల్ గైడ్ :రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి చేసుకునే సమయంలో "తాలు" పేరుతో ఎలాంటి కోతలు విధించొద్దని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోళ్లపై జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్లు, మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి సమీక్షించారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "తాలు" పేరుతో రైస్ మిల్లర్లు ఎలాంటి కోతలు విధించరాదని స్పష్టం చేశారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని నిర్దిష్ట కారణాలు లేకుండా తిరస్కరించ వద్దని సూచించారు.ఏదైనా ధాన్యం ఎఫ్.ఏ.క్యూ. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా లేదని భావించిన పక్షంలో, వెంటనే జిల్లా పౌర సరఫరాల అధికారికి (డీఎస్‌వో) సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. సమాచారం అందిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులతో కూడిన సాంకేతిక సహాయ కమిటీని రైస్ మిల్లులకు పంపించి ధాన్యం నాణ్యతను పరిశీలిస్తామని తెలిపారు.సాంకేతిక కమిటీ నివేదికలో నాణ్యత ప్రమాణాలు లేవని నిర్ధారణ అయిన పక్షంలో మాత్రమే ధాన్యాన్ని తిరస్కరిస్తామని స్పష్టం చేశారు. రైస్ మిల్లర్లు అందరూ ధాన్యం స్వీకరణలో సహకరించాలని సూచించారు.ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతం కావాలంటే హమాలీల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. రైతులు ధాన్యం విక్రయంలో ఇబ్బందులు పడకుండా ప్రతి రైస్ మిల్లర్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర్ రావు, మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మైలార్దేవ్ పల్లి నుంచి ప్రధాని
## మోదీ సభ కు భారీగా తరలి వెళ్లిన బిజెపి శ్రేణులు.



రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో ఆదివారం జరిగిన ప్రధాని నరేంద్ర మోడీ సభకు రాజేంద్ర నగర్ నియోజకవర్గం నుంచి బిజెపి శ్రేణులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మైలర్ దేవ్ పల్లి కాటేదన్ లోని బీజేపీ పార్టీ కార్యాలయవద్దకు చేరుకొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి బీజేపీ ముఖ్య నాయకులతో కలిసి జెండా ఊపి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ బహిరంగ సభకు వెళ్లే వాహనాలను పంపించారు. ముందు వాహనం లో అయన ముఖ్య నాయకులతో కలిసి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శ్రీచారిత్రాత్మకంగా మూడోసారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా తెలంగాణకు వచ్చిన మోదీ ఘన స్వాగతం పలకాలనీ కోరారు. ఈ సభకు నియోజకవర్గం నుంచి 5 బస్సులు 100కార్లు సుమారు 2000 జన సమీకరణతో సభకు తరలివెళ్లడం జరిగిందని తెలిపారు. ముందుగా నాయకులు, కార్యకర్తలు దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ భారీ ఎత్తున జన సమీకరణతో బహిరంగ సభకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సీనియర్ నాయకులు మహిళా మోర్చా అధ్యక్షురాలు మహిళలు సీనియర్ నాయకులు బీజేవైఎం నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

నోయిదా ప్రాంతం లో అక్రమంగా అరెస్ట్ చేసిన కార్మికులను విడుదల చేయాలి.

విద్యుత్ బస్ లను ఆర్టీసీ లకు ఇవ్వాలి.

సిఐటియునల్గొండ ఆఫీస్ నుండి బస్ స్టాండ్ మీరు గా క్లాక్ టవర్ వరకు కార్మికుల ప్రదర్శన.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మే 10. (లోకల్ గైడ్).నూతనంగా అమలు లోకి తీసుకు వచ్చిన లేబర్ కోడ్ లు రద్దు చేయాలనీ టి ఎస్ ఆర్ టి సి ఎస్ డబ్ల్యూ ఎఫ్. ఆధ్వర్యంలో నల్గొండలో ప్రదర్శన జరిగింది.ఈ ప్రదర్శన నల్గొండ సిఐటియుఆఫీస్ నుండి క్లాక్ టవర్ చౌరస్తా వరకు జరిగింది.ఈ ప్రదర్శన లో టి ఎస్ ఆర్ టి సి ఎస్ డబ్ల్యూ ఎఫ్ ప్రధాన కార్యదర్శి వి. ఎస్. రావు,ఉప ప్రధాన కార్యదర్శి జి. లింగమూర్తి,ప్రచార కార్యదర్శి పి. రవీందర్ రెడ్డి, కోశాధికారి కె. ఎస్. రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గీత, ఎస్. కృష్ణ, సి .హెచ్. రాంచందర్,రాష్ట్ర కార్యదర్శులు శ్రీనివాస్, బి యూ చారి,బత్తుల. సుధాకర్, ఎస్ డబ్ల్యూ ఎఫ్ నల్గొండ రీజియన్ నాయకులు నర్సింహా, రసూల్, శ్యామ్ తదితరులు నాయకత్వం వహించగా, రాష్ట్ర నలుమూలల నుండి హాజరైన ఎస్ డబ్ల్యూ ఎఫ్ సభ్యులు ప్రదర్శన లో పాల్గొన్నారు.నూతనంగా అమలు లోకి తెచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలనీ, కార్మికుల పైన నిర్బంధం ఆపాలని, నోయిదా లో అక్రమంగా అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలనీ, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, విద్యుత్ బస్ లు ఆర్టీసీ లకే ఇవ్వాలని ప్రదర్శకుల నినాదాలతో నల్గొండ నగరం మార్మోగి పోయింది.అనంతరం టి ఎస్ ఆర్ టి సి ఎస్ డబ్ల్యూ ఎఫ్ (సీఐటీయూ ) రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం నల్లగొండ లో ఎస్. కృష్ణ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధిగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరారెడ్డి హాజరయి ప్రసంగిస్తూ భారత కార్మిక వర్గం సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లను అమలులోకి తెస్తున్నారు. ఫిబ్రవరి 12 న 30 కోట్ల కార్మికులు జాతీయ సమ్మెలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. అయినప్పటికీ ఏప్రిల్ నుండి అమలు లోకి తెచ్చారు. నోయిడా, మధ్య ప్రదేశ్ లో కనీస వేతనం పెంచాలని, 8 గంటల పని దినం కోసం పోరాడుతుంటే అరెస్టులు, జైలు పాలుజెస్తున్నారు. అందుకే దుర్మార్గమైన నూతన లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు. ఆర్టీసీ లను నిర్వీర్యం చేసే విద్యుత్ బస్సుల విధానం మార్పుచేసి వాటిని ఆర్టీసీ లకే కేటాయించలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ లో పని భారలు, వేధింపులు, యూనియన్ హక్కుల పునరుద్దరణ కోసంఆర్టీసీ కార్మికులు ఐక్యంగా పోరాడి విజయం సాధించినందుకు అభినందనలు తెలయజేశారు. విలీనం భవిష్యత్ సమస్య ల పరిష్కారం కోసం జనరల్ బాడీ సమావేశం లో చర్చించి భవిష్యత్ కర్తవ్యాలు తీసుకోవాలన్నారు.ఎస్ డబ్ల్యూ ఎఫ్ ప్రధాన కార్యదర్శి వి. ఎస్. రావు జనరల్ బాడీ సమావేశం ఉద్దేశించి ప్రసంగించారు. 2019 నుండి యూనియన్ నిర్బంధ కాలము నుంచి స్వతంత్రంగా ఆర్టీసీ కార్మిక సమస్యలపై, సంస్థ రక్షణ కోసం పోరాడిందన్నారు. 2021 నుండి 9 సంఘాలతో జేఏసీ ఏర్పడి పనిచేసింది అన్నారు. 2023 నుండి విడివిడిగా రెండు జేఏసీలు పనిచేస్తున్న కాలంలో కార్మిక సంఘాలు ఐక్యంగా ఉండాలని, ఐక్య పోరాటం ద్వారానే సమస్యలు పరిష్కారం ఆగితాయని కార్మికులను చైతన్యం చేసానన్నారు. 2026 ఏప్రిల్ లో వారి సంఘాల జేఏసీ సమ్మె పోరాటానికి మద్దతు తెలియజేసి, మిగతా సంఘాల మద్దతు కూడగట్టి ఏప్రిల్ 22న కార్మిక సంఘాల ఐక్యతతో సంపూర్ణ సమ్మె జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోర్ మెన్ కమిటీ ముందు, ప్రభుత్వ మంత్రుల ఉప సంఘం ముందు విలీనము, అనంతర సమస్యలు,యూనియన్ పునరుద్ధరణ, ఉద్యోగ భద్రత, సర్వీస్ కండిషన్ల, పే స్కేలు అలవెన్స్ లపై సరియైన సూచనలతో వినతి పత్రాలు సమర్పించామన్నారు. బస్సుల విధానం మార్పు చేసి, వాటిని ఆర్టీసీలకు కేటాయించాలన్నారు.జనరల్ బాడీ సమావేశానికి ముందు ఎస్డబ్ల్యుఎఫ్ జెండా ఆవిష్కరణ ప్రధాన కార్యదర్శి వి ఎస్ రావు ఆవిష్కరించారు. జనరల్ బాడీ లో లింగమూర్తి,కె. ఎస్. రెడ్డి, పి రవీందర్ రెడ్డి, బత్తుల సుధాకర్, రామచందర్, ఉపేంద్ర చారి ప్రసంగించారు .ఈ కార్యక్రమంలోనల్లగొండ రీజియన్ అధ్యక్షులు నరసింహ, ఎస్.కె గులాం రసూల్, శ్యామ్ పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే లక్ష్యం..
## వైభవంగా ముగిసిన రైతు వారోత్సవాలు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) మే 10:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మే 4 నుండి 9 వరకు సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన "రైతు వారం" కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి. వ్యవసాయ శాఖతో పాటు అనుబంధ శాఖల సమన్వయంతో రైతులకు ఆధునిక, శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు, మార్కెటింగ్, యాంత్రీకరణ, పశుసంవర్ధక మరియు నీటిపారుదల అంశాలపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించారు.మే 4న జిల్లావ్యాప్తంగా 252 మట్టి నమూనాలను సేకరించి, 330 మట్టి విశ్లేషణ పత్రాలను రైతులకు అందజేశారు. నానో ఎరువులు, ప్రకృతి వ్యవసాయం, సన్నవరి సాగు వంటి అంశాలపై రైతులకు శాస్త్రీయ అవగాహన కల్పించగా, 4,391 మంది రైతులు పాల్గొన్నారు. అదే రోజు వికారాబాద్ జిల్లా తాండూరులో గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు వారం కార్యక్రమాలను ప్రారంభించి, టీజీ ఆర్గానిక్స్ మొబైల్ యాప్‌ను ఆవిష్కరించారు.మే 5న ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ప్రత్యామ్నాయ పంటలు, అయిల్ పామ్, నూనెగింజలు, పప్పుధాన్యాల సాగుపై శిక్షణ ఇచ్చారు. బిందు సేద్యం, నీటి పొదుపు సాంకేతికతలపై రైతులకు అవగాహన కల్పించగా, 1,530 మంది రైతులు పాల్గొన్నారు.మే 6న రైతులకు పంట రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డులు, సహకార సంఘాల సేవలు, మార్కెటింగ్ అవకాశాలపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. గోదాముల నిల్వ సదుపాయాలు, కనీస మద్దతు ధరపై అధికారులు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమాల్లో 1,064 మంది రైతులు పాల్గొన్నారు.మే 7న ఆధునిక వ్యవసాయ యంత్రాలు, డ్రోన్ సాంకేతికత ప్రదర్శనలు నిర్వహించగా, 1,276 మంది రైతులు పాల్గొన్నారు. 36 వ్యవసాయ యంత్రాలను రైతులు పరిశీలించగా, 30 మంది రైతులు యంత్రాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. పీఎం కుసుమ్ పథకం కింద సౌర విద్యుత్ ప్లాంట్లు, సబ్సిడీలపై కూడా అవగాహన కల్పించారు.మే 8న పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కృత్రిమ గర్భదారణ శిబిరాలు, పశు వైద్య పరీక్షలు నిర్వహించి, పచ్చిగడ్డి విత్తనాలు పంపిణీ చేశారు. మత్స్యశాఖ ఆధ్వర్యంలో చేపల ఉత్పత్తి పెంపు, చెరువుల నిర్వహణపై అవగాహన కల్పించారు. నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో కాలువల మరమ్మత్తులు, చెరువుల పూడికతీత, శుభ్రత కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు.మే 9న సమతుల్య నీటి వినియోగం, చెరువుల శుభ్రతపై అవగాహన కార్యక్రమాలతో రైతు వారోత్సవాలు ముగిశాయి. రైతుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించి, వ్యవసాయ ఖర్చులు తగ్గించి దిగుబడులు, ఆదాయాలు పెంచడం ద్వారా తెలంగాణ వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా వ్యవసాయ అధికారి జె. స్వరూప రాణి తెలిపారు.

## ప్రధాని సభకు
## బయలుదేరిన బిజెపి నాయకులు...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)తెలంగాణ రాష్ట్రంలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం హాజరవుతున్నారు.ఆయన 3వసారి ప్రధానమంత్రి అయిన తర్వాత మొట్టమొదటిసారిగా తెలంగాణలోని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ కు వస్తున్న సందర్భంగా బెల్లంపల్లి కాసిపేట తాండూరు బెల్లంపల్లి రూరల్ నుండి భారీ ఎత్తున కార్యకర్తలు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు కోడి రమేష్ మాట్లాడుతు నరేంద్ర మోడి నేతృత్వంలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతుందని,పుదుచ్చేరి అస్సాం పశ్చిమ బెంగాల్లో గెలుపొందిన తర్వాత వస్తున్నారని,రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా అధికారంలో వస్తుందని గోల్కొండ కిల్లా మీద బిజెపి జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర స్థాయి నాయకులు మండల అధ్యక్షులు,కమిటీ నాయకులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి నియోజకవర్గంలోని బెల్లంపల్లి మండలం కాసిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన మోకేనపల్లి లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆయన నివాసానికి వెళ్లి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తు,ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## దళిత మహిళపై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి..

దళిత సంఘాల ఐక్య వేదిక డిమాండ్....



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ఓ దళిత మహిళ కార్మికురాలు పట్ల అసభ్యంగా ప్రవర్తించి, పాట రాసి సోషల్ మీడియాలో అవమాన పరుస్తున్న వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద దళిత సంఘాల ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి గోమాస రాజం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దళిత సంఘాల ఐక్య వేదిక అధ్యక్షుడు,జిల్లా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిలుక రాజనర్సు హాజరై మాట్లాడారు.పెద్దపల్లి జిల్లా రామగుండం గోదావరిఖనిలో ఒక దళిత మహిళపై అసభ్యంగా పాట రాసి,పాడి దళిత మహిళ వ్యక్తిత్వం హననం చేయడం,తన ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసి యావత్ మహిళలను అవమాన పరిచే విధంగా వ్యవహరించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ముఖ్యంగా సింగరేణిలో ఎఐటియుసి యూనియన్ అంటే కార్మిక వర్గానికి ఎర్ర జెండా పార్టీగా కార్మిక వర్గానికి పురుష,మహిళ కార్మికులకు అండగా నిలిచి వారి హక్కులు,ఆత్మ గౌరవం కోసం పని చేస్తుందని నమ్మే వారని,కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో మహిళ కార్మిక కంతకులుగా మారి మహిళ కార్మికులని వేధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.యూనియన్ లో స్త్రీలపై పురుషాధిక్యతకు ఈ సంఘటన నిదర్శనం అని,ఈ ఘటనకు బాధ్యులు ఆయన వారిని,వారికి సహకరించిన వారిని ఎఐటియుసి అగ్ర నాయకత్వం వెంటనే యూనియన్ నుండి బహిష్కరించాలని,లేనట్లైతే సంఘటనకు బాధ్యులైన వారిని యూనియన్ కొమ్ము కాస్తుందని భావించవలసి వస్తుందని అన్నారు.సోషల్ మీడియాలో ఈ పాట వైరల్ కావడాన్ని పరిగణలోకి తీసుకొని బాధ్యులపై పోలీసులు ఎస్సి,ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ కోరారు.ఈ కార్యక్రమంలో గోమాస రాజం,కలాలి నర్సయ్య,మాసం మురళి,కారెంగుల మల్లేష్,గోగర్ల శేఖర్,గద్దల కుమార్,నాతరి భీమయ్య,చిలుక పోషంతదితరులు పాల్గొన్నారు.

## రైతు రాజ్యమే కాంగ్రెస్ ప్రభుత్వ ఎజెండా....
## మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



మంచిర్యాల జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్.లక్షెట్టిపేట వెళ్తున్న మార్గమధ్యంలో ఇటిక్యాల వద్ద సెంటర్ వద్ద ఉన్న రైతులతో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మాట్లాడారు.రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను కొనుగోలు చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.వర్షాల వల్ల ధాన్యం తడిచినప్పటికీ రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు తెలియజేశారు.తాను ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు రైతులకు ఎలాంటి కష్టాలొచ్చిన మీకు అండగా నేను ఉంటానని భరోసా కల్పించారు.

## కార్మికురాలిని వేధింపులకు గురి చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి....

మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రామగుండం ఆర్ జి 1ఏరియా సింగరేణి సంస్థలో పని చేస్తున్న మహిళా కార్మికురాలిని వేధింపులకు గురిచేస్తున్న వ్యక్తిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని పులే పెరియార్ అంబేద్కర్ ఆలోచన వేదిక అధ్యక్షులు శ్రీహరి డిమాండ్ చేశారు.గతంలో మహిళ కార్మికురాలిని వేధింపులకు గురిచేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతోజైలుకెళ్లిన వ్యక్తులే మళ్ళీ ఆ మహిళ కార్మికురాలిపై అసభ్య పదజాలంతో పాట రూపంలో సోషల్ మీడియాలో వైరల్ చేసిన వ్యక్తులపై యాజమాన్యం కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఒక యూనియన్ వ్యక్తి తప్పు చేస్తే మిగతా యూనియన్ నాయకులు స్పందించకపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు.మహిళ కార్మికురాలిపై పాటల రూపంలో దాడిని మిగతా సంఘాల నాయకులు ఖండించాలని,కమ్యూనిస్టు పార్ట...

## ప్రధాని నరేంద్రమోడీ బహిరంగ సభకు తరలిన కొందుర్గు బిజెపి నాయకులు



(లోకల్ గైడ్ కొందుర్గు)నేటి సాయంత్రం పరేడ్ గ్రౌండ్స్ లో జరుగుతున్న నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభకు కొందుర్గు మండల అధ్యక్షుడు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి ఆధ్వర్యంలో మండలశీలోని అన్ని గ్రామాల నుండి భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు మోడీ గారికి ఘన స్వాగతం పలకడానికి కేరింతలు చేస్తూ తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పర్వతాపూర్ సర్పంచ్ బోయ అశోక్, సీనియర్ నాయకులు చంద్రశేఖర్ చారి, కార్తిక్ యాదవ్, చిన్నయ్య, సిద్దు, ఎర్ర రవి, లక్ష్మయ్య, కాటంరాజు గౌడ్, సత్యనారాయణ, వీరేష్ గుప్తా, శివకుమార్, సాయి, రామచంద్రయ్య, రమేష్, సిద్దయ్య, మల్లేష్, లక్ష్మయ్య, మల్లారెడ్డి, రవి, శ్రీనివాస్, నర్సింలు, శివరాములు గౌడ్, రాజు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవా పథంలో నీల రవీందర్ మజ్జిగ వితరణ



( లోకల్ గైడ్ షాద్ నగర్)షాద్ నగర్ ప్రముఖ సామాజికవేత్త నీల రవీందర్ జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పరిగి రోడ్, పోచమ్మ గుడి సమీపంలో సేవా కార్యక్రమాలు మిన్నంటాయి. శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రం వద్ద ఆదివారం భారీ ఎత్తున మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో బాటసారుల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్య సంఘం నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.పాల్గొన్న ప్రముఖులుఈ సేవా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా:ఎల్కుర్తి నారాయణ (ఫరూక్ నగర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు)హన్మారి మురళీధర్ (మాజీ మండల అధ్యక్షులు) ఆర్యవైశ్య సంఘం నాయకులు చెరుకుపల్లి సురేష్, చెరుకుపల్లి శ్రీనివాస్గడ్డం ఆంజనేయులు (సాయి ప్రింటర్స్)ప్రముఖ యోగా గురువు గవయ్య పంతులునాయకులు గార్లపాటి శ్రీనివాస్, శివ కరుణాకర్, గుండ్ల ప్రకాష్, శ్రీకాంత్, ఉప్పల సత్యం, కట్ట పుల్లయ్య నీల సంగమేశ్వర్,తదితరులు పాల్గొన్నారు.వాసవి క్లబ్ సంఘీభావంవాసవి క్లబ్ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు. వాసవి క్లబ్ అధ్యక్షులు గుంత సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గజవాడ యశ్వంత్ రాజ్, కోశాధికారి మరియు యోగ గురువు సోమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో యువకులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఈ వితరణ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నీల రవీందర్ మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, ఆయన సామాజిక సేవలు నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొని బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు.

## బండి సాయి భగీరథ్ ను తక్షణమే అరెస్టు చేసి రిమాండ్ కు పంపాలి.

– బాధిత యువతి కుటుంబానికి రక్షణ కల్పించాలి.

– బి వి హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు డిమాండ్.



లోకల్ గైడ్/బంట్వారం:17 ఏళ్ల మైనర్ బాలికకు మద్యం తాగించి అత్యాచారానికి పాల్పడి ఓ యువతి జీవితంతో చెలగాటమాడిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి నర్సిములు రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు.ఆదివారం రాష్ట్ర కమిటీఆదేశాల మేరకు, కమిటీ పక్షాన, ఆయన మాట్లాడుతూ చట్టం ముందు అందరూ సమానులే అనేవిదంగా రాజ్యాంగబద్ధంగా పోలీసులు వ్యవహరించాలని అన్నారు .బండి సాయి భగీరథ తన తండ్రి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్నాడనే అండదండలతో తాను చదువుకున్న విద్యాసంస్థలలో ర్యాగింగ్ లకు,భౌతిక దాడులకు పాల్పడటం,మద్యం మత్తులో సహా విద్యార్థులపై అరాచకాలు చేయడం పరిపాటిగా మారిందన్నారు.మైనర్ బాలికపై అత్యాచారం చేయడమే కాకుండా తమను హనీ ట్రాప్ చేశారని కేసులు తప్పుదోవ పట్టించడానికి కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారని విమర్శించారు 17 ఏళ్ల మైనర్ యువతీ తన నిండు భవిష్యత్తును పాడు చేస్తున్నాడని మొయినాబాద్ ఫామ్ హౌస్ లో తనకు మద్యం తాగించి మద్యం మత్తులో తనను చాలా రకాలుగా ఇబ్బందులకు గురి చేశాడని తన తల్లితో కలిసి పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుకి వస్తే పోలీసులు గంటల తరబడి నిరీక్షింపజేసి ఫిర్యాదు స్వీకరించారని చెప్పారు, తక్షణమే మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన సాయి భగీరథ పై ఫోక్సో కేసు నమోదు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు.బేటి బచావో బేటి పడావో వంటి అనేక నినాదాలు ఇస్తున్న బిజెపి సంస్కారం రేపిస్టులకు సత్కారాలు చెయ్యటం ,అత్యాచారాలు చేయడంతో వారు మహిళల పట్ల చిత్తశుద్ధి చాటుకుంటున్నారని చెప్పారు, దేశం కోసం ధర్మం కోసం అంటూ దేశ ప్రజలను బుకాయిస్తున్నటువంటి, మతోన్మాదులు మహిళల జీవితాలతో చలగాటమాడుతున్న పరిస్థితిని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. కేంద్ర హోం మంత్రి రాష్ట్ర ప్రభుత్వ నేతలను పోలీసులను ప్రభావితం చేయడమే కాకుండా బాధిత యువతి కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఏద్దేవా చేశారు.ఆ యువతికి ప్రాణహాని పొంచి ఉందని తక్షణమే సాయి భగీరథను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని (బి వి హెచ్ పి ఎస్)రాష్ట్ర కమిటీ పక్షాన డిమాండ్ చేస్తుందన్నారు.సాయి భగీరథను వెంటనే అరెస్ట్ చేయకపోతే సామాజిక ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు, మహిళా సంఘాలను, కలుపుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు,

## ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ శిబిరాలు

## కాసిరెడ్డి గుడాలో మే 10 నుండి జూన్ 10 వరకు కార్యక్రమం

విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్న నిర్వాహకులు




( లోకల్ గైడ్ షాద్ నగర్)ఫరూక్నగర్ మండలం కాశిరెడ్డిగూడ గ్రామంలో ప్రగతి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో "సమ్మర్ క్యాంప్--2026" ఘనంగా ప్రారంభమైంది. గ్రామంలోని విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు డ్యాగ శంకర్, లావణ్య తెలిపారు. విద్యార్థుల్లో విద్యా నైపుణ్యాలు,



వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, సృజనాత్మకత పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు.ఈ సమ్మర్ క్యాంప్‌లో కరాటే, డ్రాయింగ్, డ్యాన్సింగ్, స్పోకెన్ ఇంగ్లీష్ మరియు మ్యాథ్స్ ఫన్ వంటి ప్రత్యేక తరగతులు నిర్వహించబడనున్నాయి. అంతేకాకుండా కథలు, నీతిబోధలు, సృజనాత్మక ఆలోచన, శారీరక మరియు మానసిక ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం మరియు నాయకత్వ లక్షణాలపై కూడా శిక్షణ ఇవ్వబడుతుంది.క్యాంప్ ప్రారంభోత్సవానికి ఉప్పసర్పంచ్ శ్రీశైలం ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధికి ఇటువంటి విద్యా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఆయన అన్నారు. వర్డ్ సభ్యులు లిగారం మల్లేష్, డ్యాగ సునీత పాల్గొని నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు లిగారం నందరాజు, లిగారం రాజశేఖర్, కూసురు కృష్ణయ్య, ప్రగతి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు శ్రీకాంత్, కార్తీక్, శ్రీనాథ్ తో పాటు గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ పిల్లలకు నాణ్యమైన శిక్షణను అందించేందుకు ప్రగతి వెల్ఫేర్ సొసైటీ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని వారు పేర్కొన్నారు.మే 10 నుంచి జూన్ 10 వరకు ఈ శిబిరం నిర్వహించబడుతుంది. ఉదయం 8.00 గంటల నుంచి 11.30 గంటల వరకు, సాయంత్రం 4.00 గంటల నుంచి 6.00 గంటల వరకు తరగతులు జరుగుతాయి. 6 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొనవచ్చు.ఈ వేసవిని ఉపయోగకరంగా మార్చండి -- చదువు, సృజన, సరదాతో ఎదగండి" అనే నినాదంతో నిర్వహిస్తున్న ఈ సమ్మర్ క్యాంప్ గ్రామీణ విద్యార్థులకు ఒక మంచి అవకాశంగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు.

## ప్రధాని మోదీ సభకు భారీగా తరలిన బెజ్జంకి బీజేపీ శ్రేణులు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ మే 10:బెజ్జంకి మండలం నుంచి బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీగా హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ వేదికగా నిర్వహిస్తున్న గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ బహిరంగ సభకు హాజరయ్యేందుకు బయలుదేరారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వ నిధుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. కేంద్రం సహకారం లేకుండా రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కారుతోనే తెలంగాణ అన్ని రంగాల్లో మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.తెలంగాణ అభివృద్ధే భారతీయ జనతా పార్టీ ప్రధాన లక్ష్యమని, రాష్ట్ర ప్రజలు బీజేపీ వైపు ఆకర్షితులవుతున్నారని నాయకులు తెలిపారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా అధికారంలోకి వచ్చేది భారతీయ జనతా పార్టీయేనని ధీమా వ్యక్తం చేశారు.

## కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడిపై కుట్రలు సరైన్ది కాదు బిజెపి రాష్ట్ర నాయకులు బుక్క వేణుగోపాల్.




రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ పై కుట్రపూరితంగా బూటకపు ప్రచారం చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర మునూరుకాపు సంఘం జేఏసీ నాయకులు మండిపడ్డారు. ఆదివారం మున్నూరు కాపు సంఘం నాయకులు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రాష్ట్ర మున్నూరు కాపు సంఘం నాయకులు బుక్క వేణుగోపాల్ బండి సంజయ్ కుమారుడిపై జరుగుతున్న కుట్రలు ఖండించారు. బూటకపు ప్రచారాన్ని ప్రజలు నమ్మకూడదని కోరారు. ఇదీ రాజకీయ కుట్ర భావించాల్సి వస్తుందన్నారు. కేంద్ర సహాయ మంత్రి పై రాజకీయ కక్ష తీర్చుకొనేందుకు ఆడుతున్న నాటకమన్నారు. ఈ కుట్రలను మున్నూరు కాపు సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి కృషి తోనే ప్రతి పెద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు కల సాకారం

కాసులబాద్ గ్రామ మాజీ సర్పంచ్ మోకర్ల గోపాల్

కాస్లాబాద్ గ్రామంలో ఇంటి స్లాబ్ నిర్మాణం పనులు



లోకల్ గైడ్, జిల్లేదు చౌదరి గూడెం :రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కృషి ద్వారానే తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు కల సాకారం అవుతుందని కాసులాబాద్ మాజీ సర్పంచ్ మోకర్ల గోపాల్ అన్నారు. జిల్లేదు చౌదరిగూడ మండల పరిధిలోని కాసులాబాద్ గ్రామంలో ఆదివారం కేశ మోని లక్ష్మమ్మ కు చెందిన ఇందిరమ్మ ఇంటి స్లాబ్ నిర్మాణ పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని వారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు గతంలో ఎప్పుడు లేని విధంగా గ్రామాలలో ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరుతున్నాయని అన్నారు. మరియు కొత్త పథకాలు కూడా అమలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోకర్ల గోపాల్,గ్రామ కమిటీ అధ్యక్షుడు సాలేటి మల్లేష్ ,వార్డ్ సభ్యులు మంచమోని తిరుపతయ్య, మోకార్ల బంటీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కిషన్ నాయక్, చెక్కలి చిన్న, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ జన్మదిన వేడుకలు

భారీగా తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు

తమ అభిమాన నాయకుడు జన్మదిన సందర్భంగా రక్తదానం చేసిన నాయకులు కార్యకర్తలు

తమ అభిమాన నేత కోసం ప్రత్యేక పూజలు

516 పుస్తకాలు అందజేసిన గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మీ నరసింహా రెడ్డి



( లోకల్ గైడ్ షాద్ నగర్)జన హృదయ నేత మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున తరలివచ్చారు. అంజన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో షాద్నగర్ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని, మారుమూల గ్రామీణ ప్రాంతాలను సైతం ఎవరు ఊహించని స్థాయిలో అభివృద్ధి చేసిన ఘనత అంజయ్య యాదవ్ కే దక్కుతుందన్నారు. నిరంతరం ప్రజాక్షేమానికి పరితపించే గొప్ప నాయకుడు అంజయ్య యాదవ్ అంటూ కొనియాడారు. రానున్న రోజుల్లో అంజయ్యయాదవ్ నాయకత్వం రావడం ఖాయమని పలువురు నాయకులు ధీమా వ్యక్తం చేశారు.తమ అభిమాన నాయకుడు జన్మదిన సందర్భంగా రక్తదానం చేసిన నాయకులు కార్యకర్తలుతమ అభిమాన నాయకుడు మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకొని పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు అభిమానులు రక్తదానం చేశారు. తమ అభిమాన నాయకుడు నిండు నూరేళ్ల పాటు ఆయురారోగ్యాలతో ఉండాలని ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. రక్తదానం చేసిన 105 మందికి ప్రశంస పత్రాలను అందజేశారు. నాయకులు, కార్యకర్తలతో కిక్కిరిసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంమాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన నాయకులు కార్యకర్తలతో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం కిక్కిరిసిపోయింది. జై అంజన్న.. అంజన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో పార్టీ కార్యాలయం దద్దరిల్లింది. తమ అభిమాన నాయకుడిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపేందుకు నాయకులు కార్యకర్తలు అభిమానులు పోటీపడ్డారు. గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మీ నరసింహా రెడ్డి 516 పుస్తకాలు అందజేశారు.తమ అభిమాన నేత కోసం ప్రత్యేక పూజలు తమ అభిమాన నేత మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ జన్మదిన సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఫరఖ్ నగర్ మండలం ఉత్తర రామలింగేశ్వర స్వామి దేవాలయం, జానంపేట వెంకటేశ్వర స్వామి దేవాలయం, ఎలికట్ట అంబ భవాని మాత దేవాలయం, చౌదమ్మ గుట్ట వీరాంజనేయ స్వామి దేవాలయం, తుల్జాపూర్ భవాని మాత దేవాలయంతో పాటు నియోజకవర్గం మండలాలలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ అభిమాన నేత ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్ల పాటు సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.




## దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి వివిధ కార్యక్రమాల్లో పాల్గొని నూతన వధూవరులకు ఆశీర్వదించారు



దుబ్బాక లోకల్ గైడ్ మే 10: దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు ఆదివారం వివిధ సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.చేగుంట గోల్డెన్ ఫంక్షన్ హాల్‌లో బేగంపేట గ్రామానికి చెందిన మనుక సుదర్శనం గారి కుమారుని వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ాబీజ చైర్మన్ దౌల్తాబాద్ గొల్లపల్లి కనకయ్య యాదవ్, చేగుంట మండల అధ్యక్షుడు నవీన్, రాయపోల్ మండల అధ్యక్షుడు సుదాకర్, శంకర్ సత్యనారాయణతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.అలాగే



రాయపోల్ మండలంలోని బేగంపేట్ గ్రామానికి చెందిన సుదర్శన్ కుమారుడి వివాహానికి హాజరైన చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారితో పాటు రాయపోల్ మండల అధ్యక్షుడు తప్పెట సుధాకర్, ఉమ్మడి దౌల్తాబాద్--రాయపోల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐలాపురం కనకయ్య యాదవ్, చేగుంట సర్పంచ్ సంద్రుగు సతీష్, వడియారం సర్పంచ్ అంకన్నగారి సాయి కుమార్, చేగుంట మండల అధ్యక్షుడు నవీన్ తదితరులు పాల్గొన్నారు.దౌల్తాబాద్ మండలం ఎ== గార్డెన్‌లో నిర్వహించిన పంజాల వెంకటమ్మ--యాదయ్య గౌడ్ గార్ల కుమారుడి వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అదేవిధంగా దౌల్తాబాద్ మండల కేంద్ర పరిధిలో నిర్వహించిన "శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి" 5వ వార్షికోత్సవ బోనాల మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కడెంపల్లి వినయ్ గౌడ్ దశదిన కర్మ

హాజరై నివాళులర్పించిన ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్



( లోకల్ గైడ్ షాద్ నగర్)కొత్తూర్ మున్సిపాలిటీకి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి సదానందం గౌడ్ కుమారుడు వినయ్ గౌడ్ దశదిన కర్మకు ఎమ్మెల్సీ నాగరికుంట నవీన్ కుమార్ రెడ్డి హాజరై ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబం సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీటీసీ రాజేందర్ గౌడ్,యువ నాయకుడు శివ చారి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పరిశీలించిన ఎమ్మెల్యే..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని1వ డివిజన్ రాజీవ్ నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతు రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల హైదరాబాద్ లో హౌసింగ్ ఎండి అధికారులతో ఇందిరమ్మ ఇండ్లపై,డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల గురించి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సమావేశం నిర్వహించారని తెలిపారు.మంచిర్యాల నియోజకవర్గంలో అప్పుడన్న ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించారు కానీ ఆ ఇండ్లకు మంచి నీళ్లు,రోడ్డులు,ఎలాంటి సౌకర్యాలు లేవని మంత్రికి స్పష్టంగా వివరించారు అని అన్నారు.మంత్రి కూడా సానుకూలంగా స్పందించి తప్పకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారన్నారు.అందుకే హౌసింగ్,రెవెన్యూ,మున్సిపల్ అధికారులతో కలిసి సందర్శించినట్లు తెలిపారు.మరో 3నెలల తరువాత లక్కీ డ్రా సిస్టంతో అర్హులైన లబ్ధిదారులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇస్తామని ఎమ్మెల్యే తెలిపారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు అర్హులైన లబ్ధిదారుల దగ్గర ఎవరైనా డబ్బులు తీసుకుంటే మాత్రం సహించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్,మేయర్ ధర్ని మధుకర్,డిప్యూటీ మేయర్ సల్ల రమ్య,పలువురు కార్పొరేటర్లు,సంబంధిత అధికారులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్నానానికి వెళ్లి గల్లంతు.. గోదావరిలో ఇద్దరి మృతదేహాలు లభ్యం





ములుగు జిల్లా, కన్నాయిగూడెం : లోకల్ గైడ్ :ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం పరిధిలోని లక్ష్మీపురం గ్రామం సమీప గోదావరి నదిలో ఈతకు వెళ్లిన ఇద్దరు యువకులు మృతి చెందిన విషాద ఘటన ఆదివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నరేష్ (ఆర్ఎంపీ వైద్యుడు), పండు, సంపత్ కలిసి గోదావరిలో స్నానానికి వెళ్లగా ప్రమాదవశాత్తు నరేష్, పండు నీటిలో గల్లంతయ్యారు. అయితే సంపత్ చాకచక్యంగా ఒడ్డుకు చేరుకుని బంధువులకు, పోలీసులు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మత్స్యకారుల బోట్ల సహాయంతో గజ ఈతగాళ్లు, జాలర్లతో గాలింపు చర్యలు చేపట్టారు. కొద్దిసేపటి అనంతరం నరేష్, పండు మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతుడు నరేష్ లక్ష్మీపురంలో ఆర్ఎంపీ వైద్యుడిగా పనిచేస్తుండగా, పండు అతని అక్క కుమారుడని స్థానికులు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## జిల్లాలో 954. 63 కోట్ల రూపాయల విలువచేసే

### 3 లక్షల 99.593 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం.

### నల్లగొండ జిల్లా కలెక్టర్ బడుగుల. చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .మే 10. (లోకల్ గైడ్). రబీ ధాన్యం కొనుగోలు లో భాగంగా జిల్లాలో ఇప్పటివరకు 954.63 కోట్ల రూపాయల విలువ చేసే 3 లక్షల 99,593 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఇప్పటివరకు 6 లక్షల 59 వేల 596 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చినట్లు ఆయన వెల్లడించారు. కొనుగోలు చేసిన ధాన్యంలో 3 లక్షల 97,616 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లులకు రవాణా చేసినట్లు పేర్కొన్నారు. 644 కోట్ల రూపాయల విలువచేసే 2 లక్షల 69 వేల 730 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ట్యాబ్ ఎంట్రీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ధాన్యం అమ్మిన రైతులకు చెల్లింపులలో భాగంగా 30 వేల 167 మంది రైతులకు 558.94 కోట్ల రూపాయలను చెల్లించినట్లు కలెక్టర్ వివరించారు .రబీ ధాన్యం కొనుగోలు పై ప్రతిరోజు క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, మిల్లర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షిస్తున్నామని, అంతేకాక సమీక్ష సమావేశాలు,టెలికాన్ఫరెన్స్, వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహిస్తున్నామని, ధాన్యం రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటున్నామని, అలాగే కొనుగోలు కేంద్రాలలో జాప్యం జరగకుండా అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఎప్పటికప్పుడు లారీలు, హమాలీ, ధాన్యాన్ని తరలించడం వంటి వాటిపై ప్రత్యేక దృష్టికి కేంద్రీకరించినట్లు కలెక్టర్ వెల్లడించారు.

## సంస్కారాల సందడిలో మదర్స్ డే మాధాపూర్‌లో ఆకట్టుకున్న చిన్నారుల ప్రదర్శనలు



లోకల్ గైడ్ మాదాపూర్ : మాధాపూర్‌లోని స్మార్ట్ పర్ల్స్ ప్రీ స్కూల్‌లో ఆదివారం మదర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సమ్మర్ క్యాంప్ విద్యార్థులతో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిన్నారులు నృత్యాలు, పాటలు, వినోదాత్మక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ముఖ్యంగా నిర్వహించిన పాదపూజ కార్యక్రమం తల్లిదండ్రులను భావోద్వేగానికి గురిచేసింది. పిల్లలు తమ తల్లిదండ్రులకు పాదాభివందనం చేసి ఆశీర్వాదాలు తీసుకోవడం అందరినీ కట్టిపడేసింది. భారతీయ సంస్కృతి, కుటుంబ విలువలు పిల్లలకు నేర్పించే ప్రయత్నం అభినందనీయమని తల్లిదండ్రులు ప్రశంసించారు. పల్లేరుమూడి సత్యవతి, పల్లేరుమూడి వరలక్ష్మి, అరుణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఆటో బోల్తా పడి వివాహిత మృతి.

### - భర్త నిర్లక్ష్యపు డ్రైవింగ్‌తోనే తన కూతురు మృతి.

- పెద్దేముల్ పోలీస్ స్టేషన్‌లో మృతురాలి తండ్రి ఫిర్యాదు.



లోకల్ గైడ్/తాండూర్: ఆటో బోల్తా పడి వివాహిత మృతి చెందిన ఘటన వికారాబాద్ జిల్లా, పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చైతన్య నగర్ గ్రామ శివారులో ఆదివారం చోటు చేసుకుంది. ఈ ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఎస్సై ప్రశాంత్ వర్ధన్ తెలిపిన వివరాల ప్రకారం...పెద్దేముల్ మండలం మాన్సాన్‌పల్లి గ్రామానికి చెందిన అంగోత్ నందిని (23) తన భర్త మెగావత్ సురేష్‌తో కలిసి ఆటోలో తాండూర్‌కు వెళు ్తండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. నందిని, సురేష్ ఇరువురికి గత మూడు సంవత్సరాల క్రితం వివాహం అయింది. ప్రస్తుతం దంపతులు ఇరువురు హైదరాబాద్‌లోని కాళీమందిర్ ప్రాంతంలో నివాసముంటున్నారు.వీళ్లకు ఒక కుమారుడు ఉన్నాడు. ఇంట్లో ఫంక్షన్ నిమిత్తం ఈ నెల 8న రాత్రి మాన్సాన్‌పల్లికి వచ్చారు. మరుసటి రోజు మధ్యాహ్నం షాపింగ్ కోసం ఆటోలో తాండూర్‌కు బయలుదేరారు. చైతన్య నగర్ శివారుకు చేరుకోగానే సురేష్ ఆటోను అతివేగంగా, నిర్లక్ష్యంగా నడపడంతో వాహనం అదుపుతప్పి బోల్తా పడింది.ఈ ప్రమాదంలో నందినికి తీవ్ర గాయాలు కాగా అధిక రక్తస్రావం జరిగింది. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అనంతరం మెరుగైన చికిత్స కోసం వికారాబాద్‌లోని ఈశా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ నందిని మృతి చెందింది. ఈ నేపథ్యంలో మృతురాలి తండ్రి అంగోత్ నారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు భర్త మెగావత్ సురేష్‌పై కేసు నమోదు చేసి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం. ప్రశాంత్ వర్ధన్ తెలిపారు.

## బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఎంతో కృషి చేశారు.

ఘనంగా పుట్టినరోజు వేడుకలను

జరుపుకున్న బి ఆర్ఎస్ పార్టీ నాయకులు.

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పై అభిమానాని చాటిన గ్రీన్ ఛాలెంజ్ మండల కో ఆర్డినేటర్ వినోద్ నాయక్.

ముఖ్య అతిథిగా పాల్గొన్న

బీఅర్ ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హాఫీజ్



లోకల్ గైడ్,జిల్లేడు చౌదరిగూడెం.:బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఎంతో కృషి చేశారని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొనియాడారు.మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ జన్మదిన వేడుకలను జిల్లేడు చౌదరిగూడెం మండల పరిధిలోని చింతకుంట తండా గ్రామపంచాయతీ గోలబండ తాండ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. గ్రీన్ చాలెంజ్ మండల కోఆర్డినేటర్ వినోద్ నాయక్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హాఫీజ్ పాల్గొని మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనునిత్యం కృషి చేస్తున్న నేత మాజీ ఎమ్మెల్యే అని కొనియాడారు. ఆయనపై యువకులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం, అభిమానం చూపించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ లు చింతకుంట తండా దేవి రాంచరణ్, ముష్టిపల్లి కన్న జంగయ్య,ఉప సర్పంచ్ లు కన్న మల్లేష్, ధీమా గణేష్,జె గబ్రు,మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ సత్య ప్రమోద్,పడకంటి వెంకటేష్, కోండి యాదయ్య, క్యాత్రమోని నర్సింలు, బాసు నరసింహులు, సంజీవ్ రెడ్డి,మొతిల్ నాయక్, శివరాజ్,నీల్యానాయక్,రమేష్, జంగీర్,యువ నాయకులు చెందు, మల్లేష్,కన్న మల్లేష్, సురేష్,దశరథ్ నాయక్,సేవ్యానాయక్, శంకర్ నాయక్, విశాల్,శ్రీను,గోపాల్, నరేష్, మండల మాజీ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ సత్యం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. మే 10: (లోకల్ గైడ్).కారు నిర్లక్ష్యంగా నడపడంతో జరిగినరోడ్డు



ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన ఆదివారం నల్లగొండ మండలంలోని చందనపల్లి గ్రామ సమీపంలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నకిరేకల్ మండలం నోముల గ్రామానికి చెందిన



జాల రామలింగయ్య (46) నల్లగొండలో తాపీ మేస్త్రీగా పనిచేస్తున్నాడు. పనిలో భాగంగా ఆదివారం సాయంత్రం సమయంలో మృతుడు రామలింగయ్య తన ఆటోలో నకిరేకల్ నుండి నల్లగొండకు వస్తుండగా చందనపల్లి వైన్స్ సమీపంలోకి రాగానే ముందు వెళ్తున్న కారు డ్రైవర్ నిర్లక్ష్యంగా అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో వెనుకనుండి వస్తున్న ఆటో అదుపుతప్పి కారును ఢీకొని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో జాల రామలింగయ్యకు తీవ్రగాయాలు కాగా ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. దీంతో నల్లగొండ రూరల్ ఎస్ఐ డీ.సైదాబాబు సంఘటన స్థలానికి చెరుకుని బార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బీసీ డిమాండ్లను ప్రశ్నిస్తే అరెస్టులా?

### -అరెస్టులతో భయపడే ప్రసక్తే లేదు..బేరి రామచంద్ర యాదవ్

### -బిసిల పది ప్రధాన డిమాండ్లు ప్రధానికి వినతి






శేరిలింగంపల్లి, మే 10 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): బీసీల న్యాయ మైన డిమాండ్ల కోసం ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేయడం సరికాదని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ అన్నారు. బీసీ డిమాండ్లు, జనగణనలో కులగణన చేపట్టాలని, బీసీ రక్షణ చట్టాలను అమలు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీకు బహిరంగ లేఖ రాస్తే అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన మండిపడ్డారు. మూడోసారి ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా తెలంగాణ పర్యటనకు వస్తున్న నరేంద్ర మోడీకి బీసీల సమస్యలపై పది ప్రధాన డిమాండ్లతో బహిరంగ లేఖ అందజేసినట్లు తెలిపారు. ప్రజాస్వామ్యం లో తమ హక్కుల కోసం ప్రశ్నించడం తప్పేమిటని ఆయన ప్రశ్నించారు. బీసీల న్యాయమైన డిమాండ్లకు కేంద్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే పరిష్కారం చూపాలని ఆయన కోరారు. బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాల ని, తెలంగాణలో ఆమోదించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చి అమలు చేయాలని బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచంద్ర యాదవ్ డిమాండ్ చేశారు. జన గణనలో కులగణన చేపట్టాలని, బీసీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, కేంద్రంలో ప్రత్యేక బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా బీసీ రక్షణ చట్టం తీసుకురావడం, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పునఃసమీక్ష, రోహిణి కమిషన్ అమలు, ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించడం, క్రిమిలేయర్ రద్దు చేయడం, ఉన్నత న్యాయస్థానాలలో బీసీలకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని ప్రధాని నరేంద్ర మోడీను కోరారు.

## మదినగూడలో ఘనంగా నాభిశిల ప్రథమ వార్షికోత్సవం

### -డప్పు చప్పుళ్ల మధ్య బోనాల ఊరేగింపు.. ప్రత్యేక పూజల్లో భారీగా పాల్గొన్న మహిళలు





శేరిలింగంపల్లి, మే 10 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి మండలంలోని మదినగూడ గ్రామంలోని నాభిశిల (బొడ్రాయి) ప్రథమ వార్షికోత్సవాన్ని ఆదివారం గ్రామస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, మూలమంత్ర హోమం, రుద్ర హోమం, 21 కలశాలతో అభిషేకం, అర్చన, నైవేద్యం, తీర్థప్రసాదాల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ నడిబొడ్డున ఉన్న బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గ్రామస్తులు డప్పు చప్పుళ్ల మధ్య బోనాలను ఊరేగింపుగా తీసుకువచ్చి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో సహస్ర ఘటాభిషేకం, క్షీరాభిషేకం నిర్వహించి వార్షికోత్సవ పూజలను వైభవంగా కొనసాగించారు. గ్రామ ప్రజలు ఆయురా రోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని ప్రార్థించారు. అలాగే ప్రకృతి వైపరీత్యాల నుంచి గ్రామాన్ని కాపాడాలని ప్రత్యేకంగా వేడుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కొబ్బరికాయలు కొట్టి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యక్తికి బండి సదానందం ఆర్థిక సహాయం..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)మందమర్రి పట్టణంలోని 24వ వార్డు ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన అల్లంల నాగేష్ కిడ్నీల ప్రాబ్లంతో డయాలసిస్ చేసుకోవడానికి డబ్బులు లేక ఇంటి దగ్గరే ఉంటు అనేక సమస్యలతో బాధపడుతు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు.విషయం తెలుసుకున్న అఖిల భారత యాదవ మహాసభ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బండి సదానందం యాదవ్ ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి10వేల రూపాయలు అందజేసి,వాహనం మాట్లాడి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలించారు.సమస్యను పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ,కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ ల దృష్టికి తీసుకువెళ్లి ముందు ముందు ఏమైనా అవసరం ఉంటే సంప్రదించినట్లైతేవారి దృష్టికి తీసుకెళ్లి వారి ద్వారా సాయం అందేవిధంగా కృషి చేస్తానని చెప్పి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## నేడు కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం

హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,మే10(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టేందుకు హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.అదేవిధంగా, కుడా కార్యాలయం సమీపంలోని హనుమకొండ ఆర్డీవో కార్యాలయం, పరకాల ఆర్డీవో కార్యాలయాల్లో కూడా ప్రజావాణి కార్యక్రమం, నిర్వహించబడుతుందని తెలిపారు. ఆయా కార్యాలయాల్లో రెవెన్యూ డివిజనల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.రెవెన్యూ డివిజన్ల పరిధిలోని ప్రజలు తమ సమస్యలను సంబంధిత ఆర్డీవో కార్యాలయాల్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వినిపించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## మాదిగ మహాశక్తి సభను విజయవంతం చేయండి

### --మాదిగ మహాశక్తి కోర్ కమిటీ మెంబర్ ఆసంపల్లి శ్రీనివాస్




పెద్దపల్లి , మే10:(లోకల్ గైడ్ )ఈనెల 17న జిల్లా కేంద్రంలో నిర్వహించే పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి మాదిగ మహాశక్తి సభను విజయవంతం చేయాలని మాదిగ మహాశక్తి కోర్ కమిటీ మెంబర్ ఆసంపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మెజార్టీ ప్రజలు మాదిగలే ఉన్నా, రాజకీయంగా, సామాజికంగా అణదొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు మాదిగలను చిన్నచూపు చూస్తూ తొక్కివేస్తున్నాయని, అందుకే మాదిగలను అన్ని రంగాల్లో రాణించేలా చైతన్యం చేసేందుకు 'మాదిగ శక్తి 'ని ఏర్పాటు చేశామన్నారు. ప్రతి అసెంబ్లీలో సుమారు 50వేల మంది మాదిగలు ఉన్నారని, మాదిగలను గుర్తించే పార్టీలకు ఓటు వేస్తామని, మాదిగలను వ్యతిరేకించే పార్టీలను తరిమికొడుతామన్నారు. మాదిగలమందరిని ఏకం చేసి, మాదిగల ఓటు మాదిగలకే అనే నినాదంతో వచ్చే ఆదివారం 17న ఏంబీ గార్డెన్‌లో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సభను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు ముఖ్య అతిథిగా హాజరైతున్నారని తెలిపారు. ఆ రోజు మాదిగ సామాజికవర్గంలో వివిధ రంగాల్లో రాణించిన ఉద్యోగులు, సామిజకవేత్తలు, విద్యార్థులను సత్కరిస్తామన్నారు. కావున మాదిగ శక్తి మహాసభకు పార్లమెంట్ పరిధిలోని ప్రతి గ్రామం నుంచి పెద్ద ఎత్తున మాదిగలు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం వైస్ ప్రెసిడెంట్ మామిడిపల్లి బాపయ్య, కుక్క ఆశోక్, కొంకటి లింగమూర్తి, ఏఐఎఫ్‌బీ పార్టీ నాయకులు కుక్క శ్రావణ్‌కుమార్, మైస రాజేష్; ఆర్నకొండ వెంకన్న, శ్రావణ్, విజయ్, శ్రీనాథ్, తిరుమల్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తరుగు పేరుతో రైతుల శ్రమను దోచుకుంటున్నారు..
### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్...



అశ్వరావుపేట ఆర్ సి /మే 10(దమ్మపేట స్థానిక మార్కెట్ యాడ్ లో అకాల వర్షాలకు ఆరుగాలం కష్టపడ్డ రైతన్న ధాన్యం తడిసి ముద్దవుతుందని సకాలంలో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు సరైన నిర్ణయం తీసుకుని రైతు దగ్గర నుంచి కొనుగోలు చేసి ఉంటే రైతులకు ఈ కష్టం ఉండేది కాదని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్ అన్నారు. ఆదివారం మార్కెట్ యార్డ్ సందర్శించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యం కల్లాల నుండి మార్కెట్ యార్డ్ వచ్చే లోపు నిర్ణయం తీసుకోకుండా అనేక కొలతలతో పరిపరి విధాలుగా ఆలోచించి సమస్యను నాన్చటంవలనే మార్కెట్ యార్డులో రైతులు గాలి దుమ్ముకు అకాల వర్షాలకు రైతులు చిగురుటాకుల వణుకుతున్నారని అన్నారు. మార్కెట్ యార్డులో గోడౌన్స్ పైరేకుల నుండి వర్షపు నీరు ఒకేసారి కింద పడటం మూలంగా ఆ వరదకు రైతుల ధాన్యం కుప్పలు తడిసి మద్దె కొట్టుకుపోతున్నాయని అన్నారు. గోడౌన్ సూరూ రేకులకు పైపులు జత చేయక పోవడం వలన మార్కెట్ యార్డులు అకాల వర్షాలకు రైతులు ఇబ్బందులు పడుతున్నారని,గోడౌన్ సూరూ రేకులకు పైపులు అమర్చాలని రైతుల దగ్గర నుండి అదనంగా 5 కేజీలు తరుగు తేమ పేరుతో తీసుకోవడం రైతుల శ్రమను దోచుకోవడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు రైతులు సత్యనారాయణ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కొడ్లు వెంటనే రద్దు చేయాలి...
### లేబర్ కోడ్ గెజిట్ పత్రాలు దగ్ధం...




అశ్వరావుపేట ఆర్ సి/మే 10:కార్మిక చట్టాలను అమలు చేయకుండా పారిశ్రామిక వేత్తలకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరించి నూతన లేబర్ కోడ్లు తీసుకువచ్చిందని వెంటనే లేబర్ కోడ్ లును రద్దు చేయాలని లేబర్ కోడ్ ల రూల్స్ గెజిట్ ప్రతులను ఆదివారం స్థానిక సెంటర్లో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు కార్మిక లేబర్ కోడ్ లు దేశ కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేస్తుందని అన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు విలువడిన వెంటనే ఈ నిబంధనలను నోటిపై చేసిందని లేబర్ కోడ్ లు రద్దయ్యేంతవరకు అలుపెరగని ఉద్యమాలు నిర్వహించవలసిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు కోటేశ్వరరావు ధర్మ కార్తీక్ ప్రసాద్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాటను మరోసారి నిలబెట్టుకున్న బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి



ఆత్మకూరు మండల ప్రతినిధి/మే 10వనపర్తి జిల్లా ఆత్మకూరు మున్సిపల్ మండల కేంద్రంలో సర్పంచ్ ఎన్నికలు మరియు మున్సిపాలిటీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే స్వంత నిధులతో హైమాస్ లైట్స్ ఎపిస్తానని మాట ఇచ్చిన బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ...ఆత్మకూర్ మున్సిపాలిటీలోని 6వ వార్డు అభ్యర్థిగా బీజేపీ తరపున పోటీచేసిన శ్రీ పుల్లరి భరత్ తరపున ప్రచారం చేసిన బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి భరత్ ని కౌన్సిలర్ గా గెలిపిస్తే స్వంత నిధులతో హైమాస్ లైట్ ఎపిస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఆదివారం 6వ వార్డులో ఐమాక్స్ లైట్లు వేస్తున్నారు. అదేవిదంగా ఉట్కూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామ సర్పంచ్ గా నఐమాక్స్ ని గెలిపించినందుకు బీజేపీ సీనియర్ నాయకులు శ్రీ ఉట్కూర్ భాస్కర్ అన్నగారి కోరికమేరకు నిన్న కొత్తపల్లి గ్రామంలో హైమాస్ లైట్ ఫిట్టింగ్ చేయించారు. తరువాత మక్తల్ మండలంలోని ఉప్పర్ పల్లి గ్రామంలో నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాంరెడ్డి కోరికమేరకు నిన్న హైమాస్ లైట్ ఏపించిన బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డికి అభినందనలు తెలిపిన ఆయా గ్రామస్థులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ స్వంత నిధులతో మూడు మండలాల్లో నూతనంగా అమర్చిన ఆకాశదీపాలను త్వరలోనే బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి చేత ప్రారంభిస్తామని బీజేపీ నాయకులు తెలిపారు.

## లంచాల లావాదేవీల్లో మునిగిన రెవెన్యూ వ్యవస్థ?”




### కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో భూమి సమస్యలతో రైతుల ఆవేదన -- కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న నిరుపేదలు

### దరఖాస్తులు పేరుకుపోతున్నా పరిష్కారం లేదనే రైతుల వేదన

### భూ సమస్యలపై స్పందన లేకపోవడంతో అధికార వ్యవస్థపై పెరుగుతున్న అసంతృప్తి

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా మే 10కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా జిల్లాలో రెవెన్యూ కార్యాలయాల పనితీరుపై రైతుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. భూమి సమస్యల పరిష్కారం కోసం నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నప్పటికీ తమ సమస్యలకు పరిష్కారం కనిపించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూ రికార్డుల సవరణలు, పాస్‌బుక్లు, వారసత్వ నమోదు, సర్వేలు, హద్దుల వివాదాలు, భూ ఆక్రమణలు వంటి అనేక సమస్యలతో రైతులు రెవెన్యూ కార్యాలయాలను ఆశ్రయిస్తున్నా, పనులు ఆశించిన వేగంతో జరగడం లేదని అంటున్నారు.జిల్లాలోని పలు మండలాల్లో రెవెన్యూ కార్యాలయాల ఎదుట రైతుల రాకపోకలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్యాలయాల వద్ద కూర్చుని అధికారులను కలిసేందుకు ప్రయత్నిస్తున్నా, చివరకు నిరాశతో వెనుదిరగాల్సి వస్తోందని రైతులు చెబుతున్నారు. “దరఖాస్తులు ఇస్తే స్వీకరిస్తున్నారు... కానీ తర్వాత ఎలాంటి స్పందన ఉండడం లేదు” అనే మాట ఇప్పుడు అనేక గ్రామాల్లో వినిపిస్తోంది.“భూమి కోసం పోరాటం... రైతుల జీవితమే కార్యాలయాల చుట్టూ”వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న పేద రైతులకు భూమి అనేది జీవనాధారం. అలాంటి భూములకు సంబంధించిన సమస్యలు పరిష్కారం కాకపోవడం వల్ల రైతులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని గ్రామస్థులు చెబుతున్నారు.కొంతమంది రైతులు తమ భూముల రికార్డులు ఆన్‌లైన్‌లో కనిపించడం లేదని, మరికొందరి పేర్లు తప్పుగా నమోదయ్యాయని చెబుతున్నారు. వారసత్వ హక్కుల నమోదు కోసం నెలల తరబడి తిరుగుతున్నా ఫలితం కనిపించడం లేదని పలువురు రైతులు వాపోతున్నారు.భూమి సర్వేలు ఆలస్యం కావడం, ఫైళ్లు ఒక టేబుల్ నుంచి మరో టేబుల్‌కు తిరుగుతుండటం, అధికారులను కలవడానికి రోజులు వేచి ఉండాల్సి రావడం రైతులను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.“ఒక సమస్య పరిష్కారం కోసం పది సార్లు కార్యాలయానికి వెళ్లాల్సి వస్తోంది. ప్రయాణ ఖర్చులు, పనులు మానేసి తిరగడం... చివరకు ఫలితం మాత్రం కనిపించడం లేదు” అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.“దరఖాస్తులు పెరుగుతున్నాయి... స్పందన మాత్రం కనిపించడం లేదు”జిల్లాలోని రెవెన్యూ కార్యాలయాల్లో భూమి సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు పెద్ద సంఖ్యలో పేరుకుపోతున్నాయని సమాచారం. రైతులు తమ సమస్యలను వివరిస్తూ ఎన్నోసార్లు వినతిపత్రాలు సమర్పిస్తున్నా, వాటి పరిష్కారంలో వేగం కనిపించడం లేదని అంటున్నారు.ప్రజావాణి కార్యక్రమాలు, మండల స్థాయి సమావేశాలు, జిల్లా స్థాయి వినతుల ద్వారా రైతులు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నా, పరిస్థితిలో పెద్దగా మార్పు కనిపించడం లేదని రైతులు చెబుతున్నారు.“ప్రతి సారి ‘చూస్తాం’, ‘పరిశీలిస్తాం’ అంటున్నారు... కానీ మా సమస్య మాత్రం అలాగే ఉంది” అని రైతులు అంటున్నారు.భూ వివాదాలు -- గ్రామాల్లో పెరుగుతున్న ఉద్రిక్తతభూములకు సంబంధించిన వివాదాలు గ్రామాల్లో ఉద్రిక్త పరిస్థితులకు దారితీస్తున్నాయని ప్రజలు చెబుతున్నారు. హద్దుల సమస్యలు, పాత రికార్డుల్లో పొరపాట్లు, వారసత్వ హక్కుల వివాదాలు, భూ ఆక్రమణల అంశాలు అనేక కుటుంబాల్లో కలహాలకు కారణమవుతున్నాయని అంటున్నారు.సమస్యలు త్వరగా పరిష్కారం కాకపోవడం వల్ల రైతులు కోర్టుల దారి పడాల్సి వస్తోందని గ్రామస్థులు చెబుతున్నారు. దీనివల్ల ఆర్థికంగా బలహీనమైన కుటుంబాలు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొంటున్నారు.




#### “పేద రైతు మాట వినేవారు ఎవరూ లేరా?”

గ్రామీణ ప్రాంతాల్లో నివసించే చిన్న, సన్నకారు రైతులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నా, సరైన స్పందన అందడం లేదనే భావన వ్యక్తమవుతోంది.కొంతమంది రైతులు మాట్లాడుతూ, “పెద్దవాళ్ల పనులు త్వరగా జరుగుతున్నాయి... కానీ పేద రైతు తిరిగితే మాత్రం ఫైల్ కదలడం లేదు” అని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.రైతులు తమ భూమి సమస్యల పరిష్కారం కోసం అప్పులు చేసి ప్రయాణాలు చేస్తున్నారని, రోజువారీ కూలి పనులు మానేసి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని గ్రామస్థులు చెబుతున్నారు.భూ ఆక్రమణలపై గ్రామాల్లో ఆందోళనకొన్ని ప్రాంతాల్లో భూములపై వివాదాలు పెరుగుతున్నాయని రైతులు చెబుతున్నారు. ప్రభుత్వ భూములు, పేద రైతుల భూములపై వివాదాలు నెలకొంటున్నాయని అంటున్నారు.భూ రికార్డుల స్పష్టత లేకపోవడం వల్ల సమస్యలు మరింత క్లిష్టంగా మారుతున్నాయని గ్రామస్థులు పేర్కొంటున్నారు. గ్రామాల్లో హద్దుల గుర్తింపు, సర్వేలు, రికార్డుల సవరణలు త్వరగా పూర్తి చేయాలని రైతులు కోరుతున్నారు.రెవెన్యూ కార్యాలయాల్లో పెరుగుతున్న రద్దీజిల్లాలోని తహసీల్దార్ కార్యాలయాలు, మండల రెవెన్యూ కార్యాలయాల్లో ప్రజల రద్దీ పెరుగుతోంది. ఉదయం నుంచే రైతులు క్యూల్లో నిలబడాల్సి వస్తోందని చెబుతున్నారు.ధరణి సమస్యలు, పాస్‌బుక్ మార్పులు, వారసత్వ నమోదు, పంట భూముల వివరాలు, సర్వేలు వంటి అంశాల కోసం పెద్ద సంఖ్యలో రైతులు కార్యాలయాలను ఆశ్రయిస్తున్నారు. కానీ సిబ్బంది కొరత, సాంకేతిక సమస్యలు, ఫైళ్ల పెండింగ్ కారణంగా పనులు ఆలస్యమవుతున్నాయని తెలుస్తోంది.“రైతు తిరుగుడు ఆగాలంటే పరిపాలన మారాలి”సామాజిక కార్యకర్తలు చెబుతున్నదేమిటంటే, రెవెన్యూ వ్యవస్థలో పారదర్శకత, వేగవంతమైన సేవలు అత్యంత అవసరమని అంటున్నారు. భూమి సమస్యలు రైతుల జీవనాధారానికి సంబంధించినవిగా ఉండటంతో వాటి పరిష్కారంలో ఆలస్యం జరగకూడదని సూచిస్తున్నారు.గ్రామస్థాయిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని వారు కోరుతున్నారు.జిల్లా అధికారుల జోక్యం కోరుతున్న రైతులుఈ నేపథ్యంలో కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా రైతులు జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యక్షంగా జోక్యం చేసుకోవాలని కోరుతున్నారు.పెండింగ్‌లో ఉన్న భూమి సమస్యలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించాలని, ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, రైతులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.రెవెన్యూ కార్యాలయాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని, గ్రామాల్లో ప్రత్యేక సమస్య పరిష్కార కార్యక్రమాలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.“భూమి రైతుకు బతుకు... ఆ బతుకును కాపాడాలి”రైతుల మాటల్లో ఇప్పుడు ఒకే ఆవేదన వినిపిస్తోంది -- “భూమి మా జీవితం... ఆ సమస్య పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రావొద్దు.”వ్యవసాయాధారిత జిల్లాల్లో రెవెన్యూ వ్యవస్థ రైతులకు భరోసా కల్పించేలా ఉండాలని, భూమి సమస్యలు త్వరగా పరిష్కారం కావాలని ప్రజలు ఆశిస్తున్నారు.ప్రజలకు చేరువగా ఉండే పరిపాలన, వేగవంతమైన సేవలు, పారదర్శక వ్యవస్థ అమలైతేనే రైతుల కష్టాలు తగ్గుతాయని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.

## “గ్రామాల గుండెల్లో గుసగుసలు... పంచాయతీల్లో పారదర్శకత ఎక్కడ?”

### ఉమ్మడి ఆదిలాబాద్‌లో గ్రామపంచాయతీల పనితీరుపై ప్రజల్లో అసంతృప్తి

### కాగితాలపై అభివృద్ధి... గ్రామాల్లో మాత్రం సమస్యలే!

### ఆర్టీఐ దరఖాస్తులకు పూర్తి సమాచారం లేదనే చర్చ -- అధికార యంత్రాంగం స్పందించాలని ప్రజల విజ్ఞప్తి




ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మే 10 ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా మరియు మంచిర్యాల జిల్లా పరిధిలోని పలు గ్రామపంచాయతీల పనితీరుపై గ్రామస్థుల్లో తీవ్ర చర్చ కొనసాగుతోంది. గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులు ప్రజలకు పూర్తి స్థాయిలో ఉపయోగపడుతున్నాయా అనే ప్రశ్న ఇప్పుడు గ్రామాల్లో ప్రధాన చర్చనీయాంశంగా మారింది. గ్రామాల్లో మౌలిక వసతుల పరిస్థితి, అభివృద్ధి పనుల అమలు, ప్రజలకు అందాల్సిన సేవల విషయంలో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు విడుదల చేస్తోంది. గ్రామాల్లో సీసీ రోడ్లు, తాగునీటి సదుపాయాలు, డ్రైనేజీలు, పారిశుధ్య కార్యక్రమాలు, హరితహారం, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, పంచాయతీ భవనాల నిర్మాణం వంటి పనులకు నిధులు కేటాయిస్తోంది. అయితే కొన్ని గ్రామాల్లో ఆ పనుల పురోగతి ఆశించిన స్థాయిలో కనిపించడం లేదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.గ్రామాల్లో రోడ్లు దెబ్బతిన్న స్థితిలో ఉండటం, డ్రైనేజీలు సరిగా పనిచేయకపోవడం, వీధి దీపాలు వెలగకపోవడం వంటి సమస్యలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. “అభివృద్ధి పనులు జరిగాయని చెబుతున్నారు... కానీ గ్రామంలో మార్పు కనిపించడం లేదు” అనే అభిప్రాయం అనేక గ్రామాల్లో వినిపిస్తోంది.“కాగితాల్లో అభివృద్ధి... గ్రామాల్లో మాత్రం అదే పరిస్థితి”ప్రభుత్వం ప్రతి సంవత్సరం గ్రామాల అభివృద్ధి కోసం భారీగా నిధులు విడుదల చేస్తున్నప్పటికీ, గ్రామాల్లో పరిస్థితి పూర్తిగా మారలేదని ప్రజలు భావిస్తున్నారు. కొన్ని చోట్ల పనులు ప్రారంభమై మధ్యలోనే నిలిచిపోయాయని, మరికొన్ని చోట్ల పనులు పూర్తయ్యాయని రికార్డుల్లో ఉన్నా వాస్తవంగా మాత్రం పూర్తి స్థాయిలో కనిపించడం లేదని గ్రామస్థులు చెబుతున్నారు.గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించిన కొద్ది రోజులకే పగుళ్లు రావడం, వర్షాలకు దెబ్బతినడం వంటి పరిస్థితులు కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థలు సరిగా లేకపోవడం వల్ల వర్షాకాలంలో గ్రామాల్లో మురుగు నీరు నిల్వ ఉండే పరిస్థితి నెలకొంటోందని అంటున్నారు.తాగునీటి సదుపాయాల విషయంలో కూడా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. మోటార్లు తరచూ పనిచేయకపోవడం, పైప్‌లైన్ల మరమ్మతులు ఆలస్యం కావడం వంటి సమస్యలు గ్రామాల్లో కొనసాగుతున్నాయని పేర్కొంటున్నారు.ఆర్టీఐ దరఖాస్తులపై గ్రామాల్లో చర్చసమాచారం హక్కు చట్టం (ఆర్టీఐ) ద్వారా గ్రామపంచాయతీల ఖర్చులు, పనుల వివరాలు తెలుసుకునేందుకు కొంతమంది గ్రామస్థులు, సామాజిక కార్యకర్తలు దరఖాస్తులు చేసుకుంటున్నారు. అయితే కోరిన సమాచారం పూర్తిస్థాయిలో అందడం లేదనే అభిప్రాయం గ్రామాల్లో వ్యక్తమవుతోంది.కొంతమంది దరఖాస్తుదారులు మాట్లాడుతూ, “సమాచారం పొందేందుకు పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోంది” అని చెబుతున్నారు. మరికొందరు “అడిగిన వివరాలు పూర్తిగా అందడం లేదు” అని పేర్కొంటున్నారు.ఆర్టీఐ కార్యకర్తలు చెబుతున్నదేమిటంటే, గ్రామపంచాయతీల్లో జరిగే ప్రతి ఖర్చు ప్రజలకు తెలిసేలా ఉండాలని, అన్ని రికార్డులు ప్రజలకు అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఉందని అంటున్నారు. ప్రజల డబ్బుతో జరిగే పనులపై ప్రజలకు పూర్తి సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని వారు గుర్తు చేస్తున్నారు.గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సమాచారం అందుబాటులో ఉండాలనే ప్రజల అభిలాషప్రభుత్వ నిబంధనల ప్రకారం గ్రామాల్లో జరిగే ప్రతి అభివృద్ధి పనికి సంబంధించిన వివరాలు బహిరంగంగా ప్రదర్శించాలి. ఖర్చు చేసిన మొత్తం, పనుల అంచనాలు, పనుల పురోగతి, టెండర్ వివరాలు ప్రజలకు అందుబాటులో ఉండాలి.అయితే కొన్ని గ్రామాల్లో అలాంటి సమాచారం పూర్తిగా అందుబాటులో కనిపించడం లేదని గ్రామస్థులు చెబుతున్నారు. గ్రామసభల్లో కూడా ఖర్చుల వివరాలు పూర్తిగా వెల్లడించడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.“ప్రతి రూపాయి ఎక్కడ ఖర్చయిందో గ్రామ ప్రజలకు తెలియాలి” అని పలువురు స్థానికులు అభిప్రాయపడుతున్నారు.పారిశుధ్య సమస్యలు -- ప్రజల్లో అసంతృప్తికొన్ని గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ప్రజలు చెబుతున్నారు. చెత్త సేకరణ సక్రమంగా జరగకపోవడం, డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడం వల్ల గ్రామాల్లో అపరిశుభ్ర పరిస్థితులు నెలకొంటున్నాయని అంటున్నారు.పారిశుధ్య కార్మికులు సరిపడా లేకపోవడం, అవసరమైన సామగ్రి అందుబాటులో లేకపోవడం వల్ల పనులు ప్రభావితమవుతున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. వీధి దీపాల మరమ్మతులు కూడా ఆలస్యమవుతున్నాయని, దీనివల్ల రాత్రివేళల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటున్నారు.హరితహారం, పల్లె ప్రకృతి వనాల నిర్వహణపై ప్రశ్నలు గ్రామాల్లో హరితహారం కార్యక్రమం కింద నాటిన మొక్కల సంరక్షణ సరిగా జరగడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కొన్ని గ్రామాల్లో మొక్కలు ఎండిపోవడం, వాటికి నీరు అందకపోవడం వంటి పరిస్థితులు కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.పల్లె ప్రకృతి వనాల నిర్వహణపై కూడా గ్రామాల్లో చర్చ జరుగుతోంది. నిధులు విడుదలైనప్పటికీ నిర్వహణలో ఆశించిన ఫలితాలు కనిపించడం లేదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.వైకుంఠధామాల నిర్మాణం చేపట్టిన చోట్ల కూడా పనులు పూర్తి స్థాయిలో పూర్తికాలేదని కొందరు గ్రామస్థులు పేర్కొంటున్నారు.గ్రామసభల నిర్వహణపై ప్రజల్లో చర్చగ్రామసభలు గ్రామాభివృద్ధికి కీలక వేదికలు. ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని పనులను నిర్ణయించాల్సిన బాధ్యత గ్రామపంచాయతీలపై ఉంటుంది. కానీ కొన్ని గ్రామాల్లో గ్రామసభలు తరచుగా నిర్వహించడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.నిర్వహించినా ప్రజల అభిప్రాయాలు పూర్తిగా ప్రతిబింబించడం లేదని కొందరు స్థానికులు అంటున్నారు. గ్రామసభల్లో పనుల వివరాలు, ఖర్చుల వివరాలు, భవిష్యత్ ప్రణాళికలపై మరింత స్పష్టత అవసరమని ప్రజలు కోరుతున్నారు.కార్యాలయాల చుట్టూ ప్రజల తిరుగుడుగ్రామపంచాయతీ కార్యాలయాల్లో సేవలు పొందేందుకు ప్రజలు పలుమార్లు తిరగాల్సి వస్తోందని స్థానికులు చెబుతున్నారు. జనన, మరణ ధ్రువపత్రాలు, పన్నుల రసీదులు, ఇతర ధ్రువపత్రాల కోసం కార్యాలయాలకు వెళ్లినప్పుడు ఆలస్యం జరుగుతోందని అంటున్నారు.“ఒక్క సర్టిఫికెట్ కోసం రోజులు తిరగాల్సి వస్తోంది” అని కొందరు ప్రజలు చెబుతున్నారు. గ్రామస్థాయిలో ప్రజలకు త్వరితగతిన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.నాణ్యతపై ప్రజల ప్రశ్నలుగ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల నాణ్యతపై కూడా చర్చ జరుగుతోంది. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి పైప్‌లైన్లు వంటి పనులు ఎక్కువకాలం నిలబడేలా ఉండాలని ప్రజలు కోరుతున్నారు.కొన్ని గ్రామాల్లో పనులు పూర్తయిన కొద్ది రోజుల్లోనే మరమ్మతుల అవసరం రావడం ప్రజల్లో సందేహాలకు దారితీస్తోందని చెబుతున్నారు. పనుల పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేయాలని ప్రజలు కోరుతున్నారు.ప్రజల్లో పెరుగుతున్న పారదర్శకత డిమాండ్ప్రస్తుతం గ్రామాల్లో ఎక్కువగా వినిపిస్తున్న మాట “ప్రతి రూపాయికి లెక్క చెప్పాలి” అన్నదే. గ్రామాభివృద్ధి కోసం విడుదలైన నిధులు ఎలా ఖర్చవుతున్నాయో ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని స్థానికులు కోరుతున్నారు.ప్రతి గ్రామపంచాయతీలో ఖర్చుల వివరాలను బహిరంగంగా ప్రదర్శించాలని, సోషల్ ఆడిట్ నిర్వహించాలని, గ్రామసభల్లో పూర్తి లెక్కలు వెల్లడించాలని ప్రజలు కోరుతున్నారు.సామాజిక కార్యకర్తలు చెబుతున్నదేమిటంటే, గ్రామపంచాయతీలు ప్రజలకు అత్యంత దగ్గరైన ప్రజాస్వామ్య సంస్థలు కాబట్టి అక్కడ పారదర్శకత మరింత అవసరమని అంటున్నారు.జిల్లా అధికారుల జోక్యం కోరుతున్న ప్రజలుఈ నేపథ్యంలో కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా మరియు మంచిర్యాల జిల్లా ప్రజలు జిల్లా కలెక్టర్లు, పంచాయతీరాజ్ అధికారులు స్పందించాలని కోరుతున్నారు.గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని, ఖర్చుల వివరాలను సమీక్షించాలని, ప్రజలకు పూర్తి సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రతి గ్రామపంచాయతీలో పారదర్శక వ్యవస్థ అమలు చేయాలని, గ్రామసభలను బలోపేతం చేయాలని, ప్రజలకు అందాల్సిన సేవలు వేగంగా అందేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.“ప్రజల సొమ్ము... ప్రజల ముందే లెక్కలు ఉండాలి”గ్రామాల్లో ఇప్పుడు ఒకే డిమాండ్ వినిపిస్తోంది -- “ప్రజల సొమ్ముతో జరిగే ప్రతి పని ప్రజలకు కనిపించాలి.”గ్రామాభివృద్ధి కోసం విడుదలయ్యే నిధులు నిజంగా గ్రామాల రూపురేఖలు మార్చేలా వినియోగం కావాలని ప్రజలు ఆశిస్తున్నారు. పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజలకు అందుబాటులో ఉండే పాలన గ్రామపంచాయతీల్లో అమలు అయితేనే గ్రామాలు నిజమైన అభివృద్ధి దిశగా ముందుకు సాగుతాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.



## కామ్రేడ్ సామేల్ ఆశయాలను కొనసాగిద్దాం



ఆత్మకూరు మండల ప్రతినిధి/ మే 10తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్(టి యు సి ఐ)జిల్లా అధ్యక్షుడుగా కొనసాగుతున్న కామ్రేడ్ సామేల్ అనారోగ్యంతో ఏప్రిల్ 30న మరణించినారు. అందుకు ఆదివారం అమరచింత మార్క్స్ భవన్ లో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ)ముఖ్యులతో కామ్రేడ్ సామేల్ కు జోహార్లు అర్పిస్తూ నివాళులు తెలియజేశారు. ఈ సందర్భంగా టి యు సి ఐ రాష్ట్ర అధ్యక్షులు కే.సూర్యం మాట్లాడుతూ పేదరికంతో జీవించిన సామేలు బీడీ యూనియన్ పుట్టినప్పటి నుండి కార్మికుల పక్షాన నిలబడి పోరాటంలో ముందు వరుసలో ఉన్నారన్నారు. ఆనాటి బీడీ యాజమాన్యులు కార్మికులపై ఆకు జరిమానా, పొగాకు జరిమానా, బీడీ ఫ్యాక్టరీలలో కార్మికుల పై దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటంలో కీలకంగా ఉన్నారన్నారు. ఇదే గ్రామంలో కాకుండా చుట్టుపక్కల కూడా మన యూనియన్ కోసం ప్రయత్నం చేశారని అలాంటి సామేల్ మన మధ్య లేకపోవడం తీరనీ నష్టమని, కామ్రేడ్ సామేల్ ఆశయాలను ముందుకు తీసుకపోవడమే మనమర్పించే నిజమైన నివాళి అన్నారు. టి పి బి డబ్ల్యూ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జే.ఎన్.దేవదానం మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం, చట్టాల అమలు కోసం, బీడీ కార్మికుల భవిష్యత్ బాగు కోసం కామ్రేడ్ సామేల్ నిరంతరం పనిచేశారని అలాంటి కష్టజీవి కామ్రేడ్ సామేలు అని అన్నారు. నిరంతరం ప్రజల అభివృద్ధి ఆకాంక్షించిన కార్మిక నాయకుడు సామేల్ అని అన్నారు. మన పోరాటాల ద్వారానే నివాళులర్పించాలని పిలుపునిచ్చారు. టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.అరుణ్ కుమార్ మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా కమ్యూనిస్టుగా జీవించడమంటే చాలా ఆదర్శం అలాంటి నాయకుడు మన మధ్య లేకపోవడం బీడీ కార్మికు ఉద్యమానికి తీవ్ర నష్టమన్నారు. కామ్రేడ్ సామేల్ ఆశయాలను కొనసాగిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిబిడబ్ల్యు రాష్ట్ర నాయకులు కోళ్ల వెంకటన్న, ఏ.కొండన్న, టిపిబిడబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శులు సి.రాజు, వెంకటేష్ గౌడు, జిల్లా నాయకులు జీ.నరసింహులు, పెంటన్న, గోపాల్, పెంటన్న, సుమిత్రమ్మ, సువార్త, బి.సువర్తమ్మ తదితరులు పాల్గొన్నారు

## మోడీ సభకు శంకరపట్నం నుండి కదిలిన కాషాయ దళం



కరీంనగర్ జిల్లా మే 10 హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభకు శంకరపట్నం మండలం నుంచి భారతీయ జనతా పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. మండల అధ్యక్షుడు అనిల్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా హైదరాబాద్‌కు బయలుదేరారు. ఈ సందర్భంగా ఎనుగుల అనిల్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు నరేంద్ర మోదీ పాలనను ఆదర్శంగా తీసుకుంటున్నాయని, కానీ రాష్ట్రంలోని ప్రతిపక్షాలు మాత్రం దేశ ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సభకు తరలివెళ్లిన వారిలో సర్పంచులు ఎన్నెం మల్లేష్, కొయ్యడ కుమార్ యాదవ్, కొయ్యడ రజితతో పాటు నాయకులు జంగ జైపాల్, కొయ్యడ అశోక్, రాసమల్ల శ్రీనివాస్, కనకం సాగర్, ఎల్కపెల్లి సంపత్, సుదగోని శ్రీనివాస్, నిమ్మశెట్టి సంపత్, బొజ్జ సాయిప్రకాశ్, కనకం కుమార్, రేమిడి రాజిరెడ్డి, పడాల వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హైదరాబాద్‌కు తరలివెళ్లారు.

## బీసీ జేఏసీ హుజురాబాద్ ఆధ్వర్యంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులకు ఘన సన్మానం



కరీంనగర్ జిల్లా, మే 10, బీసీ జేఏసీ హుజురాబాద్ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షుడు సందేల వెంకన్న ఆధ్వర్యంలో పట్టణంలోని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కార్యాలయంలో హుజురాబాద్ మున్సిపల్ కౌన్సిల్ కోఆప్షన్ సభ్యులుగా నియమితులైన గొట్టె జమదగ్ని, ఆలేటి సుశీల, ఎండీ అలీమ్, ఫరీదా బేగం, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పుల్లా రాధాలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ, వీరందరూ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులుగా ఎంపిక కావడం పట్ల బీసీ జేఏసీ తరఫున హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. హుజురాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తూ, పట్టణంలోని అన్ని వర్గాల ప్రజల సమస్యలపై స్పందించాలని, ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. అలాగే ప్రజా ప్రతినిధులకు దీటుగా ప్రజల పక్షాన నిలబడి, పేద ప్రజలకు అండగా ఉంటూ, నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసి హుజురాబాద్ మున్సిపాలిటీకి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్, ఎంసీ డైరెక్టర్ బండారి సదానందం, జేఏసీ నాయకులు ఇప్పకాయల సాగర్, మండల వీరస్వామి, దొంత హరికిషన్, దాసరి మల్లేశం, బత్తుల మనోజ్, బుచ్చిరాజం, తాళ్లపల్లి అమరేందర్, సురేష్ బాబు, పంజాల వెంకటేశ్వర్లు, దిల్ టైలర్ శ్రీనివాస్, కొలిపాక క్రాంతి, జూపాక నరసింహాచారి, పోగు సమ్మయ్య తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వివాహానికి పుస్తె మట్టెలు అందజేత అమూల్య కుమార్ వివాహ వేడుకలో, నవ దంపతులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ నాయకుడు గడ్డం నాగరాజు



మానకొండూరు మే 10 మానకొండూరు మండల కేంద్రానికి చెందిన సుంకపాకలత, కీ,శే, సుధాకర్ల కుమార్తె అమూల్య కుమార్ల వివాహ వేడుకలు ఘనంగా జరిగాయి, ఈ సందర్భంగా నవ దంపతులకు భారత రాష్ట్ర సమితి మానకొండూరు అసెంబ్లీ నియోజకవర్గం నాయకులు గడ్డం నాగరాజు పుస్తె మట్టెలు అందజేసి ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మన కొండూరు మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, వీరితోపాటు పిట్టల మధు, బోడ శేఖర్, నెల్లిమురళి, ఉండింటి శాంసన్ రోడ్డ ఆంజనేయులు, గాజర్ల వెంకటేష్ జేరిపోతుల సునీల్ తదితరులు పాల్గొని నవ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు

## గుంజపడుగుకు 30 లక్షల నిధులు మంజూరు

### మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సర్పంచ్ సంధ్య



మంథని, మే 10 : మంథని మండలం గుంజపడుగు గ్రామంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పి పి సి సి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబుల చిత్రపటానికి ఆదివారం సర్పంచ్ గండెవేన సంధ్య భానేష్ ల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. గుంజపడుగు గ్రామంలో సి ఆర్ ఆర్ కాంపోనెంట్ నిధుల కింద 30 లక్షల రూపాయల సిసి రోడ్లు, డ్రైనేజీలు కేటాయించిన మంత్రికి ఈ సందర్భంగా సర్పంచ్ సంధ్య భానేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ దండెవేన సంధ్య మాట్లాడుతూ గుంజపడుగు గ్రామాభివృద్ధికి శ్రీధర్ బాబు చేసిన కృషిని గుంజపడుగు గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారన్నారు. గ్రామంలో ఎస్సీ కాలనీ రోడ్డు గుంతలతో రోడ్డు బాగాలేక గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి చొరవతో ఈ రోడ్డుకు నిధులు మంజూరు చేయడం పట్ల ఎస్సీ కాలనీవాసులతోపాటు గుంజపడుగు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గుంజపడుగు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ ఊదరి శంకర్, ఊదరి ఓదెలు, మిటుకు రామ్మూర్తి, భోగె మల్లేష్, రేగల్ల రామన్న, ఊదరి శంకర్, కాసిపేట శ్రీకాంత్, లక్కీపురం రాజు, ఎస్సీ కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త,మృతి. నివాళులర్పించిన పార్టీ నాయకులు కార్యకర్తలు,



కళ్యాణదుర్గం మే 10:అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలం ఏనుములదొడ్డి గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, బొబ్బులా నాగరాజు,అనారోగ్యం ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయా కర్త, డా. తలారి రంగయ్య ఆదేశాల మేరకు,పార్టీ సీనియర్ నాయకులు వారి స్వగృహానికి చేరుకొని వారి పార్థివ దేహానికి పూలమాలు వేసి నివాళులర్పించి ఆర్థిక సాయం,10,000(పది రూపాయలు),అందజేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ఈ సందర్భంగా విజయ్ కుమార్, మాట్లాడుతూ నాగరాజు మృతి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని ఆయన మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని పార్టీ సీనియర్ నాయకులు, నరసింహప్ప, ఉపాధ్యక్షులు, బొమ్మాలింగ,ఫోటో స్టూడియో తిప్పేస్వామి, నేసే ఆంజనేయులు, మాజీ డీలర్, రాములు,బాధపల్లేప్ప,మాజీ స్కూల్ కమిటీ చైర్మన్ మల్లికార్జున బసవరాజు నటరాజ్, దినేష, చాందు, తెలిపారు.

## పవన్ కళ్యాణ్ నియమించిన రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి అనంతపురంలో ప్రత్యేక సమావేశం!!



కళ్యాణదుర్గం మే 10అనంతపురం జిల్లా:మంగళగిరి జనసేన పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు.పవన్ కళ్యాణ్ నియమించిన రాష్ట్ర కమిటీలోని మాజీ మంత్రి, జనసేన రాష్ట్ర నాయకులు బాలినేని శ్రీనివాస్ రెడ్డి ,అనంతపురము ఉమ్మడి జిల్లా అధ్యక్షులు,అహుడ చైర్మన్ టి.సి.వరుణ్ అధ్యక్షతన రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల గురించి అనంతపురంలో ప్రత్యేక సమావేశంను నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనంతపురం జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో జనసేన పార్టీ పోటీ చేసే స్థానాలు గురించి ప్రధానంగా చర్చించడం జరిగింది. అదేవిధంగా డిలిమిటేషన్ గురించి కూడా చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో అనంతపురం జిల్లా జనసేన నాయకులతోపాటు కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని జనసేన నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, పట్టణ మండల అధ్యక్షులు, పట్టణ మండల కమిటీ సభ్యులు, జనసైనికులు పాల్గొనడం జరిగింది. అదేవిధంగా ఈ సమావేశానికి జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల నుండి జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

## గ్రామాల అభివృద్ధే లక్ష్యం..

### నాగిడిపాలెం గ్రామంలో ఓఎన్జిసి ద్వారా రూ 11 లక్షలతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు..



భీమవరం రూరల్ నాగిడిపాలెం మే 10 భీమవరం మండలం నాగిడిపాలెం గ్రామంలో ఓఎన్ జిసి సిఎస్ఆర్ నిధులు ద్వారా గివింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ11 లక్షలతో ఏర్పాటు చేసిన మైక్రో ఫిల్టర్స్, వాటర్ ట్యాంకర్ ట్రాక్టర్ ను రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ప్రారంభించారు. ఓఎన్ జీసి సిఎస్ఆర్ నిధులతో గివింగ్ హాండ్స్ ఫౌండేషన్ మైక్రో ఫిల్టర్స్, వాటర్ ట్యాంకర్ ట్రాక్టర్ ను అందించటం చాలా సంతోషకరమన్నారు. ఓఎన్ జీసి గ్రామంలో సిమెంట్ రోడ్లు, గ్రామం అభివృద్ధికి కావలసిన పనులు చేసి గ్రామానికి ఉపయోగపడుతున్నారని వారిని అభినందించారు. ఓఎన్జిసి ఇన్సులేషన్ మేనేజర్ ఎస్ విఆర్ శివకుమార్, చరణ్, గివింగ్



హాండ్స్ ఫౌండేషన్ చైర్మన్ డా బత్తుల కిరణ్ బాబు, సురేంద్ర, లోవరాజు లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో భీమవరం ఏఎంసీ చైర్మన్ కలిదిండి సుజాత రామచంద్రరాజు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, మాజీ ఎంపీపీ బర్రె నెహ్రూ, నాగిడి ముత్యాలరావు, టీడీపీ మండలఅధ్యక్షులు కొయ్యలగడ్డ లక్ష్మి గణపతి బొడ్డు మోహన్ కూటమి కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

## గూగూడు కుళ్లాయి స్వామి దేవస్థాన హక్కుల బహిరంగ వేలం

నార్పల : మే 10 )నార్పల మండలం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గూగూడు శ్రీ కుళ్లాయి స్వామి దేవస్థానంలో



వివిధ సేవా హక్కుల కోసం ఈనెల 14వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ సాకేతపురం శోభ ఒక ప్రకటనలో తెలిపారు. త ౕ ల నీ ల ా ల ు సేకరించుకునే హక్కు, సప్లయర్స్ సామాన్ల బాడుగ, రూముల నిర్వహణ మరియు కందూరు పెద్ద హక్కుల కోసం ఆలయ ప్రాంగణంలోనే ఈ వేలం జరుగుతుందన్నారు. ఆసక్తి గల వారు నిర్ణీత డిపాజిట్ సొమ్ము చెల్లించి, ఆధార్ కార్డుతో హాజరుకావాలని కోరారు. దేవస్థానానికి బాకీ ఉన్న వారు వేలంలో పాల్గొనేందుకు అనర్హులని, పూర్తి వివరాలకు 9000381286 నంబరును సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు.

## రైతు సమస్యలపై కలెక్టరేట్ ముట్టడి మాజీ మంత్రి సాకే శైలజానాథ్ పిలుపు



నార్పల/అనంతపురం మే 10 శింగనమల నియోజకవర్గ రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 11వ తేదీ సోమవారం అనంతపురం జిల్లా కలెక్టరేట్ వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్ ఆధ్వర్యంలో జరగనున్న ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల రైతులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు. పండిన పంటకు మద్దతు ధర కల్పించాలని, రైతుల హక్కులను కాపాడాలని డిమాండ్ చేస్తూ ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టరుకు వినతిపత్రం సమర్పించనున్నారు. ఈ సందర్భంగా నార్పల మండల వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కె.ప్రభుదాస్ మాట్లాడుతూ..నార్పల మండలంలోని ఎస్సీ, ఎస్టీ రైతులు, పార్టీ గ్రామ అధ్యక్షులు, మాజీ వార్డు సభ్యులు,ఎంపీటీసీలు మరియు కార్యకర్తలు ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు. మండల నాయకులు, అభిమానులు ఉదయం 9 గంటలకే అనంతపురం నగరంలోని ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వద్దకు చేరుకోవాలని, అక్కడి నుండి భారీ ర్యాలీగా కలెక్టరేట్‌కు తరలివెళ్తామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వానికి రైతుల ఆవేదన తెలిసేలా ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఈనెల 11 నుంచి 17 వరకు పాఠశాలల్లో విద్యా వారోత్సవాలు

### ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కింద కార్యక్రమాల నిర్వహణ



మంథని, మే 10 పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు మంథని మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఈనెల 11 నుంచి 17 వరకు "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కింద విద్యా వారోత్సవాలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి దాసరి లక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎగ్లాస్పూర్ ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక సమ్మర్ క్యాంప్ నిర్వహించనున్నారు. ఈ క్యాంప్ ప్రతిరోజూ ఉదయం 8 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగనుండగా, విద్యార్థులకు అల్పాహారం కూడా అందించనున్నారు. విద్యతో పాటు సృజనాత్మక కార్యక్రమాలు, ఆటలు, వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. 11వ తేదీన ఫౌండేషన్ డే, సమ్మర్ క్యాంపులు నిర్వహించనున్నారు. పాఠశాలల్లో పరిశుభ్రత కార్యక్రమాలు, మొక్కల నాటకం చేపట్టనున్నారు. పెండింగ్ అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. 12వ తేదీన ఎస్ఎస్‌సీ రీమిడియల్ క్యాంపులు నిర్వహించనున్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన అందించనున్నారు. ఉపాధ్యాయులు ప్రత్యేక పాఠ్య ప్రణాళికలు సిద్ధం చేసి హాజరు పర్యవేక్షించనున్నారు. 13వ తేదీన సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులతో నియోజకవర్గ స్థాయి వర్క్‌షాప్ నిర్వహించనున్నారు. పాఠశాల అభివృద్ధి, మౌలిక వసతులు, పారిశుధ్యం, విద్యార్థుల నమోదు, గ్రామస్థుల భాగస్వామ్యం వంటి అంశాలపై చర్చించనున్నారు. 14వ తేదీన "ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట" కార్యక్రమంతో పాటు మెగా పీటీఎం నిర్వహించనున్నారు. ఉదయం 8:30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి విద్యార్థుల హాజరు, విద్యా ప్రగతి, అభ్యాస ఫలితాలపై చర్చించనున్నారు. 15వ తేదీన లైబ్రరీ డే సందర్భంగా పఠన కార్యక్రమాలు, కథల పోటీలు, పుస్తక ప్రదర్శనలు, వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు. విద్యార్థుల్లో పఠన అలవాట్లు పెంపొందించేందుకు చర్యలు తీసుకోనున్నారు. 16వ తేదీన కళలు, హస్తకళలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. చిత్రలేఖనం, పాటలు, నృత్యాలు, హస్తకళల ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నారు. 17వ తేదీన జిల్లా స్థాయిలో "విద్య విజయోత్సవం" కార్యక్రమం నిర్వహించనున్నారు. ఎస్ఎస్‌సీ పరీక్షల్లో 540కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించనున్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహిస్తూ తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించనున్నారు. ప్రతి పాఠశాల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి రోజువారీ కార్యక్రమాల ఫోటోలు, హాజరు వివరాలు, నివేదికలను ఎంఆర్సీ మంథని కి సమర్పించాలని మండల విద్యాశాఖ అధికారి దాసరి లక్ష్మి సూచించారు.

## 11నుండి విద్యా వారోత్సవాలను విజయవంతం చేయండి.. మండల విద్యాశాఖ అధికారి యన్.రాజేశ్వరరావు.



సత్తుపల్లి ఆర్ సి/ మే10:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి యన్. రాజేశ్వరరావు తెలిపారు. ఈనెల 11 నుండి 17వ తేదీ వరకు విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆయనవెల్లడించారు. వారోత్సవాల్లో భాగంగా ఈనెల 11న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుంబూరు నందు సమ్మర్ క్యాంపు ప్రారంభించడంతో మొదలుకొని 17 వరకు పాఠశాలల్లో పదవ తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు రెమిడీయల్ క్లాసుల ప్రారంభించడం, బడిబాట కార్యక్రమాలు నిర్వహించడం, పుస్తక ప్రదర్శనలు చేయుట, సర్పంచ్ లకు విద్యా కార్యక్రమాలపై వర్క్ షాప్ మొదలగు కార్యక్రమాలు నిర్వహించుట జరుగుతాయని తెలిపారు. అన్ని పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచి అందంగా తీర్చిదిద్దాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విద్యా వారోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. 99 రోజులప్రజాపాలనప్రగతిప్రణాళికలో భాగంగా రేపటి నుండి 25వ తేదీ వరకు పి.ఎం.ఎస్.హెచ్.ఆర్. ఐ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుంబూరు నందు మండలంలోని అన్ని పాఠశాలల ఆరో తరగతి నుండి తొమ్మిదవ తరగతి చదివే విద్యార్థులకు ఉదయం ఎనిమిది గంటల నుండి 12 గంటల వరకు వేసవి శిబిరం ఏర్పాటు చేయనైనదని తెలిపారు. శిబిరంలో యోగా, ధ్యానం,డ్రాయింగ్,ఇండోర్ గేమ్స్,కంప్యూటర్ విద్య, స్పోకెన్ ఇంగ్లీష్ లాంటి అంశాలను నేర్పడం జరుగుతుందనితెలిపారు. హాజరయ్యే విద్యార్థులకు స్నాక్స్ అందించుటజరుగుతుందని,తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఈ క్యాంపుకు పంపించిసద్వినియోగం చేసుకొని వారి పిల్లల మానసికవికాసానికి దోహదపడాలని తెలియజేశారు.

## కేటీర్ కు గృహప్రవేశ మహోత్సవ ఆహ్వానం.. హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన బిఆరెస్ నాయకులు...

### మోటూరి మోహన్ గృహప్రవేశానికి ప్రత్యేక ఆహ్వానం....



అశ్వరావుపేట ఆర్సి /మే 10 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటకు చెందిన బిఆరెస్ కీలక నాయకులు హైదరాబాద్‌లో కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసి, నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశ మహోత్సవానికి ఆహ్వానించారు. ఈ గృహప్రవేశ కార్యక్రమం ఈ నెల 14-05-2026 బుధవారం జరగనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బిఆరెస్ నాయకులు మోటూరి మోహన్ ప్రత్యేక ఆహ్వాన పత్రికను అందజేసి, కార్యక్రమానికి విచ్చేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ భేటీలో కాసాని పద్మ చంద్రమోహన్, డాక్టర్ బి. ప్రసాదరావు, సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి జుజ్జురపు శ్రీరామమూర్తి, నవీన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఈ సందర్భంగా ఇటీవల మున్సిపాలిటీ చైర్మన్ పదవికి బిఆరెస్ పార్టీ తరఫున పోటీ చేసిన కాసాని పద్మ



చంద్రమోహన్‌తో కేటీర్ ఆత్మీయంగా మాట్లాడి, పార్టీ బలోపేతం, స్థానిక రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు నాయకులు తెలిపారు.

# 40 ఏళ్లుగా నెరవేరని శ్రీశైలం నిర్వాసితుల హామీ!!

### శ్రీశైలం నిర్వాసితుల ఆత్మగోషతో పెబ్బేరు సభ కన్నీటి సంద్రమ్



, చిన్నంబావి మే 10(ప్రతినిధి-:"గ్రామాలు మునిగిపోయాయి... జీవితాలు కూడా మునిగిపోయాయి..! ఉద్యోగం వస్తుందనే ఆశతో యవ్వనం గడిచిపోయింది... ఇప్పుడు వయసు దాటిపోతోంది..!" అంటూ శ్రీశైలం నిర్వాసితులు పెబ్బేరు వేదికగా ఆవేదన వ్యక్తం చేశారు. 40 ఏళ్లుగా న్యాయం కోసం ఎదురుచూస్తున్న 67 గ్రామాల నిర్వాసితుల గుండె చప్పుడు ఆదివారం పెబ్బేరు జాగృతి స్కూల్ ఆవరణలో జరిగిన అత్యవసర సమావేశంలో వినిపించింది. కొల్లాపూర్, అల్లంపూర్, వనపర్తి తాలూకాలకు చెందిన ముంపు బాధితులు పెద్ద సంఖ్యలో హాజరై తమ దుస్థితిని కన్నీటి గాథగా వివరించారు. "ప్రభుత్వాలు మారాయి... పాలకులు మారారు... కానీ మా బతుకులు మాత్రం మారలేదు" అంటూ పలువురు నిర్వాసితులు ఆవేదనతో మాట్లాడారు.సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఉమ్మడి జిల్లాల మాజీ అధ్యక్షులు కేసిరెడ్డి దామోదర్ రెడ్డి, డాగోజీ రావు, కమలాకర్ మాట్లాడుతూ... 1981లో శ్రీశైలం ప్రాజెక్టు ముంపుతో 67 గ్రామాలు నీటిలో కలిసిపోయాయని గుర్తు చేశారు. కొన్ని గ్రామాలు నేటికీ పూర్తిస్థాయిలో పునరావాసం పొందలేదని, కూడవెల్లి శాగటూరు, ఉప్పలపాడు వంటి గ్రామాల ప్రజలు చెట్టుకొకరు గుట్టకొకరు తలదాచుకుంటూ బతుకుతున్నారని వాపోయారు.1986లో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రభుత్వం విడుదల చేసిన జీవో 98 ప్రకారం భూములు కోల్పోయిన ప్రతి కుటుంబానికి ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చిందని, అయితే నాలుగు దశాబ్దాలు గడిచినా ఆ జీవో అమలు కాలేదని మండిపడ్డారు.ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి నిర్వాసితులకు న్యాయం చేయాలని, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి, మేఘారెడ్డి కలిసి ముఖ్యమంత్రిని కలసి సమస్య తీవ్రతను వివరించాలని సభ తీర్మానించింది. ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న సుమారు 2000 మంది నిరుద్యోగుల్లో కనీసం అర్హులైన వారికి అయినా తక్షణమే ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు."మా జీవితాలే ప్రాజెక్టుకు బలయ్యాయి... ఇప్పుడు ఉద్యోగం కూడా దక్కకపోతే మా పిల్లల భవిష్యత్తు ఏంటి..?" అంటూ పలువురు నిర్వాసితులు కన్నీటి పర్యంతమయ్యారు. ఉద్యోగాల కోసం ఎదురు చూస్తూనే చాలామంది ప్రాణాలు కోల్పోయారని, కొన్ని కుటుంబాలు రోడ్డున పడ్డాయని సభలో ఆవేదన వ్యక్తమైంది.జీవో 68ను సవరించి గ్రూప్-4 స్థాయి సూపర్ న్యూమరీ పోస్టుల ద్వారా ఉద్యోగాలు కల్పించే అవకాశం ప్రభుత్వానికి ఉందని, పాలకులు చిత్తశుద్ధితో ముందుకొస్తే నిర్వాసితుల జీవితాల్లో వెలుగు నింపవచ్చని నాయకులు పేర్కొన్నారు."ఇకనైనా ప్రభుత్వం స్పందించాలి... లేకపోతే నిర్వాసితుల ఆర్తనాదం మరింత ఉధృతమవుతుంది" అంటూ సభలో ఒక్కసారిగా నినాదాలు మార్మోగాయి.

# యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా హిసామొద్దీన్



కరీంనగర్ జిల్లా, మే 10:శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన మహమ్మద్ హిసామొద్దీన్‌ను యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో పనిచేసిన ఆయన సేవలను గుర్తించిన అధిష్టానం ఈ బాధ్యతలను అప్పగించింది.గతంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన హిసామొద్దీన్ శంకరపట్నం మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేశారు.ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ, బత్తిని శ్రీనివాస్ గౌడ్, పడాల రాహుల్, ముత్యం శంకర్‌లకు హిసామొద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు.

# గంగారం కేంద్రంలో మొక్కుబడిగా ధాన్యం కొనుగోళ్లు...

45 రోజులు వ్యవధిలో కేవలం 6లోడులు తరలింపు...

క్వింటాకు తరుగు 10 కేజీలు అడగటం దుర్మార్గం...

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్...

గంగారం ధాన్యంకొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సిపిఎం బృందం...

సత్తుపల్లి ఆ ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో మొదటినుంచి కొనుగోళ్లు మొక్కుబడిగానే జరుగుతున్నాయి. ప్రారంభం నుంచి ఇప్పటివరకు 45 రోజులు గడచిన కేవలం 6 లోడులు ధాన్యాన్ని తరలించారంటే, కొనుగోళ్లు ఎంత మందకొడిగా జరుగుతున్నాయో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. కౌలు, చిన్న రైతులు





కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని తరలించి కొనుగోళ్లు జరగక నానఅవస్థలు పడుతున్నారు. రోజురోజుకీ మారుతున్న వాతావరణ మార్పులతో ఏ క్షణాన ఏమవుతుందోనని అన్నదాతలు భయాందోళన చెందుతున్నారు. శనివారం రాత్రి ఈదురుగాలులు, వర్షానికి ధాన్యం తడవకుండా ఉండటానికి నాన తంటాలు పడ్డారు. ఒక్కో పట్టా ఒక్కింటికి రూ. 50 చొప్పున రూ.500 వరకు వెచ్చించి ధాన్యాన్ని కాపాడుకోవాల్సి వచ్చింది. ఇదిలా ఉంటే పెద్ద రైతులు నేరుగా మిల్లర్లతో మాట్లాడుకొని క్వింటాకు 5 కేజీలు చొప్పున అంగీకారం కుదుర్చుకొని ధాన్యాన్ని తరలించుకుంటున్నారని అనే వాదన కూడా వినిపిస్తుంది. కొనుగోలు కేంద్రంలో బక్క రైతుల ధాన్యాన్ని కొనాలంటే క్వింటాకు 10 కేజీలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తుండడంతో దిక్కులు చూడాల్సిన పరిస్థితి చిన్న కారు రైతులకు ఏర్పడింది.

### కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సిపిఎం బృందం.....

గంగారం ధాన్యం కొనుగోలు కేంద్రంలో కొనుగోళ్లు సక్రమంగా జరగటం లేదనే సమాచారం సిపిఎం నాయకులకు తెలియడంతో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ నేతృత్వంలో ఆ పార్టీ నాయకులు ఆదివారం గంగారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతులతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు. డిప్యూటీ తాసిల్దార్ నరేష్ తో మాట్లాడి సమస్యను వివరించారు. వెంటనే స్పందించిన డిప్యూటీ తాసిల్దార్ నరేష్ గంగారం కొనుగోలు కేంద్రానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. సోమవారం నుంచి కొనుగోలు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు. తరుగు లేకుండా ధాన్యం కొనుగోళ్లు జరగాలని కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, గోని సంచులు రైతులకు సరిపడా అందించాలని డిప్యూటీ తాసిల్దార్ నరేష్ ను జాజిరి శ్రీనివాస్ కోరారు. కేంద్రానికి వచ్చిన ధాన్యం తడిస్తే ధాన్యం కొనుగోలు కేంద్రం వారే బాధ్యత వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బాల బుచ్చయ్య, కొవ్వారపు లక్ష్మణరావు, అయినంపూడి సనంధనరావు, రైతులు దేవుళ్ళ వెంకటేశ్వరరావు, ఒప్పతల ఏసుబాబు, మాణికుల మల్లేశ్వరరావు, యామాల నాగేశ్వరరావు, తమ్మిశెట్టి మహేశ్వరరావు, కొమ్మెర రామారావు, కీసర బాబురావు, పఠాన్ మదర్ పాల్గొన్నారు.

# తెలంగాణ ద్రోహి బీజేపీ.. ఆ సభలు వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే!

- కేంద్ర ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగిన చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్




చిన్నంబావి మే 10 ప్రతినిధి-:కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత పదేళ్లుగా దేశ ప్రజలను మోసం చేయడమే కాకుండా, తెలంగాణ రాష్ట్రం పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తోందని చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తెలంగాణకు దక్కాల్సిన న్యాయమైన వాటాను ఇవ్వకుండా, బీజేపీ నేతలు సభల పేరుతో భజన చేయడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను, తెలంగాణకు చేస్తున్న ద్రోహాన్ని ఆయన తీవ్రంగా ఎండగట్టారు.ఈ మేరకు చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వంపై పలు ప్రశ్నలు సంధించారు: నల్లధనం ఏమైంది.. ఉద్యోగాలేవి?: విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని వెనక్కి రప్పించి పేదల ఖాతాల్లో రూ. 15 లక్షలు వేస్తామన్న మోడీ హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. ఏటా కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, నేడు దేశంలో నిరుద్యోగాన్ని రికార్డు స్థాయికి పెంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాన్యుల నడ్డి విరుస్తున్నారు: గ్యాస్ సిలిండర్ ధరలను విపరీతంగా పెంచేసి పేదల వంటింటిపై భారం మోపారని మండిపడ్డారు. నిత్యావసర సరుకుల ధరలు పెంచడమే కాకుండా వాటిపై జీఎస్టీ వేసి సామాన్యులను నిలువునా దోచుకుంటున్నారని ఆరోపించారు. తెలంగాణ బడ్జెట్‌లో గుండు సున్నా: దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా ఉన్న తెలంగాణకు కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా మోడీ సర్కారు పక్షపాత బుద్ధితో, వివక్షతో వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. దక్షిణాదిపై కుట్ర: జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలను ప్రోత్సహించాల్సింది పోయి, డీ-లిమిటేషన్ (నియోజకవర్గాల పునర్విభజన) పేరుతో కుట్రలు చేస్తూ ఉత్తర భారతదేశంలో సీట్లు పెంచుకునేందుకు బీజేపీ పావులు కదుపుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మహిళా బిల్లులోనూ మోసమే: మహిళా రిజర్వేషన్ బిల్లు పాస్ చేసినా, దానిని 2011 జనాభా లెక్కల ప్రకారం తక్షణమే అమలు చేయకుండా, 2026-27 జనాభా లెక్కల పేరుతో కాలయాపన చేస్తూ మహిళలను మోసం చేస్తున్నారని విమర్శించారు. అదానీ, అంబానీలకే అటవీ సంపద: దేశంలోని అమూల్యమైన అటవీ సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ, ఆదానీ లాంటి కార్పొరేట్ శక్తులకు బీజేపీ ప్రభుత్వం దోచిపెడుతోందని చంద్రశేఖర్ యాదవ్ ఆరోపించారు. ప్రజాస్వామ్య ఖూనీ: మతం పేరుతో రాజకీయాలు చేస్తూ, ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని బీజేపీ ఖూనీ చేస్తోందని మండిపడ్డారు.

### ఈ భజన బృందాలు ఎందుకు?

"మోడీజీ తెలంగాణకు ఇవ్వాల్సిన నిధులు, ప్రాజెక్టులు ఇవ్వకుండా ఈ రాష్ట్ర బీజేపీ భజన బృందాలు ఎందుకు? తెలంగాణ ప్రజలకు చేసిన మోసాలను, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే బీజేపీ ఈ సభలు, సమావేశాలు నిర్వహిస్తోంది. తెలంగాణ ద్రోహి అయిన బీజేపీకి ఇక్కడ సభలు పెట్టే నైతిక హక్కు లేదు. రాబోయే రోజుల్లో ప్రజలు వారికి తగిన గుణపాఠం చెబుతారు" అని చంద్రశేఖర్ యాదవ్ హెచ్చరించారు.

# ఆర్‌టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్ రిపోర్టర్‌కు బెదిరింపు ఫోన్ కాల్స్

సోషల్ మీడియా గ్రూప్ వివాదం కలకలం -- ఎస్సై ఫోన్ కాల్స్‌పై ప్రశ్నలు, మంగేష్‌పై ఆరోపణలు.

"తప్పుడు పోస్టులు గ్రూప్ అడ్మిన్ డిలీట్ చేస్తే బెదిరింపులా..?"

నోటీసులు లేకుండా ఫోన్ కౌటాల ఎస్సై కాల్స్ చేయడం ఎంతవరకు సమంజసం. అంటూ జర్నలిస్టు వర్గాల్లో ఆందోళన.

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, బెజ్జూరు: మే 10,న్యూస్/కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో సోషల్ మీడియా గ్రూప్‌లో ప్రారంభమైన చిన్న వివాదం ఇప్పుడు జర్నలిస్టు వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఒక వాట్సాప్ గ్రూప్‌లో తప్పుడు ప్రచారం చేశారనే కారణంతో మెసేజ్‌లను తొలగించిన ఆర్‌టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్ రిపోర్టర్‌కు ఫోన్ కాల్స్ ద్వారా బెదిరింపులు వచ్చాయన్న ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి.బెజ్జూరు మండలంలోని కుకుడ గ్రామపంచాయతీకి చెందిన కొట్రంగి రమేష్ నాలుగేళ్ల క్రితం "బెజ్జూర్ బ్రేకింగ్ న్యూస్" పేరుతో ఒక వాట్సాప్ గ్రూప్‌ను ప్రారంభించారు. స్థానిక ప్రజా సమస్యలు, గ్రామాల్లో జరిగే సంఘటనలు, ప్రభుత్వ కార్యక్రమాలు, సామాజిక అంశాలకు సంబంధించిన సమాచారం ప్రజలకు చేరవేయాలనే ఉద్దేశంతో ఈ గ్రూప్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిసింది.కాలక్రమేణా ఈ గ్రూప్‌లో స్థానిక యువకులు, సామాజిక కార్యకర్తలు, గ్రామస్తులు సభ్యులుగా చేరడంతో అది ఒక ప్రజా చర్చా వేదికగా మారింది. అయితే ఇటీవల ఈ గ్రూప్‌లో మంగేష్ అనే వ్యక్తి కొన్ని తప్పుడు ప్రచారానికి సంబంధించిన సందేశాలు పోస్టు చేసినట్లు సమాచారం.గ్రూప్ అడ్మిన్ మరియు క్రియేటర్ అయిన కొట్రంగి రమేష్ ఆ పోస్టులను తొలగించి, గ్రూప్ నిబంధనలు పాటించాలని మంగేష్‌కు హెచ్చరిక ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఇదే వివాదానికి కారణమై, పరిస్థితి పోలీస్ స్టేషన్ వరకు వెళ్లినట్లు సమాచారం.గ్రూప్ అడ్మిన్ చర్యలపై వివాదంసోషల్ మీడియా వేదికల్లో తప్పుడు ప్రచారం, అసత్య సమాచారం, వివాదాస్పద పోస్టులను నియంత్రించడం గ్రూప్ అడ్మిన్ బాధ్యతగా భావిస్తారు. అదే క్రమంలో రమేష్ కూడా మెసేజ్‌లను తొలగించినట్లు ఆయన వర్గాలు చెబుతున్నాయి.అయితే మంగేష్ దీనిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్థానిక కౌటాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.ఇక్కడి నుంచే వ్యవహారం మరింత వివాదాస్పదంగా మారిందని సమాచారం.ఎస్సై ఫోన్ కాల్‌లపై ఆరోపణలుకొట్రంగి రమేష్ ఆరోపణల ప్రకారం, స్థానిక కౌటాల ఎస్సై ఫోన్ ద్వారా సంప్రదించి తనను భయభ్రాంతులకు గురి చేశారని తెలిపారు."ఎలాంటి అధికారిక నోటీసులు ఇవ్వకుండా నేరుగా ఫోన్ చేసి మాట్లాడటం, ఒత్తిడి తీసుకురావడం సరైంది కాదు" అని రమేష్ తన ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం.ఈ అంశం ఇప్పుడు స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది.




### స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నదేమిటంటే: "ఒక సోషల్ మీడియా గ్రూప్ వివాదంలో చట్టపరమైన ప్రక్రియను పాటించకుండా ఫోన్ కాల్స్ ద్వారా ఒత్తిడి తీసుకురావడం ఎంతవరకు సమంజసం..?" అని.

రాజకీయ అండదండల ఆరోపణలుఈ ఘటనలో మంగేష్‌పై కూడా పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సోషల్ మీడియాలో రాజకీయ అండదండలతో వ్యవహరిస్తూ వివాదాస్పద పోస్టులు చేస్తున్నాడని కొందరు ఆరోపిస్తున్నారు.స్థానికంగా కొంతకాలంగా సోషల్ మీడియా వేదికలపై రాజకీయ విభేదాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఘటన కూడా అదే కోణంలో చర్చనీయాంశమవుతోంది.గ్రామస్థుల అభిప్రాయం ప్రకారం, సోషల్ మీడియా ఇప్పుడు గ్రామస్థాయి రాజకీయాల్లో కూడా కీలక పాత్ర పోషిస్తోంది. అదే సమయంలో తప్పుడు ప్రచారాలు, వ్యక్తిగత దూషణలు పెరుగుతున్నాయన్న ఆందోళనలు కూడా ఉన్నాయి."నోటీసులు ఎందుకు ఇవ్వలేదు..?"చట్టపరంగా ఏదైనా ఫిర్యాదు వచ్చినప్పుడు సంబంధిత వ్యక్తికి అధికారిక నోటీసులు ఇవ్వడం, విచారణకు పిలవడం వంటి ప్రక్రియలు ఉంటాయి.కానీ ఈ కేసులో మాత్రం ఫోన్ కాల్స్ ద్వారానే వ్యవహరించారన్న ఆరోపణలు రావడం వివాదానికి కారణమైంది.న్యాయ నిపుణులు చెబుతున్నదేమిటంటే:"ఒక వ్యక్తిని విచారణ కోసం సంప్రదించాలంటే చట్టపరమైన విధానం ఉండాలి. నోటీసులు లేకుండా ఫోన్ కాల్స్ ద్వారా ఒత్తిడి తీసుకువచ్చారన్న ఆరోపణలు వస్తే వాటిని సీరియస్‌గా తీసుకోవాలి" అని.భయాందోళనకు గురైన రిపోర్టర్రమేష్ ఒక ఆర్‌టీఐ ఎక్స్‌ప్రెస్ న్యూస్ రిపోర్టర్‌గా స్థానిక సమస్యలపై వార్తలు సేకరిస్తూ ఉంటారని సమాచారం.ఈ నేపథ్యంలో వచ్చిన ఫోన్ కాల్స్‌తో ఆయన తీవ్ర ఆందోళనకు గురైనట్లు తెలిసింది."నేను కేవలం గ్రూప్ అడ్మిన్‌గా నా బాధ్యత నిర్వర్తించాను. తప్పుడు సమాచారం తొలగించాను. కానీ ఇప్పుడు నాపైనే ఒత్తిడి తీసుకురావడం బాధాకరం" అని ఆయన మీడియాకు వివరించినట్లు సమాచారం.ఉన్నతాధికారులను ఆశ్రయించిన రమేష్ఈ ఘటనపై వెంటనే స్పందించిన కొట్రంగి రమేష్ ఉన్నతాధికారులను సంప్రదించినట్లు సమాచారం.ఆయన తెలిపిన వివరాల ప్రకారం, ఉన్నతాధికారులు స్పందించి పూర్తి వివరాలతో అధికారిక ఫిర్యాదు చేయాలని సూచించినట్లు తెలుస్తోంది.మంగేష్‌పై, అలాగే స్థానిక ఎస్సై వ్యవహారంపై త్వరలోనే పై అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు రమేష్ మీడియాకు వెల్లడించారు.జర్నలిస్టు వర్గాల్లో ఆందోళనఈ సంఘటన ఇప్పుడు స్థానిక జర్నలిస్టు వర్గాల్లో ఆందోళనకు కారణమైంది.గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న చిన్న మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా జర్నలిస్టులు తరచూ ఒత్తిళ్లు ఎదుర్కొంటున్నారన్న ఆరోపణలు గతంలో కూడా వచ్చాయి.ప్రజా సమస్యలపై వార్తలు రాస్తే రాజకీయ ఒత్తిళ్లు, ఫోన్ బెదిరింపులు, పోలీస్ ఫిర్యాదులు పెరుగుతున్నాయన్న వాదనలు వినిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలో జర్నలిస్టు సంఘాలు కూడా స్పందించే అవకాశముందని తెలుస్తోంది.సోషల్ మీడియా నిర్వహణ సవాళ్లప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో కూడా సోషల్ మీడియా ప్రభావం భారీగా పెరిగింది. వాట్సాప్ గ్రూపులు, ఫేస్‌బుక్ పేజీలు, యూట్యూబ్ ఛానళ్లు స్థానిక వార్తలకు ప్రధాన వేదికలుగా మారాయి.అయితే అదే సమయంలో తప్పుడు ప్రచారం, రాజకీయ ప్రేరేపిత పోస్టులు, వ్యక్తిగత విమర్శలు కూడా పెరుగుతున్నాయి.దీంతో గ్రూప్ అడ్మిన్‌ల బాధ్యతలు కూడా పెరిగాయి.తప్పుడు పోస్టులు తొలగిస్తే వివాదాలు, తొలగించకపోతే చట్టపరమైన సమస్యలు ఎదురయ్యే పరిస్థితి ఏర్పడుతోందని సోషల్ మీడియా నిర్వాహకులు చెబుతున్నారు.ప్రజల్లో చర్చనీయాంశమైన ఘటనబెజ్జూరు మండలంలో ఈ వ్యవహారం ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది.కొంతమంది:"తప్పుడు ప్రచారం ఆపిన వ్యక్తినే ఎందుకు టార్గెట్ చేస్తున్నారు..?" అని ప్రశ్నిస్తుండగా, మరికొందరు "సోషల్ మీడియా వేదికల్లో నియంత్రణ అవసరం" అంటున్నారు.ఏది ఏమైనా ఈ ఘటన ఇప్పుడు మీడియా స్వేచ్ఛ, సోషల్ మీడియా నియంత్రణ, పోలీస్ వ్యవహార శైలిపై చర్చకు దారితీసింది.ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ఉండాలిసామాజిక కార్యకర్తల అభిప్రాయం ప్రకారం, ప్రజాస్వామ్యంలో మీడియా, సోషల్ మీడియా, సమాచార హక్కు కీలకమైన అంశాలు."ఒక జర్నలిస్టు లేదా సోషల్ మీడియా అడ్మిన్‌పై ఒత్తిడి తెస్తున్నారన్న ఆరోపణలు వస్తే వాటిని నిర్లక్ష్యం చేయకూడదు. చట్టం అందరికీ సమానంగా ఉండాలి" అని వారు పేర్కొంటున్నారు.ఇప్పుడు అందరి చూపు పోలీస్ శాఖ వైపుఈ ఘటనపై పోలీసులు అధికారికంగా ఎలా స్పందిస్తారు..?మంగేష్‌పై ఎలాంటి చర్యలు తీసుకుంటారు..?ఎస్సై ఫోన్ కాల్స్‌పై విచారణ జరుగుతుందా..?జర్నలిస్టులకు రక్షణ కల్పిస్తారా..?అనే ప్రశ్నలు ఇప్పుడు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.ఒక సోషల్ మీడియా గ్రూప్‌లో ప్రారంభమైన వివాదం ఇప్పుడు మీడియా స్వేచ్ఛ, పోలీస్ విధానాలు, ప్రజాస్వామ్య హక్కులపై పెద్ద చర్చకు దారితీస్తోంది.ప్రజలు మాత్రం ఒకే మాట చెబుతున్నారు ---"బెదిరింపులు కాదు... చట్టబద్ధమైన న్యాయం కావాలి."

## ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సభకు చిన్నంబావి నుంచి భారీగా బీజేపీ శ్రేణులు తరలింపు



చిన్నంబావి మే 10 ప్రతినిధి-:భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న బహిరంగ సభకు హాజరుకావడానికి చిన్నంబావి మండలానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీగా బయలుదేరారు. మూడు ప్రత్యేక బస్సులలో ఉత్సాహంగా తరలివెళ్లిన బీజేపీ శ్రేణులు పార్టీ జెండాలతో నినాదాలు చేస్తూ సభ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా బీజేపీ నాయకులు జగ్గారి శ్రీధర్ రెడ్డి, చిన్నంబావి మండల బీజేపీ అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, మండల ప్రధాన కార్యదర్శి సంపత్ కుమార్ గణేష్ రెడ్డి వెంకటస్వామి భాస్కర్ శెట్టి భగవాన్ శేఖర్ శివుడు తదితర నాయకులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభ పట్ల తమ ఉత్సాహాన్ని చాటిచెప్పారు.ప్రధాన మంత్రి మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని నాయకులు పేర్కొన్నారు. సభ ద్వారా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో మరింత అవగాహన పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యేకు ఆహ్వానం పత్రిక అందజేత

(జోగులాంబ గద్వాల మే 10తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు మే 11 నుండి మే 17 వరకు



వారం రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న ఎడ్యుకేషన్ వీక్ విద్యా వారోత్సవాలు కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ని ఎంఈఓలు మండల విద్యాశాఖ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ మేరకు ఆదివారం ఎమ్మెల్యే కి అధికారిక ఆహ్వాన పత్రికను అందజేశారు.'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చడం, విద్యార్థుల నైపుణ్యాలను వెలికితీయడం విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను రూపొందించినట్లు అధికారులు తెలిపారు. నేడు సోమవారం నుండి ప్రారంభం కానున్న ఈ వారోత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ ఒక ప్రత్యేక అంశంపై విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించనున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా జరగబోయే ఈ విద్యా సంబరాల్లో ఎమ్మెల్యే పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరచాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలంపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ అథ్లెటిక్స్ డే వారోత్సవాలు....

జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం మే 9.ప్రపంచ అథ్లెటిక్స్ డే వారోత్సవాలు సందర్భంగా మే 12న మెట్పల్లి మినీ స్టేడియం లో చిన్నారి 8/10/12/14, విద్యార్థిని విద్యార్థులకు 12వ తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ పోటీలు ఈ నెల 17న హైదరాబాదులో గార్డియశీ స్పోర్ట్స్ పియా ఇంటర్నేషనల్ స్కూల్ కొల్లూరూ జరిగే రాష్ట్రస్థాయి పోటీల కొరకు జగిత్యాల్ జిల్లాస్థాయి అథ్లెటిక్స్ సెలక్షన్, నిర్వహించడం జరుగుతుంది.క్రీడల పట్ల అథ్లెటిక్స్ మరియు అథ్లెటిక్స్ అనేది అన్ని క్రీడలకు తల్లి లాంటిది జగిత్యాల పురడి గడ్డ పైన ఎంతోమంది అథ్లెటిక్స్ లో ప్రతిభవంతులై జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలలో నైపుణ్యం కనబరిచి జీవితంలో స్థిరపడ్డరు, మన జగిత్యాల జిల్లా పేరు పతాక స్థాయిలలో ఉంచారు, క్రీడలు



సమాజంలో ఒక ముఖ్య పాత్ర పోషిస్తూ ఆరోగ్యకరమైన సమాజం నిర్మించే దిశలో ఎంతో తోడ్పడుతుంది ప్రపంచ అథ్లెటిక్స్ వారోత్సవాలు సందర్భంగా చిన్నారులకు వివిధ క్రీడాంశాలలో పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రోత్సాహక బహుమతులు ప్రశంస పత్రములు ఇవ్వబడును .అని క్రీడాంశాలలో పోటీలు నిర్వహించబడును అని జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేసినారుఅండర్ /8 ఇయర్స్ 60 మీటర్స్ , 200మీటర్స్ -17/5/2018 - 16/5/2020 అండర్ /10 వయస్సు 60 మీటర్స్ రన్ లాంగ్ జంప్ వయస్సు 17/5/2016 - 16/5/2018,అండర్ /12 వయస్సు 400 మీటర్స్ , షార్ట్ పుట్ బ్యాక్ త్రో ,లాంగ్ జంప్ ఏజ్ 17/5/2014 -16/5/2016,అండర్ /14 వయస్సు ఏబిసి ట్రయతలోన్ వయస్సు 17/5/2012 టు 16/5/2014 క్రీడాకారులందరూ కూడా ఉదయం6:00గంటలకి . మినీ స్టేడియం మెట్ పల్లి లో క్రీడలు ప్రారంభమగును పత్రిక ప్రకటనద్వారా జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి తెలిపారు.

## కష్టకాలంలో కార్యకర్త కుటుంబానికి టీడీపీ భరోసా --- రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేసిన కర్రోతు బంగార్రాజు

నెల్లిమర్ల, నియోజకవర్గ మే 10 నెల్లిమర్ల మండలం సీతారామునిపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం



పార్టీ కార్యకర్త కిలారి కిషోర్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందడంతో,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పేందుకు ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ ఁ నెల్లిమర్ల టీడీపీ ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు ఆదివారం గ్రామాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తరఫున మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.5 లక్షల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ, పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే కార్యకర్తల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుంది.కష్టసమయంలో వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించడం పార్టీ బాధ్యతగా భావిస్తున్నాం అని తెలిపారు.కార్యకర్తలే పార్టీకి వెన్నెముకలని,వారి సేవలను పార్టీ ఎన్నటికీ మరవదని పేర్కొన్నారు.మృతుడు కిలారి కిషోర్ కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో (ఏ.ఎమ్.సి) చైర్మన్ ప్రతినిధి గేదెల రాజారావు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గురాణ చక్రధర్, టీడీపీ నాయకులు శ్రీరామ్ తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వంపై బగ్గుమన్న కార్మిక సంఘాలు,



అల్లూరి జిల్లా చింతపల్లి మీ 10:-లేబర్ కోడ్లు జీవో రూల్స్ అమలు చేసిన కేంద్ర బిజెపి ప్రభుత్వంపై బగ్గుమన్న కార్మిక సంఘాలు, రూల్స్ జీవో కాపీలను దగ్ధం చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు, కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం, ఐదు రాష్ట్రాల ఎన్నికలు కోసం వేచి చూసి ఎన్నికలు అవ్వగానే కార్మికుల పైన కక్షగట్టి లేబర్ కోడ్ల రూల్స్ ను అమలు చేయాలని 28/2026 జీవో ని అమలు కోసం విడుదల చేసిందని సిఐటియు జిల్లా అధ్యక్షులు, బోనంగి చిన్నయ్య పడాల్ మండిపడ్డారు, చింతపల్లి మండల కేంద్రంలో సానిటేషన్ సెక్యూరిటీ కార్మికుల తో కలిసి ఆసుపత్రి ఎదురుగా రూల్స్ జీవో కాపీని దగ్ధం చేశారు అనంతరం మాట్లాడిన చిన్నయ్య పడాల్ గత సంవత్సరం ఇది లేబర్ కోడ్లు అమలు చేస్తే కార్మిక వర్గాన్ని తీవ్ర నష్టం జరుగుతుందని బ్రిటిష్ కాలం నుంచి సాధించుకున్న 29 రకాల కార్మిక చట్టాలు రద్దు అవుతాయని 25 కోట్ల మంది సమ్మెలో పాల్గొన్న విషయం గుర్తు చేశారు, అయినా కార్మిక వర్గం పోరాటాలను ఏమాత్రం పట్టించుకోని మోడీ బిజెపి ప్రభుత్వం ఈ సంవత్సరం 2025 నవంబర్ 1వ తేదీన భరత్ కార్మిక వర్గానికి చీకటి రోజులు అయ్యాయి, లేబర్ కోడ్లు అమలకు భారత పార్లమెంటు ఆమోదం తెలిపిన అనంతరం గత సంవత్సరం చేసిన సమ్మె కంటే ఈ సంవత్సరం 30 కోట్ల మంది రోడ్ల మీదకు వచ్చి ప్రతిఘటన నిరసనను తెలియజేశారని వివరించారు, ఇప్పుడు అదే లేబర్ కోడ్లు అమలుకు రూల్స్ జీవో ని విడుదల చేయడం అంటే కార్మికుల చేసే పోరాటాలకు కనీసం విలువ ఇవ్వలేదని అర్థమవుతుందని కార్మికులకు కట్టు బానిసలుగా చేయడమేనని మండిపడ్డారు, ఈ లేబర్ కోడ్లు అమలు జరిగితే, ఇప్పటివరకు ఎనిమిది గంటల పని విధానం పోయి 12 గంటల పని విధానం అమరవుతుందని అంతకంటే ముందే మన రాష్ట్రంలో ఈ 12 గంటల పని విధానం అమలు కు కూటమి ప్రభుత్వం పూనుకుందని అన్నారు, పోరాటాలు ధర్నాలు సమ్మెలు చేసే అవకాశం ఉండదని అలా చేసినట్లయితే, కాబట్టి డబ్బులు కట్టాలి, లేదా ప్రభుత్వం విధించే కేసులతో జైలుకైనా వెళ్లాలని ఈ రకమైనటువంటి పోరాటాలు ఈ ప్రభుత్వంలో ఉన్నామా బ్రిటిష్ కాలంలో ఉన్నామ అని నిలదీశారు, ఈ కార్యక్రమంలో ఆసుపత్రి శానిటేషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు, రామారావు, లక్ష్మి, ప్రసాద్, మరి సెక్యూరిటీ కార్డులు సేమ్ కార్మికులు పాల్గొన్నారు.

## పగిడిరాయిలో హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామస్తులతో ఎస్సై మల్లికార్జున సమావేశం



తుగ్గలి , మే 10:తుగ్గలి మండలం పగిడిరాయి గ్రామంలో శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకునేందుకు జొన్నగిరి ఎస్సై మల్లికార్జున శనివారం సాయంత్రం గ్రామస్తులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.మే 12న జరగనున్న హనుమాన్ జయంతి రథోత్సవం, లంకోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు గ్రామంలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని చిన్నారులు, యువకులు, పెద్దలతో ఎస్సై మల్లికార్జున, మాట్లాడారు."పండుగలు అందరూ కలిసి సంతోషంగా జరుపుకోవాలి. రథోత్సవం సమయంలో తోపులాటలు, గొడవలు లేకుండా చూసుకోవాలి. బాణసంచా కాల్చేటప్పుడు చిన్న పిల్లలను దూరంగా ఉంచాలి. మద్యం సేవించి వాహనాలు నడపొద్దు. అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి" అని సూచించారు.ఉత్సవాల రోజు గ్రామంలో ప్రత్యేక పోలీస్ పికెట్ ఏర్పాటు చేస్తున్నామని, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ ఉంటుందని ఎస్సై తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామస్తులు కూడా పోలీసులకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

### ప్రజల భద్రతే ధ్యేయం:

"ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే మా ప్రథమ కర్తవ్యం. పగిడిరాయి గ్రామంలో ప్రతి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి" అని ఎస్సై మల్లికార్జున అన్నారు.

## పెండేకల్ ఆర్ఎస్ జడ్పీహెచ్ఎస్‌లో 2002 బ్యాచ్ రీయూనియన్ సందడి



తుగ్గలి, మే 10: తుగ్గలి మండలం పెండేకల్ ఆర్.ఎస్. స్టేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2001-2002 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ అనురాగ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. 25 ఏళ్ల తర్వాత ఒక్కచోట కలిసిన బ్యాచ్ మిత్రులు పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

### గురువులకు సత్కారం:

2002లో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఈరోజు ప్రత్యేకంగా ఆహ్వానించి శాలువా, పూలమాలతో సన్మానించారు. గురువుల ఆశీర్వాదం తీసుకుని, తమ విజయాల వెనుక వారి కృషి ఉందని కొనియాడారు. గురువులు కూడా తమ శిష్యుల అభివృద్ధి చూసి ఆనందం వ్యక్తం చేశారు.

### కుటుంబాలతో కలిసి సంబరం:

పూర్వ విద్యార్థులు తమ భార్య, పిల్లలతో కలిసి కార్యక్రమానికి హాజరయ్యారు. అందరూ బ్యాడ్జీలు ధరించి, వేదికపై గ్రూప్ ఫోటో దిగారు. "ఇతనే నా స్కూల్ ఫ్రెండ్" అంటూ పిల్లలకు తమ బాల్య మిత్రులను పరిచయం చేశారు. చిన్ననాటి అల్లరి, ఆటపాటల ముచ్చట్లు చెప్పుకుని హాయిగా నవ్వుకున్నారు."మనం చదువుకున్న స్కూల్‌కు మన వంతు సాయం చేద్దాం. ప్రతి ఏటా ఇలాంటి సమ్మేళనం జరుపుకుందాం" అని పూర్వ విద్యార్థులు తీర్మానించారు. వాట్సాప్ గ్రూప్ ద్వారా ఎప్పుడూ టచ్‌లో ఉండాలని నిర్ణయించుకున్నారు.

## హనుమజ్జయంతి మహోత్సవాలకు ఘన ఏర్పాట్లు..

**12న పోలవరం శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు..**

పోలవరం మే 10పోలవరంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి వారి దేవస్థానం లో మే 12వ తేదీ మంగళవారం శ్రీ హనుమజ్జయంతి మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. వైశాఖమాస కృష్ణపక్ష దశమి, పూర్వాభాద్ర నక్షత్రం సందర్భంగా ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఉదయం 4:30 గంటలకు గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. అనంతరం న్యాస పూర్వక ఏకవార పంచామృత అభిషేకం, నాగవల్లి అర్చన, నిరాజనం, మంత్రపుష్పములు నిర్వహించనున్నారు. పూజల అనంతరం భక్తులకు స్వామివారి దర్శనాలు కల్పించనున్నారు. ఈ మహోత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హనుమంతుడు వారి దర్శనం



చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని దేవస్థానం కమిటీ కోరింది.

## ప్యాపిలిలో నడిమింటి వారి వివాహానికి ఎమ్మార్పీఎస్ నేతలు



తుగ్గలి మే 10.ప్యాపిలిలో ఆదివారం జరిగిన నడిమింటి సత్యప్రకాష్, రోజితల వివాహానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అంజన్న, కర్నూలు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చక్క పక్కిరప్ప, యువసేన అధ్యక్షుడు ఆవుల రాము, జై భీమ్ జేఏసీ అధ్యక్షుడు బి. ఆదినారాయణ, జై భీమ్ శేఖర్, టి. సాలప్ప, రవి కుమార్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన కొవ్వాసు జగదీశ్వరి విజయ్ నాయక్ దంపతులు..



పోలవరం మే 10 పోలవరం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మరియు ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాసరావు మేనల్లుడు వివాహ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి విజయ్ నాయక్ దంపతులు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా మాట్లాడి వారి ఆనందంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా వివాహ బంధం ఆనందం, ఐక్యతకు ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో జిల్లా,పోలవరం నియోజకవర్గం నుండి పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన వధూవరులకు ఆశీస్సులు అందించారు. కుటుంబ సభ్యులు అతిథులకు ప్రత్యేక ఆతిథ్యం అందించారు.

## ఎన్టీఆర్ కాలనీలో డ్రైనేజీ కాలువ పనుల ప్రారంభం



కుప్పం,/ మే 10 కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీలో డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులను ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ ఏఎంసి చైర్మన్ సత్యేంద్ర శేఖర్, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, క్లస్టర్ ఇంచార్జ్ కన్నన్, మాజీ సర్పంచ్ మనీ, వార్డు ఇంచార్జ్ రవి, బెస్తకుల కార్పొరేషన్ డైరెక్టర్ తిరుమగల్, వార్డు అధ్యక్షులు, ఏఎంసి డైరెక్టర్ ఇర్ఫాన్ పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఎన్టీఆర్ కాలనీలో డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో మురుగునీరు రోడ్డుపైనే ప్రవహిస్తూ ఉండేది. కుప్పం మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధిలో భాగంగా ఎన్టీఆర్ కాలనీలో నూతనంగా డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టినట్లు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు.

## కూటమి ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారు: తెదేపా నాయకుడు సంఘాల కృష్ణ రాము నాయక్



తుగ్గలి, మే 10 రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, సుపరిపాలన అందిస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు సంఘాల కృష్ణ రాము నాయక్ అన్నారు.

### పథకాల అమలుపై హర్షం:

శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ "చంద్రబాబు నాయుడు, నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోంది. సూపర్ సిక్స్ పథకాలు, పెన్షన్ల పెంపు, అన్న క్యాంటీన్లు, ఉచిత ఇసుకతో ప్రజల్లో భరోసా పెరిగింది. రైతులు, మహిళలు, యువత అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారు" అని తెలిపారు.

### గ్రామాల్లో అభివృద్ధి:

"గత ప్రభుత్వ హయాంలో ఆగిపోయిన అభివృద్ధి పనులు ఇప్పుడు వేగంగా జరుగుతున్నాయి. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి పథకాలకు నిధులు విడుదల చేస్తున్నారు. గ్రామాల రూపురేఖలు మారుతున్నాయి" అని కృష్ణ రాము నాయక్ పేర్కొన్నారు.

### ప్రజల్లో నమ్మకం:

"కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శాంతిభద్రతలు మెరుగుపడ్డాయి. అవినీతి లేని పాలన అందిస్తున్నారు. ప్రజలు స్వేచ్ఛగా బతికే పరిస్థితి వచ్చింది. అందుకే ప్రతి ఇంట్లో సంతోషం కనిపిస్తోంది" అని ఆయన అన్నారు.

## వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు కొత్త పెన్షన్లు ఎప్పుడిస్తారు?: తెదేపా ప్రభుత్వాన్ని నిలదీసిన వైసీపీ నేతలు



తుగ్గలి, మే 10ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు కొత్త పెన్షన్లు ఎప్పుడు మంజూరు చేస్తారని కూటమి ప్రభుత్వాన్ని వైసీపీ నేతలు ప్రశ్నించారు. ఆదివారం విడివిడిగా విలేకరులతో మాట్లాడిన కర్నూలు జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్, తుగ్గలి మండల వైసీపీ అధ్యక్షుడు అట్ల గోపాల్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు."ఎన్నికల ముందు ఇంటింటికీ తిరిగి అర్హులందరికీ పెన్షన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి 24 నెలలు అవుతున్నా కొత్త పెన్షన్ల ఊసే లేదు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు మండల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకునే నాథుడే లేదు" అని జిట్టా నగేష్ యాదవ్, అట్ల గోపాల్ రెడ్డి,ఆగ్రహం వ్యక్తం చేశారు.

### జగన్ హయాం గుర్తుచేసిన నేతలు:

"వైఎస్ జగన్ గారి ప్రభుత్వంలో ప్రతి 6 నెలలకోసారి కొత్త పెన్షన్లు మంజూరు చేశాం. అర్హత ఉంటే చాలు 1వ తారీఖునే వలంటీర్ల ద్వారా ఇంటికే పెన్షన్ అందించాం. కానీ ఈ ప్రభుత్వం మాత్రం ఉన్న పెన్షన్లను కూడా రకరకాల సాకులతో తొలగిస్తోంది" అని అట్ల గోపాల్ రెడ్డి విమర్శించారు.

### ప్రభుత్వానికి డిమాండ్:

"వెంటనే గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా అర్హుల జాబితా తయారు చేసి కొత్త పెన్షన్లు మంజూరు చేయాలి. లేకపోతే వృద్ధులు, వితంతువులు, వికలాంగులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం" అని వైసీపీ నేతలు హెచ్చరించారు.

## అవినీతిలో శేషాద్రి మహా శిఖరం... అందరి ముందు అతని శేషం సూన్యం

కార్యాలయం ఖర్చులు కోసం అడ్మిన్,

ఆర్ ఐ దగ్గర నుండి ఐదు వేలు వసూలు...?

బిల్ కలెక్టర్కు బానిసైనా జోనల్ కమీషనర్....?

నకిలీ పట్టాలుతో నాలుగు ఫైల్స్ చేసుకుంటూ నాలుగు రూపాయలు సంపాదించికుంటున్న బిల్ కలెక్టర్, ఆప్కో ఉద్యోగి



విశాఖపట్నం మే 10 )జీవీఎంసీ లో అత్యంత ఆదాయం సమకూర్చే విభాగం ఏదైనా ఉంది అంటే అది ఒక రెవిన్యూ విభాగమే. ఈ రెవిన్యూ విభాగనికి ఏ అధికారి వచ్చిన వద్దన్నా కాసుల కనక వర్షం కురస్తుంది. అందుకే ఒక్క రెవిన్యూలోకి రావడానికి అధికారులు పైరవీలు చేస్తుంటారు.సచివాలయం అడ్మిన్ సెక్రటరీల నుండి జోనల్ కమీషనర్ స్థాయి వరకు పేరు మార్చడానికి ఒక రేటు కొత్తగా ఆస్థి పన్నుకు ఒక రేటు ఇంటి పన్నుకు ఒక రేటు ఇలా ఒకో ఫైల్కి ఒక రేటు వేసి ఫిక్స్ చేసివసూలకు పాల్పాడుతున్నారు అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వసూలకు కారణం జోనల్ కమీషనర్ ఒత్తిడా లేకపోతే అవినీతి అలవాటు పడా....? వివరాల్లోకి వెళితే 65 వార్డ్ జీవీఎంసీ రెవిన్యూ విభాగానికి ఒక బంగారు గని. ఈ వార్డ్ నుండి ఏ ఫైల్ వచ్చిన అడ్మిన్ దగ్గర నుండి ఉన్నతి స్థాయి అధికారులు వరకు లక్షలు రూపాయలు వద్దా అన్న వస్తున్నాయి. దీని ఆశారగా తీసుకోని బిల్ కలెక్టర్ అప్పారావు, ఆప్కో ఉద్యోగి నకిలీ పట్టాలు తయారు చేసి 65 వార్డ్ అడ్మిన్ సెక్రటరీ నుండి ఫైల్స్ పైకి పంపించి లక్షల రూపాయలు సంపాదించికుంటున్నారు. ఇలా 65 వార్డ్ భానోజీ తోట అన్ని ఏరియా నుండి ఎటువంటి నిర్మాణం లేకపోయినా ఇంటి పన్ను వేయడం. కంప్యూటర్ ని ఉపయోగించి నకిలీ డెత్ సర్టిఫికెట్ నకిలీ ఎల్ పి సీ లు తో ఫైల్స్ పెట్టి ఒక్కకో ఫైల్ నుండి లక్షలు వసూలు చేస్తున్నారు అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అవినీతి ఫైల్స్ కారణం ఉన్నతి అధికారుల నిర్లక్ష్యంమా లేకపోతే వీళ్ళ అవినీతికి ఈ అధికారులు చేతులు కలపడమా. గాజువాక జీవీఎంసీ రెవిన్యూలో అడ్మిన్ సెక్రటరీ ఇంతలా అవినీతికి పాల్పాడుతుంటే మరి ఉన్నతి స్థాయి అధికారులు సంగతి ఆ దేవుడకే ఎరుక అని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ కమీషనర్ గాజువాక జీవీఎంసీ రెవిన్యూలో జరుగుతున్నా అవినీతి భాగోతాని విజిలెన్స్ విచారణ వేసి అవినీతి జోనల్ కమీషనర్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని గాజువాక ప్రజలు కోరుకుంటున్నారు.




## "డీజీపీ ఆదేశాలు గాల్లో కలిసాయా..? స్టేషన్ స్థాయిలో నిలిచిపోయిన ఫైళ్లు -- పోలీసు వ్యవస్థపై తీవ్ర అనుమానాలు"

మంచిర్యాల--ఆసిఫాబాద్ జిల్లాల ఫిర్యాదులు ముందుకు కదలకపోవడంపై ప్రజల ఆగ్రహం

ఉన్నతాధికారుల ఆదేశాలు ఉన్నా చర్యలు ఎందుకు జాప్యమవుతున్నాయి..?

నిర్లక్ష్యం లేదా ఉద్దేశపూర్వక అడ్డంకులా..? బాధితుల ప్రశ్నలు తెల్చుతున్న గట్టి సందేహాలు

హైదరాబాద్: పోలీసు వ్యవస్థలో "ఫైల్ లూప్ హోల్"పై పెరుగుతున్న రచ్చ




ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మే 10 :తెలంగాణ పోలీసు వ్యవస్థలో పారదర్శకత, వేగవంతమైన స్పందన, బాధ్యతాయుతమైన విచారణ వంటి అంశాలు కీలకంగా కొనసాగుతున్న నేపథ్యంలో, మంచిర్యాల జిల్లా మరియు కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలకు సంబంధించిన పలు ఫిర్యాదుల పురోగతి అంశం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) కార్యాలయంలో నమోదు చేసిన ఫిర్యాదులు జిల్లా ఎస్పీ కార్యాలయాలకు, అక్కడి నుంచి సీఐ మరియు ఎస్ఐ స్థాయికి పంపించినప్పటికీ, క్షేత్రస్థాయిలో వాటి అమలు మరియు విచారణలో జాప్యం జరుగుతోందని బాధితులు చెబుతున్నారు. ఈ పరిస్థితి కేవలం ఒక ప్రాంతానికి పరిమితం కాకుండా వ్యవస్థలోని పనితీరు పై ప్రశ్నలు లేవనెత్తుతోంది."ఫిర్యాదు వెళ్ళింది.. కానీ చర్య లేదు" -- ఎక్కడ ఆగింది వ్యవస్థ చక్రం..?ఉన్నతస్థాయి పోలీసు యంత్రాంగంలో నమోదు అయిన ఫిర్యాదులు సంబంధిత జిల్లాలకు చేరుతున్నప్పటికీ, అక్కడి నుంచి క్షేత్రస్థాయిలో చర్యలు ముందుకు సాగడం లేదని బాధితులు పేర్కొంటున్నారు.కొన్ని కేసుల్లో నెలల తరబడి విచారణ ప్రారంభం కాకపోవడం, నివేదికలు రూపొందించకపోవడం, తదుపరి చర్యలు తీసుకోకపోవడం వంటి పరిస్థితులు కనిపిస్తున్నాయి.ఒక బాధితుడు మాట్లాడుతూ:"మేము డీజీపీ కార్యాలయం వరకు వెళ్లి ఫిర్యాదు ఇచ్చాం. అక్కడి నుంచి జిల్లా కార్యాలయానికి పంపించారు. కానీ చివరికి స్టేషన్ స్థాయిలోనే ఫైల్ ఆగిపోయింది. మాకు న్యాయం ఎప్పుడు లభిస్తుంది?" అని ప్రశ్నించారు."ఆదేశాలు ఉన్నా అమలు ఎందుకు జరగడం లేదు..?" -- బాధితుల ఆవేదనఉన్నతాధికారుల నుండి స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నప్పటికీ, వాటి అమలులో క్షేత్రస్థాయిలో జాప్యం జరుగుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.బాధితుల ప్రకారం ప్రధాన సమస్యలు ఇవీ:కేసు నమోదు తర్వాత విచారణ ప్రారంభం కాకపోవడంసాక్ష్యాల సేకరణలో ఆలస్యంనిందితుల విచారణలో జాప్యంనివేదికలు ఉన్నతాధికారులకు చేరకపోవడంకేసులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండటంఈ పరిస్థితుల వల్ల న్యాయం ఆలస్యం అవుతోందని, ఆలస్యం అవుతున్న న్యాయం న్యాయానికి సమానం కాదని బాధితులు అభిప్రాయపడుతున్నారు."స్టేషన్ స్థాయిలోనే ఫైళ్లు ఎందుకు ఆగిపోతున్నాయి..?" -- వ్యవస్థపై ప్రశ్నలుపోలీసు వ్యవస్థలో ఫిర్యాదులపై ఒక స్పష్టమైన ప్రక్రియ ఉన్నప్పటికీ, కొన్ని కేసులు క్షేత్రస్థాయిలోనే నిలిచిపోతున్నాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ప్రధానంగా వినిపిస్తున్న ప్రశ్నలు:కేసులు నమోదు తర్వాత రికార్డులు ఎక్కడ ఉన్నాయి..?విచారణ అధికారులు ఎందుకు నియమించబడటం లేదు..?ఉన్నతాధికారులకు నివేదికలు ఎందుకు చేరడం లేదు..?నిందితులపై చర్యలు ఎందుకు ఆలస్యం అవుతున్నాయి..?ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు లేకపోవడం వల్ల ప్రజల్లో అనుమానాలు పెరుగుతున్నాయి."కాలయాపన = న్యాయం నిరాకరణ" -- న్యాయ నిపుణుల అభిప్రాయంన్యాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం, కేసుల విచారణలో జరిగే జాప్యం న్యాయ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది.ఈ కేసుల్లో కనిపిస్తున్న అంశాలు:విచారణలో ఆలస్యంబాధితులకు సమాచారం ఇవ్వకపోవడంనివేదికలు సమర్పించకపోవడంఫైళ్లు ఒక దశలో నిలిచిపోవడంఇలాంటి పరిస్థితులు కొనసాగితే పోలీసు వ్యవస్థపై ప్రజల నమ్మకం తగ్గే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు."నిర్లక్ష్యమా లేదా ఒత్తిళ్ల ప్రభావమా..?" -- రెండు కోణాల్లో చర్చఈ కేసుల జాప్యంపై రెండు ప్రధాన అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.1. పరిపాలనా జాప్యంకొంతమంది అభిప్రాయం ప్రకారం క్షేత్రస్థాయిలో పనిభారం మరియు పర్యవేక్షణ లోపం కారణంగా కేసులు ముందుకు సాగడం లేదని భావిస్తున్నారు.2. బాహ్య ప్రభావాలుమరికొంతమంది స్థానిక స్థాయిలో వివిధ ప్రభావాలు ఉండవచ్చని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.అయితే ఇవి అధికారికంగా నిర్ధారించబడిన అంశాలు కాకపోయినా ప్రజల్లో చర్చ కొనసాగుతోంది."న్యాయం ఎప్పుడు..? ఎవరు బాధ్యులు..?" -- బాధితుల ప్రశ్నలు పదునెక్కుతున్నాయిబాధితులు ప్రధానంగా అడుగుతున్న ప్రశ్నలు:మా ఫిర్యాదులు ఎక్కడ ఉన్నాయి..?వాటిని ఎవరు నిలిపివేశారు..?విచారణ ఎందుకు ప్రారంభం కాలేదు..?తప్పు చేసిన వారిపై చర్యలు ఎప్పుడు..?ఇంకా ఎంతకాలం వేచి ఉండాలి..?ఈ ప్రశ్నలు వ్యక్తిగత సమస్యలకంటే వ్యవస్థలోని సమస్యలను సూచిస్తున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు."బాధితుల గళం: న్యాయం కోసం ఎదురుచూపు"మంచిర్యాల మరియు ఆసిఫాబాద్ జిల్లాల బాధితులు తమ అనుభవాలను వ్యక్తం చేస్తున్నారు.ఒక బాధితురాలు మాట్లాడుతూ:"మేము అన్ని స్థాయిల్లో ఫిర్యాదు చేశాం. కానీ ఎక్కడా స్పందన లేదు. మాకు న్యాయం ఎప్పుడు?" అని ప్రశ్నించారు.మరొక బాధితుడు:"డీజీపీ కార్యాలయం వరకు వెళ్లిన ఫిర్యాదుకే ఇలా ఉంటే సాధారణ ప్రజల పరిస్థితి ఏంటి?" అని ఆవేదన వ్యక్తం చేశారు."పోలీసు వ్యవస్థపై నమ్మకం తగ్గుతుందా..?"పోలీసు వ్యవస్థ ప్రజల భద్రతకు కీలకం అయినప్పటికీ, ఇలాంటి పరిస్థితులు కొనసాగితే ప్రజల నమ్మకం ప్రభావితమవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.వారి అభిప్రాయం ప్రకారం:పారదర్శకత లోపంస్పందనలో జాప్యంబాధ్యతా నిర్వహణలో ఆలస్యంఇవి కొనసాగితే వ్యవస్థపై విశ్వాసం తగ్గే ప్రమాదం ఉంటుంది."ఉన్నతాధికారుల తక్షణ జోక్యం అవసరం" -- ప్రజల డిమాండ్ప్రస్తుతం ప్రజలు రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరుతున్నారు.వారి డిమాండ్లు:పెండింగ్ ఫిర్యాదులపై ప్రత్యేక సమీక్షప్రతి కేసు స్థితిపై నివేదికక్షేత్రస్థాయిలో జాప్యానికి కారణాల పరిశీలనకేసుల వేగవంతమైన పరిష్కారం"గ్రామాల నుంచి సోషల్ మీడియా వరకు చర్చ"ఈ అంశం ఇప్పుడు గ్రామస్థాయి నుంచి సోషల్ మీడియా వరకు విస్తృతంగా చర్చకు దారితీసింది.ప్రజలు ఒకే ప్రశ్నను పదే పదే అడుగుతున్నారు:"ఫిర్యాదు ఇచ్చినా న్యాయం ఎందుకు ఆలస్యం అవుతోంది..?""ముగింపు: సమాధానాల కోసం ఎదురుచూపు"మొత్తానికి మంచిర్యాల మరియు ఆసిఫాబాద్ జిల్లాల ఫిర్యాదుల వ్యవహారం పోలీసు వ్యవస్థ పనితీరుపై పెద్ద చర్చకు దారితీసింది.ఫిర్యాదులు ఉన్నతస్థాయికి చేరినా క్షేత్రస్థాయిలో ఎందుకు ముందుకు సాగడం లేదన్న ప్రశ్నకు ఇంకా స్పష్టమైన సమాధానం లభించలేదు.ప్రజలు కోరుతున్నది ఒక్కటే --- న్యాయం ఆలస్యం కాకూడదు, న్యాయం దారి తప్పకూడదు.ఇప్పుడు అందరి దృష్టి పోలీసు ఉన్నతాధికారులపై ఉంది --- తీసుకునే తదుపరి చర్యలే ఈ వ్యవహారానికి దిశానిర్దేశం చేయనున్నాయి.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ



మక్తల్ మే 10 మక్తల్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా వి 108 గవర్నర్ కల్మిచర్ల రమేష్ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రి రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది. వాసవి క్లబ్ ప్రెసిడెంట్ మేడిశెట్టి హరికృష్ణ మాట్లాడుతూ.. గవర్నర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ.. మాకు వెన్నంటే ఉండి మమ్మల్ని ప్రోత్సహిస్తూ క్లబ్ సేవా కార్యక్రమాలను తమ సలహాలు, సూచనలతో మమ్మల్ని ప్రోత్సహిస్తున్న గవర్నర్ పుట్టిన రోజున ప్రభుత్వ ఆసుపత్రిలో సేవ చేయడం ఆనందంగా ఉందని, ప్రతి సంవత్సరం వాసవి క్లబ్ ఆఫీసర్ల పుట్టినరోజు నా ఏదో ఒక కార్యక్రమం చేస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. అలాగే మాతృ దినోత్సవ సందర్భంగా మాతృమూర్తులు అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ.. వాసవి క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి హరికృష్ణ తన తల్లి కి చీర బహుకరిస్తూ, ఆశీర్వాచనాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి హరికృష్ణ, కోశాధికారి తాలంపల్లి పవన్ మాజీ డిప్యూటీ గవర్నర్ దొంత నరహరి, ఫాస్ట్ ప్రెసిడెంట్ బిలకంటి నరసయ్య, వనిత క్లబ్ ప్రెసిడెంట్ కల్వల ప్రసన్న, తెలంగాణ రాష్ట్ర మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి కొండా విజయకుమార్, డాక్టర్ ప్రహ్లాద్, అక్షయ్ మెడికల్ అగ్గర్ అశోక్ కుమార్, వట్టం కిరణ్ కుమార్, పేషెంట్లు డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మే మన మొదటి స్నేహితురాలు




చిన్నంబావి మే 10 ("కడుపులో ఉన్నప్పటి నుండే మన ప్రతి కదలికను అర్థం చేసుకునేది అమ్మ. మనం మాటలు నేర్చకముందే మన ఆకలి, బాధ తెలిసిన ఏకైక నేస్తం. ప్రపంచంలో ఎవరు దూరమైనా అమ్మ మాత్రం తోడుగా నిలుస్తుంది.. అమ్మ క్షమాగుణం"వంద తప్పులు చేసినా కోప్పడకుండా క్షమించి దగ్గరకు తీసుకునేది అమ్మ మాత్రమే. మనల్ని మనం ద్వేషించుకునే రోజు కూడా అమ్మ ప్రేమిస్తుంది. అమ్మ హృదయం దేవాలయం కన్నా పవిత్రమైనది..అమ్మ ధైర్యంలి బయటి ప్రపంచానికి భయపడే మనకు అమ్మే ధైర్యం ఇస్తుంది. 'నేనున్నాను బిడ్డా' అనే ఒక్క మాట చాలు, కొండంత బలం వచ్చినట్టే. అమ్మ వెనక ఉందనే నమ్మకమే మనల్ని గెలిపిస్తుంది."లి అమ్మ లేని ఇల్లు"అమ్మ నవ్వు లేని ఇల్లు, దీపం లేని గుడితో సమానం. ఆమె చేసే వంటలో రుచి, ఆమె పలకరింపులో మమకారం వేరే ఎక్కడా దొరకవు. అమ్మ ఉన్న ఇంటికే అందం, ఆనందం."లి "అమ్మంటే నమ్మకం, అమ్మంటే ప్రాణం, అమ్మంటే ఈ జన్మకు సరిపడా పుణ్యం !




వడ్డేమాన్ బిచ్చన్న సర్పంచ్ కొప్పునూరు గ్రామం

# "పేదల పేరుతో కోట్ల దోపిడీనా..?"

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థపై ఆర్టీఐల దాడి -- జిల్లాల వారీగా అవినీతి గుట్టు విప్పాలని ప్రజల డిమాండ్

"పనులు కాగితాల్లోనేనా..? నిధులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయి..?"

మహిళా సంఘాల పేరుతో రుణాల మాయాజాలం.. మండలాల వారీగా అక్రమాలపై సమాధానాలు కోరుతున్న సామాన్యులు




ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మే 10 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో పేదల అభివృద్ధి, మహిళా సాధికారత, స్వయం ఉపాధి, గ్రామీణ సంక్షేమం పేరుతో కోట్లాది రూపాయల ప్రజా ధనం ఖర్చు చేస్తున్న గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థపై ఇప్పుడు తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా పేదల కోసం విడుదలైన నిధులు నిజంగా అర్హుల చేతికి చేరాయా..? లేక అధికారుల--మధ్యవర్తుల--రాజకీయ నాయకుల కుమ్మక్కుతో అవినీతి కూపంగా మారిపోయాయా..? అనే ప్రశ్నలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి.ఇటీవల హైదరాబాద్‌లోని సంస్థ ప్రధాన కార్యాలయంలో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ అధికారికి వరుసగా చేరుతున్న ఆర్టీఐ దరఖాస్తులు ఈ అనుమానాలకు మరింత బలం చేకూరుస్తున్నాయి. జిల్లాల వారీగా విడుదలైన నిధులు, మండలాల వారీగా ఖర్చులు, మహిళా సంఘాల పేరుతో జరిగిన ఆర్థిక లావాదేవీలు, రుణాల పంపిణీ, టెండర్ల కేటాయింపులు, నిర్మాణ పనుల బిల్లులు, అధికారులపై వచ్చిన ఫిర్యాదులు, విచారణలు, సస్పెన్షన్లపై పూర్తి వివరాలు కోరుతూ ప్రజలు సమాచారం కోసం పెద్దఎత్తున దరఖాస్తులు వేస్తున్నారు.ఈ దరఖాస్తులు కేవలం సమాచారం కోసం మాత్రమే కాకుండా, ప్రభుత్వ వ్యవస్థలో దాగి ఉన్న అవకతవకలను బయటపెట్టాలనే ప్రజా ఆగ్రహానికి ప్రతీకగా మారుతున్నాయని సామాజిక వర్గాలు పేర్కొంటున్నాయి. "పేదల పేరుతో నిధులు వస్తున్నాయి.. కానీ పేదల జీవితాల్లో మార్పు కనిపించడం లేదు" అనే విమర్శ గ్రామీణ ప్రాంతాల్లో బలంగా వినిపిస్తోంది.గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేసిన అభివృద్ధి పనులపై కూడా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని మండలాల్లో కోట్ల రూపాయల పనులు పూర్తయ్యాయని రికార్డుల్లో చూపిస్తున్నప్పటికీ, గ్రామాల్లో మాత్రం వాటి జాడ కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్లు వేసినట్లు బిల్లులు క్లియర్ అయినా నేలపై ఒక్క రాయి కూడా పడలేదని గ్రామస్తులు చెబుతున్నారు. మరికొన్ని చోట్ల మహిళా సంఘాలకు భారీ రుణాలు ఇచ్చినట్లు నమోదు చేసి, అసలు సభ్యులకు సమాచారం ఇవ్వలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఒక మహిళా సంఘ సభ్యురాలు మాట్లాడుతూ, "మా పేర్లతో రుణాలు తీసుకున్నట్లు బ్యాంకు అధికారులు చెబుతున్నారు. కానీ మాకు ఒక్క రూపాయి కూడా రాలేదు. సమావేశాలు కూడా సరిగా జరగడం లేదు" అంటూ ఆవేదన వ్యక్తం చేసింది.తెలంగాణలో మహిళా సంఘాల ఉద్యమం ఒకప్పుడు దేశానికి ఆదర్శంగా నిలిచిందని, పేద మహిళలకు స్వయం ఉపాధి కల్పించడంలో కీలక పాత్ర పోషించిందని గుర్తుచేస్తున్న ప్రజా సంఘాలు, ఇప్పుడు అదే వ్యవస్థలో భారీ అక్రమాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు రావడం ఆందోళనకరమని పేర్కొంటున్నాయి. కొన్ని మండలాల్లో మహిళా సంఘాల పేరుతో నకిలీ ఖాతాలు తెరిచినట్లు, సభ్యులకు తెలియకుండా రుణాలు మంజూరు చేసినట్లు, మధ్యవర్తులు కమిషన్ల కోసం వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రస్తుతం సంస్థకు చేరుతున్న ఆర్టీఐ దరఖాస్తుల్లో జిల్లాల వారీగా విడుదలైన నిధులు, మండలాల వారీగా ఖర్చులు, గ్రామాల వారీగా అభివృద్ధి పనుల జాబితా, మహిళా సంఘాలకు ఇచ్చిన రుణాల పూర్తి వివరాలు, లబ్ధిదారుల ఎంపిక ప్రమాణాలు, టెండర్ల కేటాయింపు విధానం, కాంట్రాక్టర్ల పేర్లు, పనుల అంచనా వ్యయం, అవినీతి ఆరోపణలపై వచ్చిన ఫిర్యాదులు, విచారణలు, సస్పెండ్ అయిన అధికారుల వివరాలు, సోషల్ ఆడిట్ నివేదికలు, నిర్మాణ పనుల ఫోటోలు, రికార్డులు వంటి అంశాలపై సమాచారం కోరుతున్నారు.ప్రజల ఆరోపణల ప్రకారం పని చేయకుండానే బిల్లులు క్లియర్ అవుతున్నాయని, అర్హుల స్థానంలో రాజకీయ అనుచరులకు లబ్ధి కల్పిస్తున్నారని, మహిళా సంఘాల పేరుతో నకిలీ ఖాతాలు నిర్వహిస్తున్నారని, టెండర్లలో భారీ కమీషన్లు నడుస్తున్నాయని ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలు నిజమైతే పేదల కోసం వచ్చిన ప్రజా ధనం భారీ స్థాయిలో దుర్వినియోగం అవుతోందన్న అనుమానాలు బలపడుతున్నాయి.సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో దాగి ఉన్న ఫైళ్లు బయటకు వస్తున్నాయని ఆర్టీఐ కార్యకర్తలు చెబుతున్నారు. "ప్రజల డబ్బు ఎలా ఖర్చవుతోందో తెలుసుకునే హక్కు ప్రజలకు ఉంది. ఆర్టీఐ ఇప్పుడు ప్రజల చేతిలో శక్తివంతమైన ఆయుధంగా మారింది" అని ఒక కార్యకర్త పేర్కొన్నారు.ఇక కొన్ని కార్యాలయాల్లో సమాచారం ఇవ్వడంలో ఆలస్యం జరుగుతోందన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. పూర్తి సమాచారం ఇవ్వకపోవడం, ఫైళ్లు లేవని చెప్పడం, అసంపూర్ణ సమాధానాలు ఇవ్వడం, గడువు ముగిసినా స్పందించకపోవడం వంటి అంశాలపై దరఖాస్తుదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సమాచార హక్కు చట్టం ప్రకారం 30 రోజుల్లోగా సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ, కొన్ని చోట్ల నిర్లక్ష్యం కొనసాగుతోందని ఆరోపణలు ఉన్నాయి.కొన్ని మండలాల్లో మహిళా సంఘాల సమావేశాలు కేవలం రికార్డుల్లో మాత్రమే నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. సభ్యులకు సమాచారం ఇవ్వకుండా సమావేశాలు జరిగినట్లు నమోదు చేయడం, హాజరు పత్రాలపై నకిలీ సంతకాలు పెట్టడం, తీర్మానాలు తయారు చేయడం వంటి ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశమవుతున్నాయి.సోషల్ ఆడిట్ వ్యవస్థ కూడా బలహీనపడిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామ సభల్లో పూర్తి వివరాలు వెల్లడించడం లేదని, ప్రజల ప్రశ్నలకు అధికారులు సమాధానం ఇవ్వడం లేదని సామాజిక విశ్లేషకులు అంటున్నారు. దీంతో అవినీతి పెరిగే అవకాశముందని వారు హెచ్చరిస్తున్నారు.ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లో చదువుకున్న యువత ఆర్టీఐ చట్టాన్ని విస్తృతంగా వినియోగిస్తూ నిధుల వినియోగంపై సమాచారం సేకరిస్తున్నారు. "ప్రజల డబ్బు ఎక్కడ ఖర్చవుతోందో తెలుసుకోవడం మా హక్కు. మేము ప్రశ్నిస్తేనే వ్యవస్థ మారుతుంది" అని ఒక యువకుడు పేర్కొన్నాడు.

అయితే కొంతమంది మాజీ అధికారులు మాత్రం మొత్తం వ్యవస్థను అవినీతి మయంగా చిత్రీకరించడం సరికాదని అభిప్రాయపడుతున్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా వేలాది మహిళలు ఆర్థికంగా ఎదిగారని, అనేక కుటుంబాలు నిలదొక్కుకున్నాయని, అయితే ఎక్కడైనా అక్రమాలు జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని వారు సూచిస్తున్నారు.ఈ నేపథ్యంలో హక్కుల సంఘాలు, సామాజిక కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. జిల్లాల వారీగా స్వతంత్ర విచారణ, మండలాల వారీగా నిధుల ఆడిట్, మహిళా సంఘాల రుణాల పరిశీలన, అవినీతి ఆరోపణలపై విజిలెన్స్ లేదా సీబీఐ విచారణ, ప్రజల సమక్షంలో సోషల్ ఆడిట్ నిర్వహించాలని కోరుతున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పుడు "పేదల కోసం వచ్చిన డబ్బు ఎవరి జేబుల్లోకి వెళ్లింది..?" అనే ప్రశ్న బలంగా వినిపిస్తోంది. ఏ జిల్లాలో ఎంత నిధులు విడుదలయ్యాయి..? ఏ మండలంలో ఎంత ఖర్చు చేశారు..? ఎక్కడ పనులు జరగలేదు..? ఎవరు బాధ్యులు..? ఎవరిపై చర్యలు తీసుకున్నారు..? అనే ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థపై వచ్చిన ఆరోపణలు, ఆర్టీఐ దరఖాస్తుల వెల్లువ ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ప్రజలు కోరుతున్న సమాచారం ఎంత పారదర్శకంగా బయటపెడతారు..? అవినీతి జరిగి ఉంటే ఎవరిపై చర్యలు తీసుకుంటారు..? ప్రజా ధనాన్ని కాపాడేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపడుతుంది..? అనే అంశాలపై ఇప్పుడు అందరి చూపు అధికారుల వైపు నిలిచింది.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\